పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 57 | గురువారం 28-5-2026 | పేజీలు 12 | వెల 5/-

## నేడు సిద్ధరామయ్య రాజీనామా!

**గవర్నర్ సమయం కోరిన సీఎంవో.. మంత్రులకు ఈరోజు అల్పాహార విందు**




**బెంగళూరు, మే 27:**
కర్ణాటక ప్రభుత్వంలో ఒక్కరోజులోనే అనూహ్యమైన మార్పులు చోటు చేసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆదేశాలకు అనుగుణంగా సిద్ధరామయ్య సీఎం పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారని తెలిసింది. ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్య మంత్రి కార్యాలయం గవర్నర్ అప్పాయిం ట్‌మెంట్ కోరింది. ఈ క్రమంలో గురువారం ఉదయం అల్పాహార విందుకు రావాలని సీఎం సిద్దరామయ్య మంగళవారం రాత్రి మంత్రుల కు ఆహ్వానం పంపారు. మంత్రులతోపాటు సీఎంకు ఆప్తులైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా ఈ విందుకు హాజరవుతారని తెలిసింది. నెహ్రూ వర్ధంతిలో బుధవారం పాల్గొన్న సీఎం సిద్దరామయ్య, రాజకీయాలతోపాటు అన్ని విషయాల గురించి గురువారం మాట్లాడతానన్నారు.

**జాతీయ రాజకీయాల్లో చాన్స్**
సిద్దరామయ్యను రాజీనామా చేయాలని కోరిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఆయనకు పలు ఆఫర్లను ఇచ్చినట్లు తెలుస్తోంది. రాజ్యసభ టికెట్ ఇస్తామని, జాతీయ రాజకీయాల్లోకి రావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణయాత్మక మండలి.. వర్కింగ్ కమిటీలో సభ్యత్వం ఇస్తామని కూడా ఆఫర్ ఇచ్చారు. వీటన్నింటితోపాటు జాతీయ రాజకీయాల్లో కీలకమైన అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతోపాటు సిద్దరామయ్య కుమారుడు యతీంద్రకు ఉపముఖ్యమంత్రి ఆఫర్ కూడా ఇచ్చినట్లు సమాచారం. అయితే, తాను జాతీయ రాజకీయాల్లోకి రాలేనని, హిందీ సమస్య కానుందని రాహుల్‌తో సిద్దరామయ్య అన్నట్లు తెలుస్తోంది. దీంతో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశాక ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఉత్కంఠ రేపుతోంది. ఇదిలావుంటే, సీఎం సిద్దరామయ్యకు మంత్రులు, ఎమ్మెల్యేలలో చాలా మంది ఆప్తులు ఉన్నారు. శాఖలతో నిమిత్తం లేకుండా, పలువురు మంత్రులు ఆయన ఎక్కడుంటే అక్కడ కనిపిస్తారు. ఢిల్లీకి వెళ్లినా, ఇతర ప్రాంతాలకు వెళ్లినా పదిమందికిపైగా ఆప్తులు వెంట వెళ్తారు. చివరకు అధిష్ఠానంతో చర్చలు జరిపేందుకు ఢిల్లీకి వెళ్లినా.. ఆయన సన్నిహిత మంత్రులు, ఎమ్మెల్యేలు 40 మందికిపైగా అక్కడికీ వెళ్లారు. ఈ నేపథ్యంలో సిద్దరామయ్య రాజీనామా తర్వాత జరిగే కీలకమైన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ(సీఎల్పీ) సమావేశంలో ఎమ్మెల్యేలు డీకే శివకుమార్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తారా? లేదా? అనేది సందేహంగా మారింది. సిద్దరామయ్య రాజీనామా చేస్తే ఆందోళన చేయాలని ఆయన సామాజికవర్గానికి చెందిన కురుబ నేతలు నిర్ణయించారు.

## తుమ్మిడిహెట్టిపై చర్చిద్దాం

**ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్‌లకు సాగు, తాగునీరు అవసరం**

- 148 మీటర్ల ఎత్తుతో ప్రయోజనం తక్కువ
- కొంత ఎత్తు పెంచితేనే గ్రావిటీతో నీళ్లు
- మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువే ఉంటుంది
- ప్రజావసరాల దృష్ట్యా దీనిపై చర్చ అవసరం
- అనుకూలమైన తేదీ ఖరారు చేయండి
- మహారాష్ట్ర సీఎం ఫడణవీస్‌కు సీఎం రేవంత్ లేఖ
- కనీసం 150 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మించాలని యోచిస్తున్న సర్కారు





**హైదరాబాద్, మే 27 మీడియా టుడే**
ఉత్తర తెలంగాణకు గ్రావిటీ ద్వారా నీళ్లు అందించేందుకు వీలున్న తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రాణహిత-చేవెళ్ల పథకంలో భాగంగా తలపెట్టిన ఈ బ్యారేజీ ఎత్తు పెంచుకునే అంశంలో మహారాష్ట్రతో చర్చించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాజాగా లేఖ రాశారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంపై చర్చించేందుకు తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి బృందానికి సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు అనుకూలమైన తేదీని వీలైనంత త్వరగా ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో మహారాష్ట్ర అంగీకరించిన 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్ (పూర్తి నీటి నిల్వ స్థాయి)తో తుమ్మిడిహెట్టిని నిర్మిస్తే.. ఉత్తర తెలంగాణ నీటి అవసరాలు తీరవన్న నిపుణుల సూచనల నేపథ్యంలో.. బ్యారేజీ ఎత్తుపై మరోసారి చర్చ అవసరమని లేఖలో ఫడణవీస్‌కు సీఎం రేవంత్ వివరించారు. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో సాగునీరు, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును పెంచే అంశాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 148 మీటర్ల కంటే కొంత ఎక్కువగా ఎఫ్ఆర్ఎల్‌ను పెంచినా మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువగానే ఉంటుందని సీఎం వివరించారు. ఎఫ్ఆర్ఎల్ పెరిగితే గ్రావిటీ ద్వారా నీటిని తెచ్చుకునే వీలుందని ప్రస్తావించారు.

**తుమ్మిడిహెట్టిని పూర్తిగా పక్కనపెట్టి..**
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి పథకంలో భాగంగా తొలుత తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మించి, గ్రావిటీ ద్వారా ఎల్లంపల్లికి నీటిని తరలించాలని ప్రతిపాదించారు. అయితే అంత ఎత్తుతో కడితే.. ముంపు ఎక్కువగా ఉంటుందని మహారాష్ట్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మధ్యే మార్గంగా మరో పరిశీలన చేపట్టే అవకాశమున్నా.. బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం రీడిజైనింగ్ పేరిట ప్రాణహిత-చేవెళ్ల పథకాన్ని పక్కనపెట్టి కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టింది. ఆదిలాబాద్‌కు నీటిని అందిస్తామంటూ 148 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మించేందుకు 2016 ఆగస్టు 23న మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి పొందింది. అయినా ఈ బ్యారేజీ నిర్మాణాన్ని పక్కనపెట్టింది. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా హడావుడిగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాన్ని పూర్తి చేసింది. 2019 నాటి వరదలతో బ్యారేజీల రక్షణ వ్యవస్థలన్నీ చెల్లాచెదురయ్యాయి. వాటికి శాశ్వత మరమ్మతులు చేయకపోవడంతో 2023 అక్టోబరులో మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోగా.. అన్నారం, సుందిళ్లలో సీపేజీలు బయటపడ్డాయి. వాటికి ఇప్పుడు మరమ్మతులు చేపట్టినా ఆశించిన స్థాయిలో నీటిని తరలించుకునే అవకాశం ఉండదని నిపుణులు గుర్తించారు. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుపై దృష్టిపెట్టింది.

**150 మీటర్ల ఎత్తుతో కడితేనే ప్రయోజనం**
తుమ్మిడిహెట్టి బ్యారేజీని కనీసం 150 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తే ప్రయోజనం ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. దీనిపై నిపుణుల సలహాలు, సూచనలు తీసుకుంది. 150 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి నిర్మిస్తే.. గ్రావిటీ ద్వారా సుందిళ్ల బ్యారేజీకి జలాలు వస్తాయని, అక్కడి నుంచి ఎల్లంపల్లికి ఎత్తిపోయవచ్చనే ప్రతిపాదనలను పరిశీలించింది. సుందిళ్లలో సీపేజీల కట్టడి కోసం పకడ్బందీగా గ్రౌటింగ్, ఇతర మరమ్మతులు చేయాలని.. బ్యారేజీ పక్కన ఉన్న గోలివాడ పంపుహౌస్ నుంచి ఎల్లంపల్లికి నీటిని ఎత్తిపోయవచ్చని భావిస్తోంది. దీనితో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం కోసం సంప్రదింపుల ప్రక్రియను ముమ్మరం చేసింది.

## 2029 ఎన్నికల్లో మహిళలకు 33శాతం సీట్లు..

**మహానాడులో చరిత్రాత్మక తీర్మానం**

**పార్లమెంటు బిల్లుతో సంబంధం లేకుండా 2029 ఎన్నికల్లో 33శాతం సీట్లు వారికిద్దాం: లోకేశ్**



**అమరావతి, మే 27 మీడియా టుడే**
'పార్లమెంటులో మహిళా బిల్లు పెడితే ప్రతిపక్షాలు అడ్డుకున్నాయి. మన స్త్రీ శక్తికి మరింత బలం ఇవ్వాలని చూస్తే దానికి ప్రతిపక్షాలు అడ్డుపడ్డాయి. పార్లమెంటులో బిల్లు పాస్ అయినా, కాకపోయినా మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి. 2029 సార్వత్రిక ఎన్నికల్లో 33 శాతం సీట్లు మహిళలకు ఇవ్వాలి. ఈ పవిత్ర మహానాడు వేదిక నుంచి ఈ ప్రతిపాదన చేస్తున్నా' అని టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి లోకేశ్ ప్రకటించారు. ఈ చరిత్రాత్మక తీర్మానంతో మహానాడు వేదిక చప్పట్లతో మార్మోగింది. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రారంభమైన మహానాడులో లోకేశ్ మాట్లాడారు. '2029 సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లను కేటాయించాలి. ఇది భారతదేశ భవిష్యత్తు పట్ల టీడీపీకి ఉన్న నిబద్ధత. మనకు మరింత మంది మహిళా చట్టసభ సభ్యులు కావాలి. మహిళా విధాన నిర్ణేతలు కావాలి. టీడీపీ భవిష్యత్తును మహిళలు భుజం భుజం కలిపి నడిపిస్తారు. ఇది మా సంకల్పం.. బాధ్యత.. కమిట్‌మెంట్' అని అన్నారు.

**మహిళా సాధికారతకు ప్రాధాన్యం**
భారత రాజకీయాల్లో తదుపరి శకం మహిళా నాయకత్వానిదే కావాలని తాను బలంగా విశ్వసిస్తున్నానని లోకేశ్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకురావడం ద్వారా ఎన్డీయే ఒక చరిత్రాత్మక అడుగు వేసిందన్నారు. 'మహిళలు కేవలం లబ్ధిదారులుగా మిగిలిపోకూడదు. నిర్ణయాలు తీసుకునేవారుగా మారాలి. దురదృష్టవశాత్తు ప్రతిపక్ష పార్టీలు మహిళా బిల్లును తిరస్కరించి, మహిళా సాధికారతకు అడ్డంకులు సృష్టించడానికి ప్రయత్నించాయి. ఎన్నికల సమయంలో చాలా పార్టీలు మహిళా సాధికారత గురించి మాట్లాడుతాయి. ఎన్నికల తర్వాత మహిళలను మర్చిపోతాయి. కానీ టీడీపీ ఆచరణలో మహిళా సాధికారతను విశ్వసిస్తోంది. మహిళలను అవమానపరిచే మాటలు ఎవరూ మాట్లాడకూడదు. దీనికోసం పోరాటం మన నుంచే మొదలుకావాలి' అని వివరించారు.

**టీడీపీలో కార్యకర్తే అధినేత**
'టీడీపీలో కార్యకర్తే అధినేత. 2019 నుంచి 2024 వరకు పసుపు సైన్యం చేసిన పోరాటం ఒక చరిత్ర. తోట చంద్రయ్య, అంజిరెడ్డి తాత, మంజుల, చెన్నుపాటి గాంధీ.. వీరంతా మనకు స్ఫూర్తి. మన అధినేతను 53 రోజులు అక్రమంగా అరెస్టు చేస్తే ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారంతా రోడ్లపైకి వచ్చారు. అది మన క్రెడిబిలిటీ' అని అన్నారు.

**అభివృద్ధి, సంక్షేమంపై చర్చకు రెడీ**
'కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఎవరూ ఇవ్వని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ మన విధానం. దేశవ్యాప్తంగా వచ్చే పెట్టుబడుల్లో ఈ రోజు 25 శాతం ఏపీకి వస్తున్నాయి. నేను టీమ్11 కెప్టెన్‌కు ఆఫర్ ఇస్తున్నా.. సమయం, తేదీ మీరు ఫిక్స్ చేయండి. సంక్షేమం, అభివృద్ధిపై చర్చకు నేను రెడీ. సైకో హయాంలో బీసీలు, దళితులు, మైనారిటీలపై జరిగిన దాడులను మనం మర్చిపోవద్దు' అని సూచించారు.

**ఫేక్ ప్రాపగాండను తిప్పికొట్టాలి**
'నిజం గడప దాటే ముందే అబద్ధం ప్రపంచం చుట్టి వస్తుంది. బాబాయిని చంపి కత్తి చంద్రబాబు చేతిలో పెట్టారు. వైసీపీ ఫేక్ ప్రాపగాండను గట్టిగా తిప్పికొట్టాలి. ఇప్పుడు రోజుకో కుట్రతో వస్తున్నారు. తాజాగా డీఎస్సీ గురించి మాట్లాడుతున్నారు. సైకో నీది టెన్త్ క్లాస్ పేపర్ కొట్టేసిన చరిత్ర.. నాది స్టాన్‌ఫోర్డు హిస్టరీ. టీచర్లను లిక్కర్ షాపుల ముందు నిలబెట్టిన హిస్టరీ నీది.. టీచర్లను శిక్షణ కోసం సింగపూర్ పంపిన హిస్టరీ నాది. 5 సంవత్సరాల్లో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయని హిస్టరీ నీది.. 16,347 టీచర్ పోస్టులు ఒక్కసారిగా భర్తీ చేసిన హిస్టరీ నాది' అని లోకేశ్ అన్నారు.

## ఎండల్లో జాగ్రత్త..

**ప్రజలకు ప్రధాని మోదీ సూచనలు**



**న్యూఢిల్లీ, మే 27: మీడియా టుడే**
దేశంలో ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు సాధ్యమైనంత వరకు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ప్రధాని మోదీ సూచించారు. ఈ మేరకు 'ఎక్స్'లో బుధవారం వరుస పోస్టులు పెట్టారు. ప్రత్యేకించి చిన్నపిల్లలు, వృద్ధులు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికులు ఎండలకు తీవ్రంగా ప్రభావితమవుతారని తెలిపారు. ఎండలో ఎక్కువసేపు ఉంటే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటం మనకు సవాలుగా మారిందని.. బయటికి వెళ్లినప్పుడు తాగునీటిని వెంట తీసుకెళ్లాలని, ఎప్పటికప్పుడు నీరు తాగుతుండాలని, అవసరమైనవారికి గ్లాసుడు మంచినీళ్లు అందించాలని సూచించారు. 'ఎండకు ప్రభావితమైనప్పుడు తలతిరగడం, వికారం, తీవ్రమైన అలసట తదితర లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయొద్దు. మీ చుట్టూ ఉన్నవారిలో ఎవరికైనా ఇలాంటి లక్షణాలు కనిపించినా వెంటనే చల్లని ప్రదేశంలోకి, లేదా నీడలోకి తరలించడం మంచిది. ఇలాంటి సందర్భాల్లో సత్వర చర్యలు అవసరం' అన్నారు.

## గాంధీభవన్‌లో గలాటా..

**మంత్రులు పొన్నం, అజారుద్దీన్‌ల సమక్షంలో బాహాబాహీకి దిగిన ఫిరోజ్‌ఖాన్, ఉస్మాన్ అలీ**



**హైదరాబాద్, మే 27 మీడియా టుడే**
ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ పై గాంధీ భవన్‌లో బుధవారం జరిగిన సమావేశంలో హైదరాబాద్ నేతల మధ్య గలాటా చోటు చేసుకుంది. ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ నేతలతో నిర్వహించిన సమావేశంలో ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వవి?పలు బల్మూర్ వెంకట్, అద్దంకి దయాకర్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం ఒకవైపు కొనసాగుతుండగా మంత్రి అజారుద్దీన్ పక్క సీట్లో ఎవరు కూర్చోవాలన్న అంశంపై ఫిరోజ్‌ఖాన్, ఉస్మాన్ అల్ హజ్రీ మధ్య వివాదం మొదలైంది. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. మంత్రులు వారిస్తున్నా గొడవ కొనసాగడంతో సమావేశాన్ని అర్ధంతరంగా ముగించారు.

## రాష్ట్రంలో హింసా రాజకీయాలకు స్థానం లేదు

**ఆస్తుల విధ్వంసానికి పిలుపునివ్వడం చట్ట వ్యతిరేకం**

**బాల్క సుమన్ వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం**



**న్యూఢిల్లీ, మే 27 మీడియా టుడే**
తెలంగాణలో హింసా రాజకీయాలకు స్థానం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయాలని బహిరంగంగా పిలుపునివ్వడం చట్ట వ్యతిరేక చర్య అని, ప్రజల కష్టంతో నిర్మించిన సింగరేణి వంటి సంస్థలను కాలబెట్టాలని సూచించడం.. తెలంగాణను అగౌరవపర్చడమేనని, తెలంగాణ ఆర్థిక వ్యవస్థపై దాడి చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిలిటెంట్ యాక్టివిటీ చేయాలంటూ బీఆర్ఎస్ నాయకుడు చేసిన వ్యాఖ్యలు అత్యంత ప్రమాదకరమైనవని.. బాల్క సుమన్‌ను ఉద్దేశించి ఒక ప్రకటనలో మండిపడ్డారు. సదరు వ్యాఖ్యలపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. యువతను రెచ్చగొట్టడం ద్వారా సమాజాన్ని అశాంతి వైపు నెట్టే కుట్ర జరుగుతోందని ధ్వజమెత్తారు. ఈ ఘటన.. బీఆర్ఎస్ రాజకీయ స్వభావాన్ని బయటపెట్టిందని విమర్శించారు. అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎ?సలో అసహనం పెరిగిపోతోందని వ్యాఖ్యానించారు. సమాజంలో భయాందోళనలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. బాధ్యతారహితంగా వ్యవహరించే నాయకులను, సమాజంలో అశాంతి సృష్టించే పార్టీలను ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో శాంతి, అభివృద్ధి, బాధ్యతాయుత రాజకీయాల కోసం బీజేపీ నిబద్ధతతో పని చేస్తోందని తెలిపారు. జాతీయ రాజకీయాల్లో కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ మాదిరే రెచ్చగొట్టే రాజకీయాలకు కేంద్రబిందువుగా మారిందని ఆరోపించారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అనేక సందర్భాల్లో ప్రధాని మోదీ పట్ల, రాజ్యాంగ వ్యవస్థల పట్ల అవమానకరంగా మాట్లాడారని గుర్తు చేశారు. విదేశాల్లోనూ రాహుల్‌గాంధీ భారత వ్యతిరేక ప్రసంగాలు చేశారని, మణిపూర్‌కు వెళ్లి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని తెలిపారు. అధికారంలో ఉన్నన్ని రోజులు దేశంలో మతపరమైన అల్లర్లకు కారణమైన కాంగ్రెస్.. ఇప్పుడు ప్రజలు సామరస్యంగా వ్యవహరిస్తుండడాన్ని జీర్ణించుకోలేకపోతోందని ఎద్దేవా చేశారు. కాగా, సింగరేణి కార్యాలయాలను తగులబెట్టాలని పిలుపునివ్వడానికి బాల్క సుమన్‌కు సిగ్గుందా? అని బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ నిలదీశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆరే ఇలాంటి హింసను ప్రోత్సహించే వ్యాఖ్యలు చేయమన్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు హింసను భరించరని, ఇప్పటికైనా బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలని హితవు పలికారు.

# సేంద్రియ వ్యవసాయంతో రైతులు అధిక దిగుబడులు సాధించాలి

## చాకల్‌పల్లి శేఖర్




**పరిగి మీడియా టుడే మే 27 :-**
పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి  ఆదేశాల మేరకు చౌడాపూర్ మండలంలోని మరికల్ గ్రామంలో రైతులకు రైతు ఆగ్రో సెంటర్‌లో జీనుగా విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చకల్పల్లి శేఖర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా భూసారం పెరిగి భూమి కలుషితం కాకుండా పంటల దిగుబడి మెరుగుపడుతుందని తెలిపారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, వ్యవసాయ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని లాభాలు పొందాలని కోరారు. రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇందిర సత్యకుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ భావన, ఏఈఓ కృష్ణవంశీ, స్థానిక నాయకులు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు శివకుమార్, ఉపసర్పంచ్ పాండు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు నర్సింలు, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, నీరసబ్ తాండ సర్పంచ్ నారాయణ, మల్కాపురం సర్పంచ్ రామాంజనేయులు, బగరంపల్లి సర్పంచ్ చెన్నయ్య, వెంకటయ్య, శివయ్య, కొత్తపల్లి రఘు, కిష్టంపల్లి కేశవులు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను సోదరభావంతో జరుపుకోవాలి

**సోమన్గుర్తి శ్రీనివాస్ - జిల్లా ప్రజలకు, ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీటీసీ**



**వికారాబాద్ మీడియా టుడే మే 27:-**
బక్రీద్ పండుగను పురస్కరించుకొని కండ్లపల్లి మాజీ ఎంపీటీసీ సోమంగూర్తి శ్రీనివాస్ కండ్లపల్లి గ్రామ ప్రజలకు, ముస్లిం సోదర సోదరీమణులకు అలాగే జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, ప్రేమకు, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మత సామరస్యాన్ని కాపాడుకుంటూ ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని కోరారు. సమాజంలో శాంతి, ఐక్యత, పరస్పర గౌరవ భావనలు పెంపొందించడంలో ఇలాంటి పండుగలు ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు. బక్రీద్ పండుగ ద్వారా సేవా భావం, పేదల పట్ల ఆదరణ, సహకార భావన మరింత పెరుగుతుందని అన్నారు. ముఖ్యంగా యువత మంచి ఆలోచనలతో సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొని అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు .అలాగే పండుగ సందర్భంగా ప్రజలు ప్రశాంత వాతావ రణంలో వేడుకలు జరుపుకోవాలని, పరస్పరం ప్రేమాభి మానాలతో కలిసి మెలిసి ఉండాలని కోరారు. అన్ని మతాలు శాంతి, మానవత్వం, సోదరభావాన్నే బోధిస్తాయని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరికీ బక్రీద్ పండుగ ఆనందాలు తీసుకురావాలని, ప్రతి ఇంటిలో సంతోషాలు వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. చివరగా మరోసారి ముస్లిం సోదర సోదరీమణులకు, కండ్లపల్లి గ్రామ ప్రజలకు మరియు జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# తండ్రి కలలకు రూపం ఇచ్చిన కుమార్తెలు

**పోలీసు ఉద్యోగ బాధ్యతల మధ్య కుమార్తెల భవిష్యత్తుకు బాటలు వేసిన నాన్న**

**కష్టం, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యమే - ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచిన తాజుద్దీన్**



**మెదక్ జిల్లా మీడియా టుడే మే 27**
కలలు కనడం ప్రతి ఒక్కరికీ సాధ్యం... కానీ ఆ కలలను నిజం చేయడానికి జీవితాన్నే అంకితం చేసే తల్లిదండ్రులు చాలా అరుదు. అలాంటి ఓ తండ్రి కష్టం, పట్టుదల, త్యాగానికి ప్రతీకగా నిలిచిన సంఘటన మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో హృదయాలను హత్తుకుంది. మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎండీ తాజుద్దీన్ కుమార్తెలు డా. సమీరా సహేతాజ్, డా. సానియా సహేతాజ్‌లు ఎంబీబీఎస్ పూర్తి చేసిన సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ వారిని జిల్లా పోలీస్ కార్యాలయానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. చిన్న గ్రామమైన చేగుంటలో జన్మించి, సాధారణ కుటుంబ పరిస్థితుల్లో పెరిగిన ఈ ఇద్దరు కుమార్తెలు స్థానిక పాఠశాలలోనే చదువుకుని, అనంతరం ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వెళ్లి కఠోర శ్రమతో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. గ్రామీణ ప్రాంతంలో పరిమిత వనరులు ఉన్నప్పటికీ పట్టుదలతో ముందుకు సాగి వైద్య విద్యను పూర్తిచేయడం ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలుస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు ఉద్యోగం అంటే నిత్యం ఒత్తిడి, బాధ్యతలు, కుటుంబానికి దూరంగా సేవలు. అలాంటి పరిస్థితుల్లో కూడా తన కుమార్తెల భవిష్యత్తు కోసం ఎండీ తాజుద్దీన్ చేసిన కృషి అభినందనీయము. తండ్రి కలలను పిల్లలు నిజం చేసిన  ఈ ఘటన ప్రతి కుటుంబానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన డా. సమీరా సహేతాజ్, డా. సానియా సహేతాజ్‌లు భావోద్వేగానికి గురయ్యారు. మా కలలను నిజం చేయడానికి మా నాన్న ఎన్నో కష్టాలు పడ్డారు. పని ఒత్తిడి ఎంత ఉన్నా, మమ్మల్ని చదివించాలనే తపన ఆయనలో ఎప్పుడూ తగ్గలేదు. హైదరాబాద్ నుంచి మెదక్ వరకు రాత్రింబవళ్లు ప్రయాణాలు చేసినా, అలసటను బయటపెట్టలేదు. మాకు ధైర్యం చెప్పి, ముందుకు నడిపించారు అని కన్నీటి కళ్లతో తెలిపారు. మా కోసం తన సంతోషాలను పక్కన పెట్టి, మా భవిష్యత్తు కోసం ప్రతి క్షణం కష్టపడ్డారు. ఈ రోజు మమ్మల్ని సమాజం డాక్టర్లు అని గౌరవిస్తే... ఆ గౌరవానికి అసలైన అర్హుడు మా నాన్నే. మా విజయాల వెనుక ఉన్న ప్రతి కష్టం ఆయనదే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలెందర్, ఆర్ఎసై నరేష్,  రైటర్ శ్రవణ్, సిబ్బంది ఉన్నారు.

# శ్రావణి ఒక మహానటి

**చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్టు బిజెపిలోకి దూరారు**

**ఎమ్మెల్యే సంజయ్ సహకారంతోనే చైర్పర్సన్ గా గెలిచారు**

**మీ అవినీతి బయటపడుతుందని చైర్పర్సన్ స్థానానికి రాజీనామా చేశారు**

**మీరు బహిరంగ చర్చకు సిద్ధమా - చర్చకు రాని పక్షంలో మీ ఇంటికి వస్తాం**

**పెట్రోల్ డీజిల్ ధరలు కేంద్రం ఎందుకు తగ్గించడం లేదు**

**నియోజకవర్గంలో ఎన్నో బ్రిడ్జిలు పెండింగ్లో ఉన్నాయి**

**ఎంపీ అరవింద్ చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వంతో కలిసి పని చేయాలి**

**కాంగ్రెస్ పెట్టిన భిక్షతో ఈరోజు అరవింద్ బతుకుతున్నాడు.**

**రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి ముఖేష్ ఖన్నా**

**మీడియా టుడే మే 27**
జగిత్యాల పట్టణంలోని ప్రెస్ క్లబ్లో కాంగ్రెస్ సేవాదళ్ సెక్రటరీ ముకేష్ ఖన్నా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గత 10 రోజుల వ్యవధి లో ఎంపీ అరవింద్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి చేస్తున్న నిర్వాకం చాలా గొప్పగా ఉన్నవి..కేంద్రీయ విద్యాలయం న్యాయ బద్ధం గా తెలంగాణ కు  రావలసినవి. ఇందులో ఎంపీ గొప్పతనం ఏం లేదు..కేంద్రీయ విద్యాలయం కు స్థలం ఇవ్వడం లో కొంత జాప్యం జరిగింది..అందుకు రాదాంతం చేయడం సరికాదు....?ఎంపీ అరవింద్ కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్షతో మీరు ఈ రోజు కూడా బతుకుతున్నారు..మీ నాన్న డి. శ్రీనివాస్.  పి సి సి అధ్యక్షుడు గా ఉన్నపుడు టికెట్ అమ్ముకున్నావని విజయవాడ ఏం ఎల్ ఎ టికెట్ అరవింద్ వద్ద 2 కోట్ల కు కొనుగోలు చేసాం అని చెప్పాడు..అరవింద్ మీకు చిత్తశుద్ధి వుంటే ప్రజల కొరకు ప్రభుత్వం తో కలసి పని చేయండి..ఎన్నో బ్రిడ్జిలు పెండింగ్లో ఉన్నాయి.. కేంద్రం నుండి రావలసిన నిధులు ఇప్పించండి. భోగ శ్రావణికి ఒక మహానటి..చీమలు పెట్టిన పుట్టలో పాములు చొచ్చినట్టు మీరు బిజెపి లో చేరి పోలీసుల పై విమర్శలు చేయడం సరికాదు..మీరు అనుమతి ఉదయం నుండి సాయంత్రం వరకు అంతే పోలీస్ వారు చూస్తూ ఊరుకుంటారా..?ఎంపీ అరవింద్, భోగ శ్రావణి పోలీస్ అధికారులకు క్షమాపణ చెప్పాలి...ఆమె మాట్లాడే ప్రతి మాట అబ్బద్ధం..పెట్రోల్, డీజిల్ ల పై 10 రూపాయలు తగ్గించాంఅని శ్రావణి అంటున్నారు..అందువల్ల పేద ప్రజలకు జరిగిన ప్రయోజనం ఏమిటి..2014 లో74 రూపాయల పెట్రోల్ ఉంటే 84-8 6మధ్య డాలర్ ధర..ఇప్పుడు 90 రూపాయల వున్నది..ఎందుకు తగ్గించడం లేదు..ఏం మాట్లాడినా కించపరిచం అని మహానటి అంటారు. .పెట్రోల్ డీజిల్  జి.ఎస్.టి పరిధి లోకి తీసుకురావడం లేదు..మీ కుటుంబ సభ్యులు గుండాలు, రౌడీ లు మీ మామ గారి సొంత తమ్ముడి స్థలం మీరు ఆక్రమించారు..శ్రావణి మీరు బహిరంగ చర్చ కు సిద్ధమా. 2020 ఎన్నికలో మీకు టికెట్ ఇప్పించి  ఎం ఎల్ ఎ సంజయ్ కుమార్ గెలిపించి చైర్ పర్సన్ చేశారు. చైర్ పర్సన్ గా హరిత హారం లో అవినీతి, చెత్త బండ్ల లో అవినీతి..అమే అవినీతి బయటకు వేస్తేఆమె ను  కచ్చితంగా తొలగించాల్సివస్తుంది.. అనే నటన కు తెరతీసి చైర్ పర్సన్ స్థానం కు రాజీనామా చేశారు..ఈ విలేకరుల సమావేశంలో ఎం డి ఖుర్షీద్ అలీ, ధ్యానపల్లి రాజంధర్, బోగ నాగభూషణం, ఉషకొల గంగాధర్, క మటల జగదీష్, అబ్దుల్ రహీం, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..



# ఘనంగా  మున్నూరు కాపు సంగం పట్టణ ఆత్మీయ చైతన్య సదస్సు




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే27( మీడియా టుడే ):**
ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక రోజ్ గార్డెన్‌లో మున్నూరు కాపు సంగం పట్టణ ఆత్మీయ చైతన్య సదస్సు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గాజుల జక్కయ్య, ప్రధాన కార్యదర్శి మిట్ట దేవేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ  సందర్భంగా ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పట్టణ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం సభ్యులు గా పట్టణ అధ్యక్షుడు -- దేగల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి -- వొరగంటి సంతోష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ - పుట్ట వెంకటేష్, ఉపాధ్యక్షులు -- తుపాకుల సాయి, కోశాధికారులు --గోనె వినేష్, కవల మహేందర్ముఖ్య సలహాదారు -- అనిశెట్టి సదాశివ్కార్యదర్శులు -- గాడి నరేందర్, నరాల శ్రీనివాస్గౌరవ అధ్యక్షులు గాబండారి విశ్వనాథం, గడ్డల వెంకటేశం, సైదం రవీందర్. సలహాదారులు గాతాటిపెల్లి సుభాష్, జాపతి రమేష్, బోరిగాం సీతారాం, రేగుల బాలేష్, గౌరవ మహిళా అధ్యక్షులు గాగుర్రాల హరిప్రియకొండు భారతి, వీరితో పాటు వివిధ వార్డులకు సంబంధించి కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకోవడం జరిగింది. సమాజ ఐక్యత, యువత అభివృద్ధి, మున్నూరు కాపు సంఘ బలోపేతం కోసం కలిసి పనిచేస్తామని నూతనంగా ఎన్నికైన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘానికి చెందిన పెద్దలు, యువ నాయకులు, మహిళలు మరియు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గద్వాల జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారుల జాడేది




**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 27)**
జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీలో ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం రేపింది. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద పానీపూరి తిన్న 15 మంది చిన్నారులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న బాధితులు పట్టణంలోని పలు ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. పానీపూరి తినడం వల్లే ఫుడ్ పాయిజన్ అయింది అని స్థానిక ప్రజలు బాధితుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు కల్తీ నీళ్లు నాణ్యతలేని పదార్థాలు వాడడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని మండి పడుతున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉంటారని సినిమాల్లో చూశాం. వాస్తవ జీవితంలో ఈ అధికారులు ఉండి తనిఖీలు చేసి ఉంటే ఈ రోజు ఈ పిల్లలకు ఈ పరిస్థితి వచ్చేది కాదేమో అని బాధితుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారుల పనితీరుపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామ సాంప్రదాయాల పరిరక్షణకు సీతక్క అండ

**భక్తి కార్యక్రమాలకు కాంగ్రెస్ నాయకుల సహకారం**

**ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సీతక్క ప్రోత్సాహం  -  గ్రామ ప్రజల్లో ఆనందం**

**అల్లంవారిఘనపురంలో బొడ్రాయి మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు**

**బొడ్రాయి ప్రతిష్టాపనకు మంత్రి సీతక్క ?15,000 విరాళం**



**ఏటూరునాగారం మే 27 ( మీడియా టుడే)**
మండలంలోని అల్లంవారిఘనపురం గ్రామంలో నిర్వహించనున్న బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క రూ. 15,000 నగదు విరాళాన్ని అందజేశారు. మంత్రి సీతక్క సహకారంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ విరాళాన్ని గ్రామ కమిటీ సభ్యులకు అందించారు. ఈ  సందర్భంగా మంత్రి సీతక్క గ్రామ సాంప్రదాయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల పరిరక్షణకు తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. గ్రామ ప్రజలు ఐక్యంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న బొడ్రాయి మహోత్సవం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న  మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయాలు, భక్తి కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ ప్రజలతో మమేకమవుతున్న మంత్రి సీతక్క  సేవలు అభినందనీయమని అన్నారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను గౌరవిస్తూ ప్రతి కార్యక్రమానికి మంత్రి సీతక్క అండగా నిలుస్తున్నారని తెలిపారు. గ్రామ పెద్దలు, యువకులు మాట్లాడుతూ బొడ్రాయి ప్రతిష్టాపన వంటి పవిత్ర కార్యక్రమానికి మంత్రి సీతక్క  సహాయం అందించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, సర్పంచ్ పలక చిన్నన్న, మండల బీసీ సెల్ అధ్యక్షులు కుదురుపాక శ్రీనివాస్, ఉపసర్పంచ్ అల్లంల సమ్మయ్య, పోలబోయిన గోపాల్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలి**

**జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు**



**ములుగు జిల్లా మే27(మీడియా టుడే)**

రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు .బుధవారం ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోని పి.ఏ.సి.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్. మహేందర్ జి తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న ధాన్యం సేకరణ ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తూకం విధానం, తేమ శాతం నమోదు, రికార్డుల నిర్వహణ, ధాన్యం నిల్వ విధానం తదితర అంశాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు తాగునీరు, నీడ, వంటి మౌలిక సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం చోటు చేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారం వేగంగా కొనుగోలు చేసి, కొనుగోలు అనంతరం ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాల్లో తగిన టార్పాలిన్లు, కవర్లు సిద్ధంగా ఉంచాలని, ధాన్యం తడవకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షం కారణంగా రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, రైతులకు డబ్బుల చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ఎటువంటి మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం క్రిష్ణవేణి,సంబంధిత శాఖల అధికారులు, పి.ఏ.సి.ఎస్ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, కొనుగోలు కేంద్ర సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోహిరు గ్రామంలో బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**ములుగు జిల్లా ఏటూరునాగారం మే27(మీడియా టుడే)**

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడకుల అశోక్ సూచనల మేరకు మండల పరిధిలోని రోహిరు గ్రామానికి చెందిన డోంగిరి శివమణి ప్రమాదవశాత్తు క్రింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, రోహిరు గ్రామపంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్, శంకరాజు పల్లి సర్పంచ్ దేవుల పల్లి విజయ్ కుమార్. జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొండగోర్ల పోచయ్యలు బాధితుడిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అలాగే రోహిరు గ్రామపంచాయతీకి చెందిన సలమ్మ (65) పింఛన్ తీసుకుని ఇంటికి తిరిగి వెళ్తుండగా రోడ్డు దాటే సమయంలో వడదెబ్బ తగిలి మృతి చెందిన ఘటనపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి ప్రభుత్వం తరఫున తగిన సహాయం అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రోహిరు గ్రామ సర్పంచ్ కావిరి అర్జున్, శంకరాజ్‌పల్లి సర్పంచ్ దేవులపల్లి విజయ్‌కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డోంగిరి మధుబాబు, వార్డు సభ్యులు గజ్జల అంకుల్, జోడే నర్సయ్య, సోదరి శేఖర్, ఇనుగుల హరీష్, దెబ్బ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## గట్టమ్మ దగ్గర వేపలగట్టు ప్రాంతంలో ఉపాధి హామీ కార్మికులకు అరటి పండ్లు పంపిణీ చేసిన మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్ .



**ములుగు, మే 27(మీడియా టుడే**

గట్టమ్మ దగ్గర వేపలగట్టు ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద కూలీల సంక్షేమాన్ని కాంక్షిస్తూ మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్ ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎండ తీవ్రతను తట్టుకుని కష్టపడుతున్న ఉపాధి హామీ కార్మికులకు ఆయన స్వయంగా అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి రమేష్, పాక తిరుపతి, అట్ల అనిల్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్ బాబు తదితరులు పాల్గొని కార్మికులకు తమ వంతు అండగా నిలిచారు.

# న్యాక్ ద్వారా శిక్షణ ఉపాధి కల్పన కార్యక్రమం

**నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం**

**సద్వినియోగం చేసుకోవాలని కోరిన కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నిజామాబాదు మే27 (మీడియా టుడే ప్రతినిధి)**

: నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు విరివిగా ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ (న్యాక్) ద్వారా ఎలక్ట్రిషియన్, ప్లంబర్, మేసన్, టైలరింగ్ ట్రేడ్లలో మూడు నెలల శిక్షణ కార్యక్రమం ప్రారంభించబడుతోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు నెలల శిక్షణ కాలానికి గాను రూ. 18,000 రుసుము ఉండగా, జిల్లా యంత్రాంగం తరఫున 50 శాతం రాయితీని కల్పిస్తామని అన్నారు. అభ్యర్థులు కేవలం రూ. 9000 రుసుము(నెలకు మూడు వేల చొప్పున) మాత్రమే చెల్లించి, పై ట్రేడ్ లలో శిక్షణ పొందవచ్చని సూచించారు. శిక్షణ కాలంలో అనుభవజ్ఞులైన ట్రైనర్లచే అభ్యర్థులకు నైపుణ్యాభివృద్ధి కోసం ప్రాక్టికల్స్ తో పాటు థియరీలో నాణ్యమైన శిక్షణ అందించబడుతుందని అన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించబడతాయని కలెక్టర్ తెలిపారు.శిక్షణ సందర్భంగా ఉచిత యూనిఫామ్, ఉచిత స్టేషనరీ, అధునాతన, సాంకేతికతతో కూడిన యంత్ర పరికరాలతో ప్రాక్టికల్ ట్రైనింగ్, అనుభవజ్ఞులైన ఇన్స్టక్టర్లచే సమర్థవంతమైన శిక్షణ, న్యాక్ ద్వారా గుర్తింపు పొందిన సర్టిఫికేట్ అందిచబడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వంచే గుర్తింపు కలిగిన న్యాక్ సంస్థ ద్వారా ఇదివరకు వివిధ ట్రేడ్లలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు పూర్తి స్థాయిలో 100 శాతం ఉపాధి అవకాశాలు కల్పించబడినాయని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. శిక్షణ తరగతులను న్యాక్ అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షణ జరుపుతారని, అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ అందేలా కృషి చేస్తారని అన్నారు.పదవ తరగతి ఆ పై విద్యార్హతలు కలిగి ఉండి, 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు ప్రస్తుతం ఎలక్ట్రిషియన్, ప్లంబర్, మేసన్, టైలరింగ్ ట్రేడ్లలో మూడు నెలల శిక్షణ పొందేందుకు అర్హులని సూచించారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు 2026 జూన్ 09వ తేదీ లోపు నిజామాబాద్ కలెక్టరేట్ సమీపంలో గల న్యాక్ కేంద్రంలో నేరుగా దరఖాస్తులను అందించవచ్చని అన్నారు. వివరాలకు న్యాక్ కేంద్రం సహాయ సంచాలకులు లింబాద్రి, సెల్ నెంబర్: 9296507557 ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# మాదకద్రవ్యాల నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు

**రోడ్డు ప్రమాదాల నివారణకు 'బ్లైండ్ స్పాట్స్'పై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**పాఠశాలలు, వసతి గృహాల పరిసరాలలో మాదకద్రవ్యాల విక్రయాలు జరగకుండా చర్యలు**

**మాదకద్రవ్యాలకు బానిసైన వారికి డి-అడిక్షన్ కేంద్రంలో చికిత్స**

**పోలీసు జాగిలాలతో ప్రత్యేక తనిఖీలు - జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు**



**ములుగు జిల్లా మే27(మీడియా టుడే)**

మాదకద్రవ్యాల నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు 'బ్లైండ్ స్పాట్స్'పై ప్రత్యేక దృష్టి సారించాలని, పాఠశాలలు, వసతి గృహాల పరిసరాల్లో మాదకద్రవ్యాల విక్రయాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, మాదకద్రవ్యాలకు బానిసైన వారికి డి-అడిక్షన్ కేంద్రంలో చికిత్స అందించాలని, పోలీసు జాగిలాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తో కలిసి నార్కోటిక్ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నియంత్రణ, రోడ్డు భద్రత అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిషేధిత మాదకద్రవ్యాల సరఫరా, క్రయవిక్రయాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా జిల్లా, రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, అనుమానిత ప్రాంతాలు, దుకాణాలు, గోదాములు, రహదారుల వద్ద పోలీసు జాగిలాలతో నిరంతరం తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల విక్రయాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు.మాదకద్రవ్యాలపై సమాచారం అందించేందుకు ప్రజలు డ్రగ్స్ ఇన్ఫర్మేషన్ టోల్ ఫ్రీ నెంబర్‌ను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఎక్కడైనా మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణా, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన డ్రగ్స్ ఇన్ఫర్మేషన్ టోల్ ఫ్రీ నెంబర్ -- 1908 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.మాదకద్రవ్యాలకు బానిసైన వ్యక్తులను గుర్తించి వారికి సరైన కౌన్సెలింగ్ అందించడంతో పాటు ములుగు ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ సెంటర్‌కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. కుటుంబ సభ్యులు కూడా బాధితులను పునరావాసం దిశగా ప్రోత్సహించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరిగే ప్రమాదకర ప్రాంతాలు, మూల మలుపులను 'బ్లైండ్ స్పాట్స్'గా గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.కనీసం రెండు సార్లు ప్రమాదాలు జరిగిన ప్రాంతాల వివరాలతో కూడిన పూర్తి బ్లైండ్ స్పాట్స్ వివరాలు సిద్ధం చేసి ఆయా ప్రాంతాలు జాతీయ రహదారులు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖలకు పంపించాలని సూచించారు.ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం,రక్షణ కోసం భద్రతా కంబాలు ఏర్పాటు చేయడం,రాత్రి వేళల్లో స్పష్టంగా కనిపించేలా బ్లింకర్, వార్నింగ్ లైట్లు అమర్చడం, వాహనదారులను అప్రమత్తం చేసేలా హెచ్చరిక సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.ఇప్పటికే నాలుగు నుండి ఆరు సార్లు ప్రమాదాలు జరిగిన ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలకు రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించాలని తెలిపారు.హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్డిఓ ప్రతాప్, వరంగల్ నార్కోటిక్ ఈగల్ విభాగం డీఎస్పీ రమేష్ కుమార్, డీఈఓ సిద్ధార్థ రెడ్డి, ఐటీడీఏ డీడీ జనార్ధన్, రవాణా శాఖ అధికారులు, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికడితేనే బాలికల భవిష్యత్తుకు భరోసా

**మనమంతా కలిసి బాల్య వివాహ రహిత ములుగు జిల్లాగా తీర్చిద్దాలి - ప్రతి వివాహం ముందు వయస్సు నిర్ధారణ తప్పనిసరి**

**బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలి - జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు**



**ములుగు జిల్లా మే27(మీడియా టుడే)**

బాల్య వివాహాలను అరికడితేనే బాలికల భవిష్యత్తుకు భరోసా లభిస్తుందని, అందరూ కలిసి సమిష్టిగా ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, ప్రతి వివాహానికి ముందు వయస్సు నిర్ధారణ తప్పనిసరిగా చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు పిలుపునిచ్చారు. చదువు, ఆరోగ్యం, స్వేచ్ఛను కాపాడాలంటే బాల్య వివాహాలకు పూర్తిగా చెక్ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో "బాల్య వివాహం -- బతుకు ఆగం" నినాదంతో బాల్య వివాహాల నిర్మూలనపై బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సామాజిక దురాచారమని పేర్కొన్నారు. బాల్య వివాహాల వల్ల బాలికలు విద్య, ఆరోగ్యం, హక్కులు, స్వేచ్ఛను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఆడపిల్లలకు సురక్షితమైన బాల్యాన్ని అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.బాల్య వివాహాల సమాచారం ముందుగా తెలిసే అవకాశం పురోహితులు, ఖాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లకు ఎక్కువగా ఉంటుందని, వారు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి బాల్య వివాహాలను అడ్డుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో సమాచారం ముందుగానే తెలిసే అవకాశం ఉన్నందున ప్రజల సహకారం ఉంటే జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి బాల్య వివాహాల నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.బాలికల చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని, చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆరోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.బాల్య వివాహాల నిర్మూలనలో అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గ్రామస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ చింత నిప్పుల చంద్రకళ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఆడపిల్లల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయని, సమాజం మొత్తం కలిసికట్టుగా పనిచేసి బాల్య వివాహాలు లేని ములుగు జిల్లాను నిర్మించాలని కోరారు.జిల్లా సంక్షేమ అధికారిణి ఈ.పి. ప్రేమలత మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య, కుటుంబ పరమైన దుష్ప్రభావాలను వివరించారు. బాల్య వివాహాలు ఒక్క వర్గానికే పరిమితం కావని, అన్ని వర్గాల్లోనూ జరుగుతున్నాయని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిర్మూలనలో వయస్సు నిర్ధారణ అత్యంత కీలకమని, వివాహాల నిర్వహణకు ముందు వయస్సు నిర్ధారణ పత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. అంతకుముందు జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్ బాల్య వివాహ నిరోధక చట్టం--2006పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు నిర్వహించినట్లయితే ఎవరికి ఎలాంటి శిక్షలు ఉంటాయో, బాల్య వివాహ నిరోధక అధికారుల బాధ్యతలు, చట్టపరమైన నిబంధనలు తదితర అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ వైస్ చైర్‌పర్సన్ ఆసియా షాహిన్, సిడిపిఓ కె. శిరీష, సూపర్వైజర్లు, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ రమాదేవి, సఖి కేంద్రం సెంటర్ అడ్మిన్ లావణ్య, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ నరేష్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, సఖి, డిహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది,ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాలకు చెందిన పురోహితులు, ఖాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు, బ్యాండ్ మేళం నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వయోవృద్ధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు**

**బీఆర్ఎస్ దుష్ప్రచారాలను నమ్మొద్దని సూచన**



**ములుగు జిల్లా ఏటూరునాగారం మే27(మీడియా టుడే)**
మండల కేంద్రంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పర్యటనలో రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యంలోని ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భరోసా కల్పించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ వేగవంతంగా కొనసాగుతోందని, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా తూకం వేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. చెల్లింపులు కూడా త్వరితగతిన రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని పేర్కొన్నారు. కొన్ని ప్రతిపక్ష పార్టీలు రైతులను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు చేస్తున్న దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దని సూచించారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల నాయకులు చిటమట రఘు, ఆర్టీఏ మెంబర్ వసంత శ్రీనివాస్, జిల్లా సెక్రటరీ ఎండీ ఖలీల్ ఖాన్, ఆత్మ చైర్మన్ కర్ల అరుణ, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కట్కూరి రాధిక, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, శివాలయం చైర్మన్ మాడుగురి ప్రసాద్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్, ఆత్మ డైరెక్టర్ సయ్యద్ ముస్తఫా, మండల యూత్ అధ్యక్షులు గంట కృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సర్వ సాయి, గోపాల్, మండల యూత్ ఉపాధ్యక్షులు జీమిడ కళ్యాణ్, టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్, కొండాయి రమేష్, సద్దాం, మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు గార మహేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీ.ఎడ్

**2026-27 విద్యా సంవత్సరం నుంచి ఆరంభం - ఎన్.సి.ఇ.టి.లో అర్హత సాధించడం తప్పనిసరి**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 27 :**
హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరం నుంచి నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (సమగ్ర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని)ను ప్రవేశపెట్టనుంది. ఈ ప్రోగ్రామ్ ద్వారా బి.ఏ. బి.ఎడ్., బి.ఎస్సీ. బి.ఎడ్. అనే నాలుగేళ్ల డ్యూయల్-మేజర్ అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీలను అందిస్తుందని స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రిచా శర్మ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. భారతదేశ జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020 చట్రంలో ఇది భాగమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ శర్మ వివరిస్తూ, భవిష్యత్తు కోసం అత్యంత అర్హత కలిగిన, బహుళ-విషయ పరిజ్ఞానం గల విద్యావేత్తలను తయారు చేసే లక్ష్యంతో, 12 తరగతి లేదా ఇంటర్మీడియెట్ తరువాత వెంటనే విషయ పరిజ్ఞానాన్ని వృత్తిపరమైన బోధనా శిక్షణతో అనుసంధానించడానికి సమగ్ర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. పాఠశాల విద్యలోని వివిధ దశలలో ఉన్న విద్యార్థుల కోసం వారి వయస్సుకు తగిన అభ్యాస అనుభవాలను సృష్టించగల ఉత్సాహవంతులైన, వృత్తిపరంగా శిక్షణ పొందిన, సామాజిక బాధ్యత గల ఉపాధ్యాయులను తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలియజేశారు. నాలుగేళ్ల సమగ్ర కార్యక్రమం, కాబోయే ఉపాధ్యాయులకు విషయం, బోధనా పద్ధతులు, విలువలు, తరగతి గది ఆచరణలో సమగ్ర శిక్షణను అందించడమే ప్రధాన లక్ష్యాలుగా డాక్టర్ రిచా పేర్కొన్నారు. ఈ పాఠ్యప్రణాళిక 21వ శతాబ్దపు ప్రపంచ విద్యా ప్రమాణాలకు అనుగుణంగా ఉంటూనే, బాల్య దశ సంరక్షణ, విద్య (ఈసీసీఈ), ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం (ఎఫ్ఎల్ఎన్), సమ్మిళిత విద్య, భారతీయ విలువలు, సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలకు కూడా ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సమగ్ర అండర్ గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయ విద్యా కార్యక్రమం, కొత్త పాఠశాల నిర్మాణంలోని నాలుగు దశలైన- ఫౌండేషనల్, ప్రిపరేటరీ, మిడిల్, సెకండరీ (5o3o3o4) కోసం ఉపాధ్యాయులను సిద్ధం చేస్తుందని డాక్టర్ రిచా వివరించారు. విద్యార్థులు సాంప్రదాయ బిఈడ్ మార్గానికి బదులుగా తమ ఉపాధ్యాయ విద్యను నాలుగేళ్లలో పూర్తి చేయవచ్చని, తద్వారా ఒక విద్యా సంవత్సరాన్ని ఆదా చేసుకోవచ్చని ఆమె తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను, ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 223 భాగస్వామ్య సంస్థలలో (ఐఐటీలు, ఎన్ఐటీలు, ప్రాంతీయ విద్యా సంస్థ (ఆర్ఐఈ)లు, కేంద్ర, రాష్ట్ర విశ్వవిద్యాలయాలతో పాటు గీతంలో కూడా) ఈ కోర్సును అందిస్తున్నారని, దాదాపు 16,950 సీట్లు దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయని డాక్టర్ రిచా శర్మ పేర్కొన్నారు. జాతీయ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఎన్.సి.ఇ.టి.) 2026 ద్వారా ఈ కోర్సులో ప్రవేశాలను నిర్వహిస్తారని, ఈ పరీక్షలో సాధించిన అర్హతను బట్టి ఆయా సంస్థలు ప్రవేశాలు కల్పిస్తాయని తెలిపారు. మరిన్ని వివరాల కోసం, ఆసక్తి గల విద్యార్థులు లేదా వారి తల్లిదండ్రులు 95 42 42 42 59 / 66 ను సంప్రదించాలని, లేదా గీతం అధికారిక వెబ్ సైట్ ను సందర్శించాలని డాక్టర్ రిచా సూచించారు.



# ధాన్యం కొనుగోలుపై ఆరోపణలు చేయడం రాజకీయమే

**రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు**

**కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ రైతుల పక్షాన నిలుస్తుంది**

**ఏటూరు నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు - ఇర్సవడ్ల వెంకన్న**



**ఏటూరునాగారం మే27(మీడియా టుడే)**
ములుగు జిల్లాలో ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందంటూ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు చేసిన ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండించారు. బుధవారం ఉదయం ఏటూరు నాగారం మండలం రోహీర్ గ్రామపంచాయతీ పరిధిలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, సర్పంచ్ కవిరీ అర్జున్, దేవులపల్లి విజయ్ కుమార్ తదితరులు సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను కొనసాగిస్తోందన్నారు. ప్రస్తుతం కేంద్రాల్లో ధాన్యం నిల్వలు అధికంగా ఉండటంతో, కొంత ప్రాంతాల్లో లారీల కొరత కారణంగా రవాణాలో స్వల్ప ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ అధికార యంత్రాంగం వెంటనే స్పందిస్తూ ధాన్యం తరలింపుకు చర్యలు చేపడుతోందన్నారు. ఈ చిన్న సమస్యలను ప్రతిపక్ష నాయకులు రాజకీయ లబ్ది కోసం పెద్ద ఎత్తున ప్రచారం చేయడం సరికాద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోందని, రైతుల మేలు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. అలాగే గతంలో రైతుల చేతులకు బేడీలు వేసిన ఘటనలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని, రైతుల సమస్యలపై మాట్లాడే ముందు ప్రతిపక్ష నాయకులు తమ పాలనను గుర్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, ఐకేపీ సిబ్బంది మరియు రోహీర్ సర్పంచ్ కవిరి అర్జున్ శంకరాజ్ పల్లి సర్పంచ్ దేవులపల్లి విజయకుమార్ జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొడగొర్ల పోచయ్య యూత్ జిల్లా ఉప అధ్యక్షుడు సర్వ అక్షిత్. మండల వర్కింగ్ ప్రసిడెంట్ దొంగిరి మధుబాబు వార్డు సభ్యులు గజ్జల అంకుల్ జోడే నర్సయ్య సోదరి శేఖర్ ఇనుగుల హరీష్ దెబ్బ దుర్గయ్య . పోలబోయిన్ గోపాల్. కుదురుపాక శ్రీనివాస్. అల్లంల సమ్మయ్య.తదితరులు పాలుగొన్నారు

# పంట వ్యర్థాలను తగులబెట్టొద్దు

**బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్**




**ములుగు జిల్లా మల్లంపల్లి మండలం మే27(మీడియా టుడే)**
వ్యవసాయ పొలాల్లో పంట వ్యర్థాలను తగులబెట్టే క్రమంలో రైతులు చేసే చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల పర్యావరణానికి ఎంతో నష్టం వాటిల్లుతోందని, ఈ అలవాటును రైతులు వెంటనే మానుకోవాలని బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ గారు హితవు పలికారు. పంట వ్యర్థాలను తగులబెట్టడం వల్ల చుట్టుపక్కల ఉన్న ఎన్నో విలువైన వృక్షాలు అగ్నికి ఆహుతై పర్యావరణ సమతుల్యత దెబ్బతినడమే కాకుండా, కాలుష్యం పెరిగి భూగర్భ జలాలు అడుగంటిపోతాయని, ఎన్నో పక్షులు, జీవరాశులు తమ ఆశ్రయాన్ని కోల్పోయి ప్రాణాలు విడుస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మంటల తీవ్రతకు భూమిలోని మిత్రపురుగులు చనిపోయి భూసారం పూర్తిగా దెబ్బతింటుందని ఆయన హెచ్చరించారు. రైతులు పొలాల్లోని వ్యర్థాలను తగులబెట్టే బదులు, వాటిని కంపోస్టింగ్ ద్వారా సహజ ఎరువుగా మార్చుకోవాలని, ఒకవేళ అత్యవసరంగా తగులబెట్టాల్సి వస్తే మంటలు పక్కన ఉన్న చెట్లకు లేదా ఇతర పొలాలకు వ్యాపించకుండా చుట్టూ రక్షణ గీతను ఏర్పాటు చేసుకుని, అవి పూర్తిగా ఆరిపోయే వరకు అక్కడే ఉండి పర్యవేక్షించాలని జాగ్రత్తలు సూచించారు. ప్రకృతి ప్రసాదించిన వృక్ష సంపదను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, నిర్లక్ష్యంగా వ్యవహరించి చెట్ల వినాశనానికి కారణమయ్యే వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్ గౌడ్ గారు డిమాండ్ చేశారు.

# తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం

**- రైతులకు కలెక్టర్ భరోసా**

**కుల్చారం, కౌడిపల్లి, టేక్మాల్, శంకరంపేట (ఎ)**

**మండలాల్లో అధిక వర్షపాతం**



**మెదక్ జిల్లా మీడియా టుడే మే 29**
లిప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో. (04) వేల క్వింటాళ్ల తడిసిన ధాన్యం ఉన్నట్లు నివేదికలు బాయిల్డ్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు59 వేల 227 మంది రైతుల నుండి2,76,776.600 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు39,879 రైతులకు గాను. 441.15 కోట్ల రూపాయలు ఎకౌంట్లలో జమ 18 సెంటర్లలో ధాన్యం కొనుగోలు పూర్తిచేసుకుని ముగించడం జరిగిందిరైతులు అధైర్యపడవద్దుధాన్యం తరలింపును త్వరగా పూర్తి చేయాలిరైతులకు ఇబ్బందులు లేకుండా వేగంగా కొనుగోళ్లు చేపట్టాలిహమాలీలను పెంచి లోడింగ్, అన్లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలిటోకెన్ల వారీగా కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రిజిస్టర్లు, ట్రక్ షీట్, ఓపీఎంఎస్ నమోదులు పటిష్టంగా జరగాలిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం -- రైతులకు కలెక్టర్ భరోసా కల్పిస్తూ వాతావరణ ప్రతికూల ప్రభావంతో అకాల వర్షాలు పడుతున్నాయని రైతులు అధైర్యపడవద్దు ప్రభుత్వ యంత్రాంగం అండగా ఉందని క్షేత్రస్థాయిలో. తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్. అధికారులను ఆదేశించారు. మంగళవారం, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ నగేష్ జిల్లాలోని తాసిల్దార్లు ఆర్డీవోలు, ఎంపీడీవోలు, జిల్లా పౌరసరఫరాల అధికారులతో కలిసి కలెక్టర్ గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ ప్రతికూల ప్రభావంతో. జిల్లాలో వర్షం. పడడం జరిగిందని ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో. (04) వేల క్వింటాళ్ల తడిసిన ధాన్యం ఉన్నట్లు నివేదికలు అందించడం జరిగిందన్నారు. కుల్చారం, కౌడిపల్లి, టేక్మాల్, శంకరంపేట,( ఏ) మండలాల్లో అత్యధిక వర్షపాత నమోదయిందని ఈ మండలాల్లో ధాన్యం కేంద్రాలలో తడిసినట్లు వివరించారు. తడిసిన ధాన్యానికి కొనుగోలు చేసే విధంగా బాయిల్డ్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకుంటామని రైతులెవరు అధైర్యపడవద్దని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 59 వేల 227 మంది రైతులు నుండి 2,76,776.600 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి . 39,879 రైతులకు గాను. 441.15 కోట్ల రూపాయలు ఎకౌంట్లలో జమ చేశామని,18 సెంటర్లలో ధాన్యం కొనుగోలు పూర్తిచేసుకుని ముగించడం జరిగిందని వివరించారు. వాతావరణ ప్రతికూల ప్రభావం నేపథ్యంలో రైతులకు ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను అవగాహన కల్పిస్తూ ధాన్యం వర్షానికి తడవకుండా రక్షించుకునే విధంగా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని ఎగుమతి వేగాన్ని పెంచి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు . అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా రైతులకు టార్పాలిన్స్ అందుబాటులో ఉంచామని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టోకెన్ జారీ నుంచి మిల్లులకు తరలింపు వరకు ప్రతి అంశాన్ని పారదర్శకంగా నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. టోకెన్ పొందిన రైతుల సంఖ్య, ప్రతి టోకెన్‌కు అనుగుణంగా ఎన్ని లారీలు, ట్రాక్టర్లు పంపించారో స్పష్టమైన రికార్డులు నిర్వహించాలని సూచించారు. ధాన్యం నిల్వలు, గన్ని సంచుల లభ్యత, కాంటా పూర్తయిన తర్వాత మిగిలి ఉన్న ధాన్యం బస్తాల వివరాలు, రిజిస్టర్ నిర్వహణ, తదితర అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు ప్రతి మిల్లుకు ఏ సమయానికి వాహనాలు బయలుదేరాయో, ఇప్పటివరకు మొత్తం ఎన్ని లారీలు వెళ్లాయో, ట్రక్ షీట్లో నమోదు చేసిన వివరాలు సరిపోలేలా చూడాలని తెలిపారు. కేంద్రాల్లో ప్రస్తుతం ఎన్ని కల్లాల్లో ధాన్యం నిల్వలో ఉందో, ఎన్ని వాహనాల ఎంట్రీలు నమోదయ్యాయో కూడా నిరంతరం నవీకరణ చేయాలని ఆదేశించారు. ధాన్యం తేమ (వీశీఖబీవ) శాతాన్ని టోకెన్ వారీగా నమోదు చేసి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి వ్యత్యాసాలు లేకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ గూగుల్ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు, మెదక్ రమాదేవి, తూప్రాన్ జై చంద్రారెడ్డి, నర్సాపూర్ రామకృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారులు నిత్యానంద్, జగదీష్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు,తదితరులు పాల్గొన్నారు

# ములుగు జిల్లా కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ చైర్మన్‌గా డా. ఆనందపు రవిబాబు నియామకం



**ములుగు జిల్లా మే27(మీడియా టుడే)**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) డాక్టర్స్ సెల్ మెడికల్ & హెల్త్ వింగ్ ములుగు జిల్లా ఛైర్మన్‌గా ప్రముఖ వైద్యులు డా. ఆనందపు రవిబాబు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర చైర్మన్ డా. ఎం. రాజీవ్ అధికారిక నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పేద ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తూ, ప్రజాసేవలో ముందుండే డా. రవిబాబుకు ఈ కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల జిల్లా కాంగ్రెస్ శ్రేణులు, వైద్య వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని ఈ నియామకం ద్వారా స్పష్టమైందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ములుగు జిల్లాలోని గిరిజన, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా, ఆసుపత్రుల కొరత తీరేలా డా. రవిబాబు నాయకత్వంలో డాక్టర్స్ సెల్ బలంగా కృషి చేస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. నియామక పత్రం అందుకున్న డా. ఆనందపు రవిబాబుకు జిల్లా కాంగ్రెస్ నాయకులు, యువజన విభాగం, సామాజిక వేత్తలు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

మీడియా టుడే

గురువారం,మే 28, 2026

# బుర్రకాయలగూడెం వద్ద కొనుగోలు కేంద్రంల్లో నిలిచిపోయిన కాంటాలు అయోమయంలో రైతులు లారీలు రాక పోవడంతో కాంటాలు నిలిపివేశం "

**- ఓ పక్క గాలి అకాల వర్షం వచ్చే ప్రమాద సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ చెబుతున్న వరి ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆందోళనలో రైతులు"**

**- ప్రభుత్వం అధికారులు త్వరితగతిన కొనుగోలు జరిపి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని అధికారులు చెబుతున్న పట్టించుకునే వారే కరువైనారు"**

**- ఆరుకాలం పండించిన వరి ధాన్యాన్ని తక్షణమే కొని ప్రభుత్వం రైతన్నను ఆదుకోవాలి"**


**- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే27:** జిల్లాలోని గణపురం మండలం బుర్రకాయల గూడెం లో వరి ధాన్యం కొనుగోలు నిలిపివేసిన సంబంధిత అధికారులు రెవెన్యూ అధికారులు చూచి చూడని విధంగా వ్యవహరిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపురం మండలంలోని బుర్ర కాయల గూడెం లోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. గత కొద్ది రోజులుగా నిలిచిపోయిన వరి ధాన్యం వల్ల రైతన్నలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఒకవేళ అనుకోకుండా అకాల వర్షాలు కురిస్తే రైతన్న నోట్లో మట్టి కొట్టినట్టు అవుద్దని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఏమవుతుందో అని రైతులు ఆందోళనలకు గురి అవుతున్నారని అన్నారు.వరి ధాన్యంమిల్లులకువెళ్ళ కపోవడం, కాంటాలు నిలిపివేయడం వల్ల రైతన్నలు వరి ధాన్యం కేంద్రాల లోనే వరి ధాన్యాన్ని ఉంచి రోదిస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్ల కొనుగోలు విషయంలో జాప్యం చేస్తున్న అధికారులను మిల్లర్లపైన తక్షణ చర్యలు తీసుకొని వర్షాలు కొట్టక ముందే వరి ధాన్యాన్ని మిల్లులకు చేరే వేసే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని మిల్లులలోకి చేరిన తర్వాత అధికారులు మిల్లర్ల బాధ్యత తీసుకోవాలని వరి ధాన్యం తడిస్తే మళ్ళీ రైతన్నలు తీవ్ర ఇబ్బందులకు గురవలసి వస్తుందని తక్షణమే వరి ధాన్యాన్ని కొని రైతన్నను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎంఎల్ లిబరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతన్నలకు కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళన పూనుకుం టామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు ఆత్మకూరు శ్రీకాంత్ నాయకులు బుర్ర స్వాతిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగకు పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు

**జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్ మీడియా టుడే మే 27** పవిత్ర బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగ సందర్భంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా జిల్లాలోని ముస్లిం సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ శాంతి సామరస్యాలతో, సోదరభావంతో పండుగను ఆనందో త్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు.పండుగ రోజున ప్రార్థనలు సజావుగా నిర్వహించేందుకు జిల్లాలోని ఈద్గాలు, మసీదుల వద్ద తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసు అధికారులకు సహకరించాలని సూచించారు.అలాగే జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఎస్పీ, పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. జిల్లా ప్రజలందరికీ మరోసారి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఢిల్లీ వేదికగా తెలంగాణ కాంగ్రెస్ దళిత విభాగానికి చారిత్రాత్మక గుర్తింపు

**- రాహుల్ గాంధీ సమక్షంలో నియామక పత్రాల పంపిణీ**

**- కవంపల్లి సత్యనారాయణకు ఏఐసీసీ పూర్తి మద్దతు**



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ దళిత విభాగం అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఢిల్లీలో దళిత విభాగ నాయకులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చినట్లు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి హెచ్ ఆర్ మోహన్ తెలిపారు తెలంగాణకు చెందిన జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ స్థాయి దళిత విభాగ నాయకులకు జాతీయ దళిత విభాగం అధ్యక్షుడు రాజేంద్రపాల్ గౌతమ్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం రాహుల్ గాంధీ సమక్షంలో నిర్వహించడం రాష్ట్ర దళిత విభాగ నాయకుల్లో ఉత్సాహాన్ని నింపిందన్నారు.దళిత నాయకత్వానికి గౌరవం, గుర్తింపు తీసుకొచ్చే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. రాష్ట్రంలో దళిత విభాగ బలోపేతానికి కవంపల్లి సత్యనారాయణ చేపడుతున్న కార్యక్రమాలకు ఏఐసీసీ పూర్తి మద్దతు ఉంటుందని రాజేంద్రప్రసాద్ గౌతమ్ స్పష్టం చేసినట్లు వెల్లడించారు.పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిపారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వారిపై అవసరమైతే సస్పెన్షన్ చర్యలు కూడా ఉంటాయని పేర్కొన్నట్లు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి హెచ్ ఆర్ మోహన్ వెల్లడించారు.

# ఖమ్మం 8వ డివిజన్‌లో కోట్ల విలువైన ప్రభుత్వ భూమిపై కబ్జా యత్నం

**-అధికార పార్టీ నేతల భూ బాగోతాన్ని బట్టబయలు చేసిన బీఆర్ఎస్.**

**-బీఆర్ఎస్ పోరాటంతో ప్రభుత్వ ఆధీనంలోకి స్థలం.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి** ఖమ్మం కార్పొరేషన్ 8వ డివిజన్‌లో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు సాగించిన భూ బాగోతం తాజాగా వెలుగులోకి వచ్చింది. అధికార దర్పంతో ప్రభుత్వ భూమిని సొంత ఆస్తిలా భావిస్తూ కొందరు కాంగ్రెస్ నాయకులు వ్యవహరించిన తీరు స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.స్థానిక సమాచారం ప్రకారం, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ నాయకుడు "నేనే తహసీల్దార్... నేనే ఆర్డీవో... నేనే మంత్రి..." అన్నట్టుగా అధికార అహంకారంతో వ్యవహరిస్తూ జేసీబీలు పెట్టించి ప్రభుత్వ స్థలాన్ని లెవెలింగ్ చేశాడు. అనంతరం ఆ భూమిని ప్లాట్లుగా మార్చి విక్రయించేందుకు ప్రయత్నాలు కూడా చేశాడు.ఇదంతా గమనించిన స్థానిక బీఆర్ఎస్ నాయకులు వెంటనే రంగంలోకి దిగి ఈ భారీ భూ కబ్జా యత్నాన్ని బట్టబయలు చేశారు. ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా అడ్డుకునేందుకు పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టారు. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా వేదికల ద్వారా పూర్తి ఆధారాలతో ఈ భూ దందాను ప్రజల ముందుకు తీసుకువచ్చారు.బీఆర్ఎస్ పార్టీ నిరంతర పోరాటం, ప్రజా ఒత్తిడి కారణంగా ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు స్పందించారు. సంబంధిత భూమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేస్తూ అక్కడ అధికారిక బోర్డు ఏర్పాటు చేసి స్థలాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రజా ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ఉన్నవారే భూ కబ్జాలకు పాల్పడటం దురదృష్టకరమని స్థానికులు మండిపడుతున్నారు. అధికార మదంతో ప్రభుత్వ భూములను దోచుకునే ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ అడ్డుకుని ప్రజా సంపదను రక్షించిందని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు."ప్రభుత్వ భూములను కబ్జా చేసి కోట్లకు అమ్ముకునే రాజకీయ దందాలకు బీఆర్ఎస్ అడ్డుకట్ట వేస్తుంది... ప్రజా ఆస్తుల పరిరక్షణలో రాజీ ఉండదు" అని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేస్తున్నారు.

# చల్లని మజ్జిగ పంపిణీ

**మీడియా టుడే గరిడేపల్లి మే 27:** అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి మరియుగడ్డిపల్లి , స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంగణంలోమజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఇట్టి కార్యక్రమానికి అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర సభ్యులు చిన్నపల్లి శ్రీను గురు స్వామి, డాక్టర్ రామినేని వీరయ్య గురుస్వామి, మరియు బ్యాంక్ మేనేజర్ కురుమల హరిప్రసాద్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది . ఇట్టి కార్యక్రమంలోఅఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి గరిడేపల్లి మండల అధ్యక్షుడు నరేష్ గురు స్వామి, జొన్నలగడ్డ సైదులు గురుస్వామి మరియు గ్రామ భక్తులు స్వాముల ఆధ్వర్యంలో 400 మందికి మజ్జిగ పంపిణీ



కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇట్టి మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి దాతలు బచ్చు వెంకటేశ్వర్లు నిర్మాణ కమిటీ గుడి చైర్మన్ మరియు బచ్చు రామ్మోహన్ తండ్రి బచ్చు కోటయ్య గార్లు.

# కళ్లముందే తడిసిపోయిన వేల బస్తాల వడ్లు

## ట్రాక్టర్లతో తరలివచ్చి భారీ ధర్నా



**మెదక్ జిల్లా మీడియా టుడే మే 27** రాత్రి కురిసిన అకాల వర్షానికి తూకం వేసిపెట్టిన వేల బస్తాల ధాన్యాన్ని.. కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన ధాన్యాన్ని తరలించాలని డిమాండ్ చేస్తూ మెదక్ జిల్లా హవేలీ గణపూర్ మండలం సర్ధన గ్రామానికి చెందిన రైతులు ట్రాక్టర్లో తరలివచ్చి మెదక్ కలెక్టరేట్ లో ఆందోళన చేపట్టారు. .రైతుల సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేశారు..తడిసిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేశారు..లారీలు, గన్ని సమస్య ను అదిగమించి ధాన్యం వెంటనే కొనుగోలని కోరారు.సర్ధన కొనుగోలు కేంద్రం లో 20 శాతం మాత్రం తూకం జరిగింది..మిగిలిన 80 శాతం ధాన్యన్ని అలాగే ఉందని రైతులు అగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న అదనపు కలెక్టర్ నాగేష్ రైతుల వద్దకు వచ్చి లారీలు పంపించి ధాన్యాన్ని త్వరితగతిన తూకం వేస్తామని చెప్పడంతో రైతులు ధర్నా విరమించారు.. తడిసిన ధాన్యాన్ని కూడా కొంటామని రైతులు ఎవరు ఆందోళన చెందొద్దని అదనపు కలెక్టర్ నగేష్ రైతులకు సూచించారు.

# ఉప్పు లింగాపూర్ వద్ద రైతుల ఉద్రిక్త ఆందోళనరహదారిపై ధాన్యం బస్తాలు దహనం

## గ్యాస్ పొయ్యితో రోడ్డుపైనే నిరసన దీక్ష



మెదక్ జిల్లా, వెల్దుర్తి మం డలం హుప్లిం గా పూర్ గ్రామంలోని ధా న్యం కొనుగోలులో జాప్య ంపై మండిపడ్డ రైతులు బుధవారం మెదక్-వెల్దుర్తి ప్రధాన రహదారిని దిగ్బంధిం చారు. కొనుగోలు కేంద్రాల్లో నెల రోజులుగా నరకం చూస్తున్నామని, అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహంతో ధాన్యం బస్తాలను రోడ్డుపై దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.అప్పులు చేసి పండించిన పంట కళ్లాల్లోనే మొలకెత్తుతోంది. లారీలులేవు,హమాలీలు లేరుగన్నీ బ్యాగులు ఇవ్వడం లేదు. అధికారులను అడిగితే రేపు అంటూ దాటవేస్తున్నారు అంటూ రైతులు ఆవేదనచెందారు .అధికారులు వచ్చి ధాన్యం కొనుగోలు చేసే వరకు తాము ఇక్కడి నుంచి కదిలేది లేదని తేల్చిచెప్పారు.రోడ్డుపైనే గ్యాస్ పొయ్యి ఏర్పాటు చేసుకుని వంట చేస్తూ నిరసన దీక్షకు దిగారు.జిల్లా కలెక్టర్ రావాలి హామీ ఇవ్వాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆందోళనను అదుపు చేసేందుకు వచ్చిన పోలీసులను సైతం రైతులు అక్కడి నుంచి వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. రైతుల ఆందోళనతో ప్రధాన రహదారిపై రెండు వైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.తడిసిన ధాన్యంతో సహా రైతుల వద్ద ఉన్న మొత్తం వరిని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని రైతు సంఘాల నాయకులు హెచ్చరించారు.

# చనిపోయిన స్నేహితుడు కుటుంబానికి చేయూతగా ఆర్థిక సాయం అందించిన స్నేహితులు



**నేరేడుచర్ల :-మే 27(మీడియా టుడే )** పత్తెపురం గ్రామస్తుడు అయిన పిలుట్ల ప్రభాకర్ గారు, గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం పాలై చనిపోవడం జరిగింది చిన్నప్పటి నుండి ఆయనతో మాకున్న స్నేహం, అనుబంధం మరచి పోలేనిది. ఈ రోజు ఆయన పెద్ద కర్మ సందర్భంగా ఆయన స్నేహితులమైన మేము అంబేద్కర్ సీనియర్ క్రికెట్ టీం తరుపున మచ్చ గోపాల్,మచ్చ ప్రసాద్, ఒగ్గ వీరబాబు, మచ్చ కరుణాకర్, రెడపంగ గురునాధం,చిత్రం లక్ష్మణ్,దంతె సాయికుమార్,మచ్చ వెంకన్న (చిన్న), మచ్చ ప్రవీణ్ (కానిస్టేబుల్ ), ఒగ్గ విజయ్ కుమార్ (కానిస్టేబుల్ ), ఒట్టేపు జీవన్, మచ్చ ఏడుకొండలు, కలకోట్ల రమేష్, అందరం కలిసి ఆయన కుటుంబానికి ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ రోజు ఆయన కుటుంబానికి మా వంతుగా సాధ్యమైనంత ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఆపదలో ఉన్న మా స్నేహితుని కుటుంబానికి మేము కొంత ఆర్థికంగా సహాయం చేసి స్నేహ హస్తం అందించడం మాకు ఆనందదాయకం.

**జోహార్ పిల్లుట్ల ప్రభాకర్,జోహార్ జోహార్...**

అతను అనారోగ్యం తో హాస్పిటల్ లో ఉన్నప్పుడు కూడా మన గ్రామస్థుల సహాయం తో సుమారు 50 వేల రూపాయల సహాయం అందించినాము.

స్నేహితునికి అండగా నిలవడం మా కెంతో గర్వకారణం. స్నేహానికన్న మిన్న లోకాన లేదురా అంటూ స్నేహితులు తమ బాధను వ్యక్తపరుస్తూ కుటుంబానికి ఆసరాగా నిలిచారు

# నూతన డీజీపీని కలిసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రతినిధులు

**- పోలీస్ స్టేషన్లలో ఆర్టీఐ చట్టం సమర్థ అమలుకు విజ్ఞప్తి**



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా బాధ్యతలు స్వీకరించిన సి.వి ఆనంద్ ను సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు.కమిటీ జాతీయ చైర్మన్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు.పోలీస్ శాఖలో ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమాచార హక్కు దరఖాస్తుల పరిష్కారంలో ఎదురవుతున్న సమస్యలు, పోలీస్ స్టేషన్లలో అవగాహన పెంపు అంశాలపై కూడా చర్చించారు.డీజీపీ సి.వి ఆనంద్ కమిటీ ప్రతినిధుల సూచనలను సానుకూలంగా స్వీకరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో మల్లం వెంకటేశం, తోట శ్రీనివాస్, ప్రకాష్ పటేల్, అజయ్ కుమార్, అరవింద స్వామి, బోగం విష్ణు, గుడ్డేటి ప్రవీణ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు సభ్యునిగా మోతే శోభన్ రెడ్డి

**- ఉప్పల్ నియోజకవర్గ ఉద్యమకారుల శుభాకాంక్షలు..**

**- ఉద్యమ యోధులకు ప్రభుత్వ గుర్తింపు పెంచాలని విజ్ఞప్తి**

**ఉప్పల్, మే 27 (మీడియా టుడే ప్రతినిధి):**



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు సభ్యునిగా మోతే శోభన్ రెడ్డి నియామకం కావడంతో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వీరోచిత పోరాటం చేసిన నికార్సైన తెలంగాణ ఉద్యమకారుడికి ఈ బాధ్యతలు రావడం హర్షణీయమని పేర్కొన్నారు. తెలంగాణ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని ఉద్యమ స్ఫూర్తిని నిలబెట్టిన నాయకుడికి ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన కీలక బాధ్యతలు అప్పగించడం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తమ జీవితాలను అంకితం చేసి, సర్వం కోల్పోయిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి వారికి సరైన గౌరవం, గుర్తింపు, సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యమ యోధుల కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం మరింత ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు టేకులపల్లి రామచందర్, కొరపాక అంజి మాదిగ, బొడ్డు శివ, అద్వై, గజ్వేల్లి శ్రీనివాస్, నడిగంటి బాలరాజ్, పాకాల రవి, దత్రపు దేవకుమార్, ఏళ్ల సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దారును ముట్టడించిన రైతులు

**సమస్యకు పరిష్కారం తెలిపిన తహసిల్దార్**



**మెదక్ జిల్లా మీడియా టుడే మే 27**

ధాన్యం తూకం వేసి రవాణా కోసం సిద్ధంగా ఉంచిన లారీలు రాకపోవడంతో తడిసిన ధాన్యం. ఆవేశంతో రైతులు కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అనుకున్న విషయాన్ని తెలుసుకున్న మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు తిమ్మానగర్ గ్రామానికి వెళ్లి అక్కడ సమస్యలను గురించి అడిగి అడుగుతున్న సమయంలో రైతులు ఒక్కసారిగా తహసిల్దారును ముట్టడించారు తమకు వెంటనే పరిష్కారం చూపాలిసిందిగా లేకపోతే తహసిల్దారులు ఇక్కడి నుంచి పంపే ప్రసక్తి లేదని భీష్మించుకున్న రైతులు. తాసిల్దార్ వెంటనే పై అధికారులకు ఫోన్ ద్వారా ఆ గ్రామంలో ఉన్నటువంటి సమస్యను తెలియజేయగా ఆ చిన్న గ్రామానికి సుమారు 20 నుండి 30 లారీల వరకు ఇంకా రావాల్సి ఉందని పై అధికారులకు తెలుపగా వెంటనే అధికారులు నమోత్రంగా ఒక లారీని పంపించారు. మిగతా లారీలు ఎప్పుడు వస్తాయని రైతులు గట్టిగా ప్రశ్నించగా వాటిని కూడా త్వరలో పంపించి ధాన్యాన్ని తరలిస్తామని తహసీల్దార్ లక్ష్మణ్ బాబు రైతులకు వివరించారు. ఇప్పటివరకు వెళ్లిన ధాన్యం మొత్తం ఎవరైతే డబ్బులు ఖర్చు పెట్టుకొని రాజకీయ పలుకుబడి ఉన్నటువంటి రైతుల ధాన్యం మాత్రమే వెళ్లిందని రైతులు ఆరోపించారు. తాసిల్దార్ కూడా ఈ విషయంపై పై అధికారులకు తెలియజేస్తానని చెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు.

# శ్రీనగర్ కాలనీ అభివృద్ధికి కాలనీవాసుల వినతి

**- ఓపెన్ జిమ్, సిమెంట్ రోడ్ల ఏర్పాటుకు**

**హామీ ఇచ్చిన బీఆర్ఎస్ నేత సాయిజెన్ శేఖర్**



**ఉప్పల్, మే 27 (మీడియా టుడే ప్రతినిధి):**

నాచారం డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ కు వినతి పత్రం అందజేశారు. కాలనీలో రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కొత్త సిమెంట్ రోడ్లు నిర్మించాలని కోరారు. స్థానిక సమస్యలను కాలనీవాసులు వివరించగా సాయిజెన్ శేఖర్ స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. త్వరలోనే పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడంతో పాటు కాలనీలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, శ్రీనివాస్, బాలకృష్ణ, భూషణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే విద్యా సంవత్సరానికి గురుకులాలు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలి

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క - గురుకుల పాఠశాలల్లో ప్రతి సీటు భర్తీ కావాలి.నిర్లక్ష్యానికి తావులేదు**

**-సీట్లు భర్తీ కాని పాఠశాలలపై ప్రత్యేక అధ్యయనం చేసి సమస్యలు పరిష్కరించాలి.**

**ప్రతి రెసిడెన్షియల్ స్కూల్‌కు జిల్లా అధికారిని ఇన్‌చార్జిగా నియమించాలి.**

**-వైద్యులు ప్రతి నెల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలి.**

**-పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు విద్యార్థులకు సకాలంలో అందించాలి.**

**-గురుకుల స్వంత భవనాల్లో సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలి.**

**-గురుకుల, సంక్షేమ వసతి విద్యాసంస్థలపై సమీక్షించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

రాబోయే విద్యా సంవత్సరానికి గురుకులాలు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టరేట్ లో బుధవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టీ విక్రమార్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సంబంధిత అధికారులతో కలిసి గురుకుల, సంక్షేమ వసతి విద్యాసంస్థలపై సమీక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సంవత్సరం గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సీట్లు పూర్తిగా భర్తీ కాని రెసిడెన్షియల్ పాఠశాలలపై ప్రత్యేకంగా అధ్యయనం చేసి కారణాలు గుర్తించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని వసతి విద్యా సంస్థలు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని తెలిపారు. వేసవి కాలంలోనే అవసరమైన మరమ్మతులు, మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ ఛార్జీలు, మెనూ వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. ప్రతి గురుకుల విద్యాసంస్థకు ఒక జిల్లా అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారు ప్రతి నెల పాఠశాలలను సందర్శించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జిల్లా అధికారులు రెగ్యులర్‌గా పాఠశాలలను సందర్శించి తనిఖీ నివేదికలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. వైద్యులు కూడా ప్రతి నెల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలని తెలిపారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాల పరిస్థితిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన మరమ్మతులు నిరంతరం చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో ఎన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయో, యంగ్ ఇండియా పాఠశాలలు పూర్తయ్యాక ఎన్ని తరలించవచ్చో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రాంతీయ సమన్వయకర్తలు వచ్చే 12 రోజుల్లో అన్ని పాఠశాలలను చెక్‌లిస్ట్ ప్రకారం పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరానికి పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు విద్యార్థులకు సకాలంలో అందించడాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, భారీగా నిధులు వెచ్చిస్తున్న నేపథ్యంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. సిబ్బంది జీతాలు, డైట్ ఛార్జీలు, అద్దెల చెల్లింపులు ప్రభుత్వం క్రమం తప్పకుండా చెల్లిస్తున్నదని తెలిపారు. మరమ్మతుల నిధులు కూడా విడుదల చేస్తున్న నేపథ్యంలో పనులు క్షేత్రస్థాయిలో వేగంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పనుల బిల్లులు అధికంగా క్లియర్ చేసినట్లు తెలిపారు. విద్యాశాఖ పనుల బిల్లుల చెల్లింపులకు డీఎంఎఫ్‌టీ నిధులను కూడా వినియోగిస్తామని చెప్పారు. విద్యా సంస్థ లకు ఉచిత విద్యుత్ అందుతున్న నేపథ్యంలో స్వంత భవనాల్లో నడుస్తున్న గురుకులాల్లో సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటు కోసం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గురుకులాల ప్రాంతీయ సమన్వయకర్తలు, ఎస్ఈ, ఎన్పిడిసిఎల్ శ్రీనివాస్, విద్యా శాఖ సంబంధిత అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 40 రోజులు ఎమ్మార్పీఎస్ గో టు విలేజ్ కార్యక్రమం

**మీడియా టుడే గరిడెపల్లి మే 27:**

ఎస్సీ వర్గీకరణ ప్రధాత, ఆరోగ్యశ్రీ, పెన్షన్ల అమలుకై ముఖ్య పాత్ర పోషించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు 40 రోజుల గో,టు విలేజ్ కార్యక్రమం నిర్వహించాలని గరిడేపల్లి మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలపడం జరిగింది. ముఖ్యంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాలు పోరాడి సాధించిన ఎస్సీ వర్గీకరణ సాధన సత్ఫలితం కావాలంటే, అన్నిటికంటే ముఖ్యమైనది చదువు ఒకటే ముఖ్య భూమిక పోషిస్తుందని, కావున ప్రతి ఒక్కరు కూడా చదువుకునే ఆయుధంగా మలుచుకోవాలని, చదువుని మధ్యలో ఆపేసిన విద్యార్థులు ఎవరైనా ఉంటే వారిని తక్షణమే పాఠశాలలో ప్రతి ఒక్కరిని చేర్పించాలని, విద్య యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పాలని, సబ్బండా వర్గాలు అభివృద్ధి చెందాలంటే, విద్య,ఉద్యోగ రాజకీయంగా ఎదగాలని పోరాడి సాధించిన ఎస్సీ వర్గీకరణ ఫలాలను ప్రతి ఒక్కరు అందుకోవాలని, అప్పుడే మాదిగ అమరుల ఆశయాలు సాధించిన వారు అవుతారని, తద్వారా దేశం కూడా అభివృద్ధి చెందుతుందని తెలపడం జరిగింది. అందుకే ఈ 40 రోజులకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలపడం జరిగింది. ముఖ్య కార్యకర్తల సమావేశంలో గరిడేపల్లి మండల ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి బరిగల సతీష్, ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి, కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న, నకిరేకంటి రవి,ఆలంపల్లి శేఖర్, ఎంఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షులు కొత్తపల్లి పవన్, పిట్ట వెంకటేష్,మాచర్ల కనకయ్య, మచ్చ వేణు, మచ్చ ఆదాం,మొదలైన వారు పాల్గొన్నారు.



# కళ్యాణపురి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలి

**- వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**




**ఉప్పల్, మే 27 (మీడియా టుడే ప్రతినిధి):**

చిల్కానగర్ డివిజన్ పరిధిలోని కళ్యాణపురి కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కళ్యాణపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించిన అనంతరం కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం అవసరాన్ని వివరించారు. స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా త్వరితగతిన నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పందిస్తూ చిల్కానగర్ డివిజన్‌లో ఇప్పటికే 80 శాతం అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. మిగిలిన పనుల్లో కమ్యూనిటీ హాల్స్, సీవరేజ్ పైప్‌లైన్ల నిర్మాణం వంటి పనులు ఉన్నాయని పేర్కొన్నారు. కళ్యాణపురి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల విజ్ఞప్తిని పరిశీలించి, వీలైనంత త్వరగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళ్యాణపురి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శివరామరాజు, జనరల్ సెక్రటరీ వికాస్, గణేషన్, ఏఎస్ఎన్ మూర్తి, ప్రకాష్ రావు, అశ్వద్ధామ, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్ర చట్టాన్ని అమలు చేయాలి

**పిడిఎస్యు డిమాండ్**

**ఆర్మూర్ మే27 (మీడియా టుడే )**



ఆర్మూర్ పట్టణంలోని ప్రగతిశీల ప్రజాస్వామ్ విద్యార్థి సంఘం పిడిఎస్యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని ఆధ్వర్యంలో ఆర్మూర్ బస్టాండ్ ప్రాంతంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు ఆర్మూర్ అధ్యక్షుడు నిఖిల్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ప్రతి సంవత్సరం దాదాపు 20 నుంచి 30 శాతం వరకు ఫీజులను పెంచి పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ముక్కు పిండి ఫీజులను వసూలు చేస్తున్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో పేద మధ్య తరగతి విద్యార్థులే చదువుకుంటున్నారు పేద మధ్య తరగతి విద్యార్థులకు 25శాతం ఉచిత చదువుకునే ఆకాశం ఉన్న అయినప్పటికీ ప్రైవేట్ యజమాన్యులు దాని పక్కకు పెట్టీ ఫీజు వసూలు చేస్తున్నారు అని ఆయన మండిపడ్డారు. ప్రవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు అబద్ధపూ ప్రచారాన్ని నిర్వహిస్తూ విద్యార్థులను ముందుగా అడ్మిషన్ చేయించుకొని తర్వాతకి ముక్కు పిండి మరి ఫీజులను వసూలు చేసుకునే పరిస్థితి కొనసాగుతుంది అని అన్నారు. ఒక పక్క విద్య రంగాన్ని బలోపేతం చేస్తానన్ని ఎన్నికల సందర్భంగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి విద్య రంగాన్ని పూర్తిగా గాలికి వదిలేయడంతో ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య పడిపోయే స్థితికి చేరుకుందని ఆయన అన్నారు .ఒకపక్క ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడుకోవడం కోసం చర్యలు తీసుకోకపోవడమే కాకుండా ప్రవేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా పర్మిషన్లు ఇచ్చి వారికి సూత్రధారులుగా నిలిచే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడమే సిగ్గుచేటు అని అన్నారు. పర్మిషన్ లేకుండా కొనసాగుతున్న ప్రవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అలాగే వారికి ప్రత్యేకంగా ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడం కోసం తగిన చర్యలు ప్రభుత్వమే తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో విద్యార్థులను ఐక్యం చేసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్ , ఏరియా ప్రధాన కార్యదర్శి రాజు , కార్యదర్శి సిద్ధార్థ నాయకులు వినోద్ ప్రణయ్ రేవంత్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలి

**- సమాచార శాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్, మే 27 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమాచార మరియు ప్రజాసంబంధాల శాఖ కమిషనర్ ముకుంద్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నగర ప్రాంతాల వరకు పనిచేస్తున్న పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు అందించడం ద్వారా ప్రభుత్వ గుర్తింపు, భద్రత, పలు సౌకర్యాలు లభిస్తాయని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, జర్నలిస్ట్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ బందోబస్త్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**స్పందనలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు**

**పికెట్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలి**

**: అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**




**మెదక్ జిల్లా మీడియా టుడే మే 29**
బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేపట్టిందని జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బందోబస్త్ విధులకు హాజరైన పోలీసు సిబ్బందికి ప్రత్యేక బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సిబ్బంది తమకు కేటాయించిన డ్యూటీ పాయింట్లలో సమయానికి హాజరై అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతిభద్రతలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. డయల్-100 వాహనాలు అత్యవసర ఘటనలకు వేగంగా స్పందించాలని పేర్కొన్నారు. స్పందనలో నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పికెట్ విధుల్లో ఉన్న సిబ్బంది అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో విధుల్లో ఉన్న సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, సమయానికి నీరు తాగుతూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విధి నిర్వహణలో నిష్పక్షపాత ధోరణితో వ్యవహరించాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు సందీప్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రేణుక రెడ్డి, కృష్ణమూర్తి, మహేష్, రామకృష్ణ, శైలేందర్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మొదటి రోజు మహానాడు కార్యక్రమం

**-స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం నగరంలోని సప్తపది ఫంక్షన్ హాల్ లో మహానాడు మొదటి రోజు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. టీడీపీ నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కూరపాటి వెంకటేశ్వర్లు, కాపా కృష్ణమోహన్, కేతినేని హరీష్, వనమా వాసు, కొండబాల కర్ణాకర్, లు ముందుగా టిడిపి కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులర్పించారు, అనంతరం మహానాడు ప్రాంగణం బైపాస్ రోడ్డులో గల సప్తపది ఫంక్షన్ హాల్ కి చేరుకొని పార్టీ జెండా ఆవిష్కరణ చేసి వారికి నివాళులర్పించి వర్చువల్ స్క్రీన్ పై మహానాడు కార్యక్రమం వీక్షించారు, అతిథులకు ఏర్పాటు చేసిన టీ, టిఫిన్, భోజనం, మజ్జిగ ప్యాకెట్లు, సాయంత్రం స్నాక్స్ అందజేసి మహానాడు పండుగను సంతోషంగా తొలి రోజు విజయవంతం చేశారు.

**రేపటి వివరాల సమాచారం**
మహానాడు కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఉదయం 8 గంటలకు జిల్లా కార్యాలయం చేరుకుని అనంతరం కోలాటాల మధ్య పాదయాత్రతో ఎన్టీఆర్ సర్కిల్ లో వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి 9 గంటలకు రెండో రోజు మహానాడు ప్రాంగణం సప్తపది ఫంగ్షన్ హాల్ కి చేరుకుని వర్చువల్ (ఎల్ ఈ డి ) ద్వారా సభ వీక్షించడం జరుగును కావున అభిమానులు నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయానికి హాజరై రెండవ రోజు మహానాడు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వద్దేశీ విజయ్, మందడపు సుధాకర్, వాసిరెడ్డి భాస్కరరావు, మల్లెంపాటి అప్పారావు, శేఖర్ బాబు, గుత్తా సీతయ్య, తాత సుధాకర్, రావుట్ల సత్యనారాయణ, మీగడ రామారావు, రాజరాజేశ్వరి, మేకల సత్యవతి, చలసాని ఝాన్సీ, రాణి, తాడిశెట్టి స్వాతి, మందపల్లి రజిని. నల్లమల శ్రీను, దామా శ్రీను తదితరులు ఉన్నారు.

# నక్కవాగు తీరంలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

**రాజకీయ నాయకుల అండదండలతో మూడు పువ్వులు ఆరు కాయలుగా అక్రమ వ్యాపారం**

**వాల్టా చట్టానికి తూట్లు.. కోట్ల రూపాయలు కొల్లగొడుతున్న కేటుగాళ్లు**



**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో, మే 27..**
హత్నూర మండల పరిధిలోని గుండ్లమాచునూర్ గ్రామ శివారులో నక్కవాగు సమీపంలో జరుగుతున్న అక్రమ ఇసుక, మట్టి తవ్వకాలు రోజురోజుకు పెరుగుతూ స్థానికంగా తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయి. ఇస్మాయిల్ ఖాన్ పేట్, గుండ్ల మచునూర్ పరిధిలో కొందరు వ్యక్తులు రాజకీయ నాయకుల అండదండలతో యథేచ్ఛగా తవ్వకాలు నిర్వహిస్తూ కోట్ల రూపాయల అక్రమ వ్యాపారానికి తెరలేపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి పగలు, రాత్రి తేడా లేకుండా భారీ ఎక్స్‌కవేటర్లు, టిప్పర్ల సహాయంతో నక్కవాగు పరిసర ప్రాంతాల్లో మట్టి, ఇసుకను తవ్వి ఇస్మాయిల్ ఖాన్ పేట్ శివారు ప్రాంతంలో తరలిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. వాల్టా చట్టాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తూ జరుగుతున్న ఈ తవ్వకాలపై అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. కొంతమంది రాజకీయ నాయకుల ప్రోత్సాహంతోనే ఈ ఇసుక మాఫియా మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం సాగిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. భారీ తవ్వకాలతో నక్కవాగు పరిసరాల్లో లోతైన గుంతలు ఏర్పడి భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో వాగు ప్రవాహం మారిపోయి సమీప పంట భూములు దెబ్బతినే పరిస్థితి నెలకొంటుందని చెబుతున్నారు. ఈ వ్యవహారంపై పలుమార్లు రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. వెంటనే అక్రమ తవ్వకాలను నిలిపివేసి ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే గ్రామస్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# రైతు గోస - బిజెపి భరోసా

**రైతన్నల సమస్యలపై బీజేపీ ఆరా "- ధాన్యం కొనుగోళ్లలోలో తీవ్ర జాప్యం "**



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే మే 27**
జిల్లాలోని గణపురం మండలం చెల్పూర్ లో బిజెపి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిషిధర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నియోజకవర్గం ఇంచార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.రైతన్నల సమస్యలపై లిబీజేపీ ఆరా.. రైతాంగానికి అండగా ఉంటామని భరోసా" "రైతు గోస -- బీజేపీ భరోసా" అనే నినాదంతో "రైతు గోస -- బీజేపీ భరోసా" కార్యక్రమానికి చేపట్టారు. ముఖ్య అతిథులుగా బిజెపి ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి,ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ఎమ్మెల్యేలు కాటిపెల్లి వెంకటరమణారెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, రామారావు పటేల్, ఎమ్మెల్సీ అంజి రెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవపురం లక్ష్మి నరసయ్య,ఉపాధ్యక్షులు రాగిడి తిరుపతి రెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి బద్దం మైపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో హాజరైనారు.రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు,మండల స్థాయి నాయకులు,బీజేపీ కార్యకర్తలతో కలిసి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన నాయకులు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగాఅడిగి తెలుసుకున్నారు.రైతులతో ముఖాముఖి మాట్లాడిన నాయకులకు రైతన్నలు తమ గోడునువిన్నవించారు .అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతుండటం ,సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం, వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోవడం,సకాలంలో చెల్లింపులు జరగక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాలను రైతులు నాయకుల దృష్టికితీసుకువచ్చారు .రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్దే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వం సరైన ప్రణాళిక లేకుండా వ్యవహరించడం వల్ల తెలంగాణ వ్యాప్తంగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు తీవ్ర గందరగోళానికి గురయ్యాయని మండిపడ్డారు. కొనుగోలుకేంద్రాల్లో టార్పాలిన్లు,గోదాములు, తాగునీరు,నీడ, సరైనరవాణా సౌకర్యాలు వంటి కనీస వసతులు కూడా లేక రైతులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని తెలిపారు. వర్షాలు పడితే ధాన్యం పూర్తిగా తడిసి రైతులు లక్షల్లో నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా సకాలంలో డబ్బులు చెల్లించక రైతాంగాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత పూర్తిగాలోపించి ందని, రైతులకు న్యాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తీవ్రంగావిమర్శించారు. తెలంగాణ రైతాంగానికి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని,రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు. రైతుల పక్షాన ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేసే వరకు బీజేపీ పోరాటం ఆగదని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తుందని, రైతాంగ హక్కుల కోసం ప్రతి స్థాయిలోపోరాటంకొనసాగిస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు,బీజేపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం పార్టీ చేపట్టిన ఈ కార్యక్రమానికిస్థానిక రైతులు, యువకులు,ప్రజలువిశేషంగా హాజరై మద్దతు తెలిపారు.

# బక్రీద్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి : చైతన్య కిరణ్

**వికారాబాద్ మీడియా టుడే మే 27 :-**




పవిత్ర బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగ సందర్భంగా వికారాబాద్ టీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, యువ చైతన్యం ట్రస్ట్ అధ్యక్షుడు చైతన్య కిరణ్ నియోజకవర్గ ప్రజలకు అలాగే జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, సేవాభావానికి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఖ. ం. రామ రావు నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన గౌరవం, సంక్షేమం అందుతున్నాయని అన్నారు. మత సామరస్యాన్ని కాపాడడంలో, పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో కేటీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కొనియాడారు. యువతకు ప్రోత్సాహం, ప్రజలకు అండగా నిలిచే నాయకుడిగా కేటీఆర్ రాష్ట్ర ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కోరిన ఆయన, సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం, ఐక్యత పెంపొందించడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పేదలకు సహాయం చేయడం, అవసరమైన వారికి అండగా నిలవడం బక్రీద్ పండుగ గొప్ప సందేశమని తెలిపారు. జిల్లా ప్రజలందరూ సుఖసం తోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించిన ఆయన, యువత సమాజ సేవలో ముందుండాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ఉంటేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. చివరగా మరోసారి ముస్లిం సోదర సోదరీమణులకు, నియోజకవర్గ ప్రజలకు మరియు జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కందుకూరి వీరేశలింగం పంతులు వర్ధంతి సందర్భంగా మహనీయుని గృహ సందర్శన

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**




సంఘ సంస్కర్త, తెలుగు జాతి గర్వకారణం, గద్య తిక్కన బిరుదాంకితులు కందుకూరి వీరేశలింగం పంతులు వర్ధంతి సందర్భంగా పలువురు విద్యావేత్తలు ఈరోజు రాజమహేంద్రవరంలోని ఆ మహనీయుని గృహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, వీరేశలింగం పంతులు గారు తెలుగు సమాజంలో స్త్రీ విద్య, వితంతు వివాహాలు, బాల్య వివాహాల నిర్మూలన కోసం చేసిన కృషిని కొనియాడారు. ఆయన స్థాపించిన హితకారిణీ సమాజం, వివేకవర్ధిని పత్రిక, తెలుగు సాహిత్యానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. నవ్యాంధ్రకు ఆధునిక భావాలను పరిచయం చేసిన యుగపురుషుడిగా పంతులు ని అభివర్ణించారు. పంతులు ఆశయాలను, ఆదర్శాలను నేటి యువతకు తెలియజేయడం మనందరి బాధ్యత అని, ఆయన చూపిన సంస్కరణ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం పంతులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారుఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రంథాలయ సంఘం ,డాక్టర్ దుర్గాప్రసాద్, గ్రంథ పాలకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్ నగర్; డాక్టర్ రవికుమార్ చేగొని, ప్రభుత్వ సిటీ కళాశాల, హైదరాబాద్; డాక్టర్ పి. విజయ్ కుమార్, ఎస్.ఆర్.బి.జె.ఎన్.ఆర్ డిగ్రీ కళాశాల, ఖమ్మం; డాక్టర్ యాకూబ్ మాతంగి, ప్రభుత్వ కె.ఆర్.ఆర్ డిగ్రీ కళాశాల, కోదాడ; డాక్టర్ పి. నాగరాజు, కె.ఎన్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మిర్యాలగూడ; డాక్టర్ సిహెచ్. మల్లేశం, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం తదితరులు పాల్గొన్నారు.

# గాలిపల్లి గ్రామ శ్రీ భక్తఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేసిన . సింగిరెడ్డి రమణారెడ్డి

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 27**
ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామం లోని శ్రీ భక్త ఆంజనేయ స్వామి 9 వ వార్షికోత్సవం మంగళవారం రోజు జరిగిన సందర్భంగా బుధవారం ఆంజనేయ స్వామి దేవాలయంలో హరిహర భజన మండలి భక్తులు భజన కార్యక్రమం నిర్వహించారు భజన కార్యక్రమం సందర్భంగా భక్తులకు గ్రామ ప్రజలకు అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి అధ్యక్షులు సింగిరెడ్డి రమణారెడ్డి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తాటికొండ అంజయ్య , కండోజీ గారి రాజిరెడ్డి,కుంభం చంద్రమౌళి, మిట్టపెల్లి బాగ్యవ్వ , కాటపెల్లి విజయ , సూర్యవ్వ ,రాదవ్వ , శ్యామల , సత్యాదేవి , పిల్లి బాలవ్వ , వజ్రవ్వ , పల్లె ఎల్లవ్వ , తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ 62వ వర్ధంతి వేడుకలు



**మిర్యాలగూడ, మే 27 (మీడియా టుడే):**
భారతదేశ తొలి ప్రధానమంత్రి, ఆధునిక భారత శిల్పి, భారతరత్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 62వ వర్ధంతి వేడుకలు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం దేశాన్ని పారిశ్రామికంగా, సాంకేతికంగా అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప విజేత నెహ్రూ అని కొనియాడారు. దేశ పురోభివృద్ధికి అవసరమైన ఐఐటి లు, ఏఐఐఎంఎస్, భారీ ప్రాజెక్టులు, పరిశ్రమల స్థాపనకు ఆయనే పునాది వేశారని గుర్తుచేశారు. భారతదేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్య విలువలు బలంగా నిలబడడానికి నెహ్రూ చేసిన కృషి అనన్యసామాన్యమైనదన్నారు. నేటి తరం నాయకులు, కార్యకర్తలు నెహ్రూ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ నివాళి కార్యక్రమంలో వివిధ విభాగాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## పలుశుభాకార్యాలల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి మీడియా టుడే మే 27:**
జిల్లాలోని,భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు మాజీ కౌన్సిలర్ పిల్లలమర్రి నారాయణ సోదరుడు పిల్లలమర్రి మురళి – పద్మ కుమార్తె చి॥ఆధ్యాత్మిక మరియు పట్టణ వాస్తవ్యులు కోట రఘు – సౌజన్య కుమార్తె చి॥ఆధ్యశ్రీ రెడ్డిఅదే విదంగా టేకుమట్ల గ్రామ (టౌన్) మాజీ అధ్యక్షుడు నిమ్మల స్వామి – సుమలత కుమార్తె చి॥హానిశ్రీ నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్ని చిన్నారులను ఆశీర్వధించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పలు శుభకార్యాలలో పాల్గొన్నారు.

## బెల్లంకొండ వేలాద్రి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**చిలుకూరు :-మే 27(మీడియా టుడే )**
చిలుకూరు మండలం కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెల్లంకొండ వేలాద్రి గారి మాతృమూర్తి నాగమ్మ గారు ఇటీవల అకాల మరణం చెందారు కావున వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ గారు

# రైతుల రాస్తారోకో

**మెదక్ జిల్లా కౌడిపల్లి మీడియా టుడే మే 29**



వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలంటూ రైతుల ధర్నా దీక్ష రాస్తారోకో మెదక్ జిల్లాలో జరిగింది. మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలోని నర్సాపూర్ – మెదక్ 765డి హైవే రోడ్, వెంకటరావుపేట్ గేట్ వద్ద వడ్లు కొనుగోలు చేయాలంటూ ధాన్యాన్ని లారీలను, డీసీఎంలను, ఏర్పాటుచేసి తుకాం వేసిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు తరలించాలంటూ వెంకటరావుపేట్, రైలాపూర్, తునికి, ముట్రాజ్ పల్లి పలు గ్రామాలకు చెందిన రైతులు ధర్నా దీక్ష రాస్తారోకో నిర్వహించినారు కిలోమీటర్ మేరా ఎక్కడికి అక్కడే భారీగా వాహనాలు నిలిచిపోయినాయి.. సంఘటన స్థలానికి చేరుకున్న కౌడిపల్లి పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేస్తూ ఖాళీగా వస్తున్న లారీ,డీసీఎంలను రైతుల కల్లాలకు తరలిస్తున్న కౌడిపల్లి ఎస్సై అమరేందర్ రెడ్డి ,పోలీస్ సిబ్బంది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది పదిహేనురోజుల నుండి అధికారులకు చెప్పిన వినకపోవడం వలన నిన్న రాత్రి కురిసిన వర్షానికి వడ్లు నానడం జరిగిందని ఆరోపించారు.

# ఇటుక బట్టి కార్మికుల దీనస్థితిని చూసి చలించిన జిల్లా న్యాయమూర్తి భరత లక్ష్మి

**స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాలతో కదిలిన జిల్లా అధికార యంత్రాంగం.**



**ఆర్మూర్ మే 27(మీడియా టుడే)**
:నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆర్మూర్,ఆలూరు మండలాలలోని దేగం,మగ్గిడి గ్రామాలలోని ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికులను బంధించి బలవంతంగా పనులు చేయిస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మి,ఆర్మూర్ సీనియర్ న్యాయమూర్తి పి.శ్రీదేవి లేబర్, రెవిన్యూ,పోలీస్ యంత్రాంగం ఆకస్మిక తనిఖీలు చేసి ఇటుక బట్టి కార్మికులకు విముక్తి కల్పించారు.గ్రామాలలో పనిచేస్తున్న ఇటుక బట్టి కార్మికుల దినస్థితిని చూసి జిల్లా న్యాయమూర్తి చలించి ,కార్మికులను ఒక్కొక్కరిగా పిలిచించి వారి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. రోజువారీగా పనిచేయని కార్మికులను రూమ్ లో బంధించి మహిళలను చితక భాదారని న్యాయమూర్తి దృష్టికి కార్మికులు తీసుకోవచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మి మాట్లాడుతూ.. తెల్లవారుజామున ఉదయం 3 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు కార్మికులకు పనిచేయిస్తూ ఇబ్బంది గురి చేస్తున్నట్లు ఫిర్యాదులో ఉందని చెప్పారు.ఇటుక బట్టే కార్మికులకు కనీస వసతులు కల్పించకపోవడం,కనీస వేతనాలు చెల్లించకపోవడం, కార్మికులను శారీరకంగా ఇబ్బందులకు గురి చేయడం, లేబర్ చట్టాలను పాటించకపోవడం కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు.ఇటుక బట్టి క్యాంపు నుండి పారిపోయిన వ్యక్తి హైదరాబాదు లీగల్ సర్వీస్ అథారిటీలో సంప్రదించారన్నారు. లేబర్ రికార్డ్స్ మైంటైన్ చేయకపోవడం, కనీస వసతులు కల్పించకపోవడం పని చేయించడం స్పష్టంగా కనబడిందని చెప్పారు.1000 మంది పైగా ఇటుక బట్టి కార్మికులను రిస్క్యూ చేసి షెల్టర్ కల్పించి రెవెన్యూ డిపార్ట్మెంట్ తో మాట్లాడి , సదుపాయలతో పాటు వారికి రావాల్సిన నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇటుకబట్టి కార్మికులను వారి సొంత గ్రామాలకు తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. లేబర్ చట్టాలకు విరుద్ధంగా నడుపుతున్న ఇటుక బట్టి యజమానులపై చట్టరిత్య చర్యలు తీసుకొని సీజ్ చేయవలసిందిగా ఎమ్మార్వో,సంబంధిత అధికారులకు ఆదేశించారు.

## బక్రీద్ పండుగ త్యాగం, సేవా భావానికి ప్రతీక

**-బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన - మాజీ ఎంపీ నామ**

**-ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి బీఆర్ఎస్ కృషి**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
త్యాగం, సేవా భావానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ పవిత్ర పండుగ సమాజంలో సోదరభావం, ప్రేమ, శాంతి సామరస్యాలను మరింత పెంపొందించాలని తెలిపారు. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని ఆయన



తెలిపారు. పేద ముస్లిం యువతుల వివాహాలకు షాదీ ముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో పాటు, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించిందన్నారు. విదేశీ విద్య పథకం ద్వారా ఉన్నత చదువులకు అవకాశాలు కల్పించడంతో పాటు మసీదులు, ఖబర్‌స్థాన్‌ల అభివృద్ధికి నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సమానత్వంతో జీవించేలా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసిందని నామ తెలిపారు. మత సామరస్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

# ఒకే రోజు రెండు అనాధ శవాలకు అంత్యక్రియలు

**మానవత్వాన్ని చాటిన MDR ఫౌండేషన్ సభ్యులు**

**"చివరి ప్రయాణం కూడా గౌరవప్రదంగానే ఉండాలి" అనే సందేశం**

**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో , మే 27.**
మానవత్వమే మహా మతమని మరోసారి నిరూపించింది వీణ= ఫౌండేషన్. పటాన్ చెరువు మండల పరిధిలో ఒకే రోజు గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తుల మృతదేహాలకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించి సేవా భావాన్ని చాటుకుంది. కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరూ ముందుకు రాకపోయినా.. "వారూ మనుషులే" అనే భావనతో MDR ఫౌండేషన్ సభ్యులు స్పందించి తమ బాధ్యతగా చివరి సంస్కారాలు నిర్వహించారు.ఇస్నాపూర్ ఎక్స్ రోడ్ సమీపంలో ఒకరు, పటాన్ చెరువు పోలీస్ స్టేషన్ పరిధిలో మరో వ్యక్తి మృతి చెందిన ఘటనల్లో, మృతులు సుమారు 50 సంవత్సరాల వయస్సు కలిగి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే వారి కుటుంబ సభ్యులు ఎవరూ గుర్తించకపోవడంతో, MDR ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చి పోలీసుల సహకారంతో అన్ని నిబంధనలు పాటిస్తూ అంత్యక్రియలు నిర్వహించారు.

**"అనాధలు కాదు.. మన కుటుంబ సభ్యులే"**
మృతదేహాలను ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా, తమ కుటుంబ సభ్యులుగా భావించి గౌరవంతో చివరి కార్యక్రమాలు నిర్వహించడం స్థానికులను కదిలించింది. సమాజంలో ఎవరు ఒంటరివారు కారని, అనాధలకు కూడా అండగా నిలబడాలనే సందేశాన్ని MDR ఫౌండేషన్ మరోసారి సమాజానికి చాటిచెప్పింది.ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. "మనిషి బతికున్నప్పుడు



మాత్రమే కాదు, మరణించిన తర్వాత కూడా గౌరవం దక్కాలి. చివరి ప్రయాణం కూడా గౌరవప్రదంగానే ఉండాలి అనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం" అని తెలిపారు.

**స్థానికుల ప్రశంసలు**
ఎవరూ పట్టించుకోని అనాధ మృతదేహాలకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించడం పట్ల స్థానికులు MDRఫౌండేషన్ సేవలను అభినందించారు. మానవత్వం కనుమరుగవుతున్న ఈ కాలంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

**సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం**
అనాధలు, నిరుపేదలు, సహాయం అవసరమైన వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని MDRఫౌండేషన్ సభ్యులు తెలిపారు. సమాజంలో మానవత్వం నిలబెట్టేందుకు తమ వంతు సేవలు కొనసాగిస్తామని చెప్పారు."జన్మించిన ప్రతి మనిషికి గౌరవం ఎంత ముఖ్యమో.. చివరి ప్రయాణం కూడా అంతే గౌరవంగా ఉండాలి" అనే సందేశంతో వీణ= ఫౌండేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమం పలువురిని భావోద్వేగానికి గురిచేసింది.

# మన ఊరు మన భద్రత మన బాధ్యత కార్యక్రమం

**-బస్సాపూర్ గ్రామంలో 18 సీసీ కెమెరాలు ప్రారంభించిన సిపి. సాయి చైతన్య**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 27 :**
బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్సాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం యందు మన ఊరు మన భద్రత మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా 18 సీసీ కెమెరాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషమని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల ద్వారా గ్రామంలో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను సులభంగా గుర్తించి తక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని నేరాల నివారణలో సీసీ కెమెరాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణలో కూడా ఈ కెమెరాలు పోలీసులకు సహాయపడతాయని వివరించారు. ప్రజలు తమ ప్రాంతాల్లో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు సహకరించాలని కమిషనర్ సూచించారు. పోలీస్ శాఖ చేపడుతున్న కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలకు ప్రజలు ముందుకు వచ్చి



భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు వారి భద్రత కోసం సి సి కెమెరాలను పెట్టాలని చెప్పారు. ఇది వారి భాధ్యత గా తీసుకోవాలి. నగల దుకాణాల యజమానులు తప్పనిసరిగా సిసి కెమెరాలు పెట్టుకోవాలని సూచించారు. బస్సాపూర్ గ్రామంలో 18 కెమెరాలు పెట్టి సహకరించిన గ్రామ పంచాయతీ ను సీపీ అభినందించారు. ఈ సందర్భంగా బస్సాపూర్ గ్రామంలో డ్రగ్స్ నివారణ, సైబర్ క్రైమ్ పట్ల అవగాహన, రోడ్డు ప్రమాదాలను నివారణ కోసం అన్నీ రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పంటపొలాలలో ఎవరు కూడా మంటలు పెట్టారాదని, అందుకోసం మల్టీ పోటాషియం మందులు వాడినట్టుయితే భూ సంద్రత బావుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎసిపి. వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ రూరల్ సి.ఐ జాన్ రెడ్డి, బాల్కొండ ఎస్.ఐ శైలందర్, బస్సాపూర్ సర్పంచ్ శ్రీనివాస్, శ్రీరాంపూర్ సర్పంచ్ ఎర్రన్న, గ్రామ అభివృద్ధి సభ్యులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మీడియా టుడే వార్త ద్వారా కుంభి గ్రామానికి విద్యుత్ స్తంభాలు వచ్చాయి

**- మీడియా టుడే పత్రిక ద్వారా మాకు న్యాయం జరిగింది అంటున్న గ్రామ ప్రజలు.**

**భైంసా మే 27 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
కుంభి గ్రామానికి విద్యుత్ స్తంభాలు లేక విద్యుత్ సరఫరా బంద్ అని ఈ నెల 06 రాసిన వార్తకు విద్యుత్ అధికారులు స్పందించారు,కుంభి గ్రామ ప్రజలు కొన్ని కుటుంబాలకు విద్యుత్ స్తంభాలు లేక సర్వీస్ తీగలు చెట్లు కు కట్టి విద్యుత్ తీసుకున్నారు దీంతో తక్కువ వోల్టేజ్ ఇబ్బందులు ఎదుర్కున్నారు విద్యుత్ స్తంభాలు






ఏర్పాటు చేయండి అని గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామ ప్రజలు కలసి విద్యుత్ అధికారులకు ఎన్నో సార్లు విన్నవించినా నిర్లక్షం వహించారని మీడియా టుడే పత్రికకు చెప్పడంతో మీడియా టుడే పత్రిక ఈ నెల06 వార్త రాసి ప్రచారం చేయడంతో విద్యుత్ అధికారులు స్పందించారు. సర్పంచ్ హల్దే విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులు స్తంభాలు ఏర్పాటు చేసి 26 కేవీ గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ స్తంభానికి బిగించారు. ఎన్నో నెలలు నుంచి విద్యుత్ సమస్యతో బాధపడుతున్న సమయంలో మీడియా టుడే పత్రిక ద్వారా మాకు న్యాయం జరిగిందని సర్పంచ్ తో పాటు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.

మీడియా టుడే
గురువారం,మే 28, 2026

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు సమ న్యాయం: నీలం మధు ముదిరాజ్

**మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమితులైన**

**చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత..**

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్..**

**శ్వేతను శాలువాతో సత్కరించి, అభినందించిన కాంగ్రెస్ నేత నీలం మధు**



**ఇస్నాపూర్ / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 27 :** తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా అన్ని వర్గాలకూ సమ న్యాయం చేస్తోందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీరనారి, బహుజన ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ వారసత్వాన్ని గౌరవిస్తూ, ఆమె మనవరాలు చిట్యాల శ్వేతను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా నియమితులైన మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత బుధవారం చిట్కుల్ లోని ఆయన కార్యాలయంలో నీలం మధు ముదిరాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, మిఠాయి తినిపించి నీలం మధు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు, సాయుధ పోరాట యోధులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కొనియాడారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం.. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ కుటుంబానికి సముచిత స్థానం కల్పిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేడు చిట్యాల శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని కొనియాడారు. ఇది బహుజన వర్గాలకు, ముఖ్యంగా రజక సామాజిక వర్గానికి దక్కిన గౌరవంగా అభిప్రాయపడ్డారు.అనంతరం చిట్యాల శ్వేత మాట్లాడుతూతనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు చిట్యాల శ్వేత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనను అభినందించిన నీలం మధు ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ.. చాకలి ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా గతంలో చిట్కుల్ లో ఏర్పాటు చేసిన ఐలమ్మ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు, రాష్ట్రంలో మహిళల భద్రత, హక్కుల పరిరక్షణకు వారి సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.

## సర్ పై సమగ్రంగా విశ్లేషించడానికి బిఎల్‌ఏ- 2 కార్యకర్తలకు దిశానిర్దేశం

**నడిగూడెం, మే 27(మీడియా టుడే):-**



నడిగూడెం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాల యంలో జరిగిన సమావేశంలో బిజెపి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు, బి ఎల్ ఏ -1 కోదాడ అసెంబ్లీ ఇన్చార్జి బొలిశెట్టి కృష్ణయ్య గారు, ముఖ్య అతిథులుగా రావడం జరిగినది. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, ప్రజలతో మరింత సమన్వయం పెంచుకోవడం వంటి అంశాలపై, బూతు స్థాయి కార్యచరణ, పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో బి ఎల్ ఎ-2 కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమైన నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్, మండల ఉపాధ్యక్షులు మూల బిక్షం రెడ్డి, నూక పొంగు గురవయ్య, యువమోర్చా అధ్యక్షులు చినకేసి గోపాలకృష్ణ, కిసాన్ మోర్చా అధ్యక్షులు దుస్సా గోపి, మండల కార్యదర్శి మొగల్గాని వీరన్న గౌడ్, మండల సీనియర్ నాయకులు ముప్పా నరసింహారావు, బీరవెల్లి గోపాల్ రెడ్డి, బూత్ అధ్యక్షులు పోలంపల్లి శ్రీధర్, గుండుజు ఉపేందర్, మహిళా నాయకులు నూక పొంగు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

## బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ పశువుల రవాణాపై తనిఖీలు

**-దూద్ గామ్ చెక్‌పోస్ట్ వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పోలీస్ కమిషనర్**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 27 :**



బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ పశువుల రవాణాను అరికట్టేందుకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, మెండోరా పోలీస్ స్టేషన్ పరిధిలోని దూద్ గామ్ చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన ఇంటర్ డిస్ట్రిక్ బార్డర్ చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో మాట్లాడి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. రాష్ట్ర సరిహద్దుల ద్వారా అక్రమంగా పశువులను తరలించే వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అనుమానాస్పద వాహనాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. వాహనాల తనిఖీల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విధుల్లో అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. రాత్రి వేళల్లో రిఫ్లెక్టివ్ జాకెట్లు ధరించడం, బ్యారికేడ్లు, హెచ్చరిక లైట్లు వినియోగించడం వాహనాలను సురక్షిత ప్రాంతాల్లో నిలిపి తనిఖీలు నిర్వహించడం వంటి భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. చట్ట విరుద్ధంగా పశువుల రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఆర్మూర్ ఎసిపి. వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ రూరల్ సి.ఐ జాన్ రెడ్డి, మెండోరా ఎస్.ఐ సుహాసిని, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పరిపాలనపై అవగాహన అవసరం

**ప్రభుత్వ శాఖలన్నింటిపై పట్టు సాధించాలి - ట్రైనీ కలెక్టర్ల శిక్షణ కార్యక్రమంలో ఎస్పీ, అదనపు కలెక్టర్లు**

**శిక్షణ కలెక్టర్లకు జిల్లా పరిస్థితులపై అవగాహన**



**జోగులంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి మే 27** పరిపాలనపై అవగాహన కలిగేందుకు అన్ని ప్రభుత్వ శాఖలపై శిక్షణ కలెక్టర్లు పట్టు సాధించాల్సిన అవసరం ఉందని ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం శిక్షణ కలెక్టర్లు ఎత్తబోయిన సాయి శివాని(మహబూబ్నగర్), సచిన్ బసవరాజ్ గుత్తూరు(వికారాబాద్), నేలటూరు శ్రీకాంత్ రెడ్డి(నల్లగొండ), పోతరాజు హరిప్రసాద్(కరీంనగర్), పరాసు కుమార్(ఖమ్మం), సురేష్ పామూరి(నిజాంబాద్) జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్లతో కలిసి జిల్లా పరిపాలనపై ట్రైనీ కలెక్టర్లకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా విత్తన పత్తి పంటకు ప్రసిద్ధి చెందిందని, కాబట్టి ఈ ప్రాంతం సీడ్ క్యాపిటల్ ఆఫ్ తెలంగాణగా పేరు పొందిందన్నారు. ప్రస్తుతం జోగులాంబ గద్వాల జిల్లాగా ఆవిర్భావం తర్వాత అనేక రంగాల్లో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. అక్షరాస్యతలో గట్టు మండలం వెనుకబడడంతో ఆ ప్రాంత అభివృద్ధికి జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తోందని వివరించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి ఆయా శాఖలపై వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తూ ప్రజల నమ్మకాన్ని చురగొనాల్సిన బాధ్యత సంబంధిత శాఖల అధికారులపై ఉందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా జిల్లాలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలను గురించి ఎస్పి వివరించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ)మధు మోహన్ మాట్లాడుతూ ట్రైనీ కలెక్టర్లు తమ జిల్లాలోని వివిధ శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై తరచు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ఉండాలన్నారు. జిల్లా పరిస్థితులపై సంపూర్ణంగా అవగాహన కలిగి ఉంటే ఎలాంటి సమస్యలు వచ్చినా సత్వరమే పరిష్కరించడానికి అవకాశం ఉంటుందన్నారు. చట్టాలపై అవగాహన ఉండాలని, ఎలాంటి ఒత్తిడిలు ఎదురైనా సమన్వయంతో ఎదుర్కొంటు జిల్లా పరిపాలన కొనసాగించాలన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేస్తోందని, కేంద్రాల వద్ద కొనుగోలు ప్రక్రియ గురించి వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలందరికీ వర్తింప జేసేందుకు సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందు కెళ్లాలన్నారు. ప్రజలకు కనీస మౌలిక వసతులను వంద శాతం కల్పిస్తూ, ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం ట్రైనీ కలెక్టర్లు జిల్లాలో నేరాల పరిస్థితి, ఇతర అంశాలపై అడగగా జిల్లా అధికారులు వాటి గురించి తెలియజేశారు.ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఆర్డీవో శ్రీనివాసరావు, పలు శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# నవనాథపురం నూతన కార్యవర్గానికి సన్మానం

**-సన్మానించిన అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్**



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 27 :** ఆర్మూర్ పట్టణంలో నవనాథపురం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ లో గల అయ్యప్ప ఫౌండేషన్ కార్యాలయంలో బుధవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుంకరి గంగా మోహన్, కార్యదర్శి మ్యాకల దినేష్ కుమార్, గౌరవ అధ్యక్షులు సాత్ పుతే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు షికారి శ్రీనివాస్, కోశాధికారి తొగర్ల రాజేందర్, సలహాదారులు బారడ్ గణేష్, సభ్యులు గట్ల వినోద్, గోజూరు మహిపాల్ లను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ నవనాథపురం నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గం క్లబ్ లోని జర్నలిస్టుల కోసం పనిచేయాలని కోరారు. జర్నలిస్టులు వాస్తవాలను ప్రతిబింబించేలా సమస్యలను వెలుగులోకి తేవాలన్నారు. దీనివల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. తమ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలకు చేయూతనివ్వాలని కోరారు. నవనాథపురం ప్రెస్ క్లబ్ కు తన సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. రాబోయే రోజులలో అయ్యప్ప ఫౌండేషన్ ద్వారా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు చేపూర్ గణేష్, సభ్యులు అలిశెట్టి నరేష్, ఆర్ఆర్ మోహన్, లింగారెడ్డి, సింగ్, సన్నీ పాల్గొన్నారు.

## సర్ సర్వే పై బిజెపి దిశ నిర్దేశం

**మండల పార్టీ అధ్యక్షులు కుకడపు వెంకటేశ్వర్లు గౌడ్**

**మీడియా టుడే గరిడేపల్లి మే 27:**

ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలో సర్ సర్వేపై బిజెపి కార్యకర్తలకు ది శా నిర్దేశం బి ఎల్ వో టూ గా కార్యకర్తలు పని చేయాలని సూచన మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కుక్కడప్పు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సర్ సర్వేపై ముఖ్యఅతిథిగా విచ్చేసిన సూర్యాపేట జిల్లా కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి దిశానిర్దేశ కార్యక్రమము నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి బూత్ పరిధిలో బిఎల్ఓ2 గా పార్టీ కార్యకర్తను



నియమిస్తున్నట్లు తెలిపారు వీరు బి ఎల్ ఓ 2 లతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు మార్పులు చేర్పులు తొలగింపులపై సర్వే నిర్వహించడం పై బిఎల్ఓ 2 లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల బిక్షమయ్యగౌడ మరియు పోలిశెట్టి అంజయ్య, చిత్తలూరి సోమయ్య, పోకల వెంకటేశ్వర్లు, నర్సింగ్ అంజయ్య జనిగిల శ్రీనివాస్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి కామ్పాటి రాజు మరియు బొమ్మ బాలకృష్ణ కే సుధాకర్ బుడిగ వెంకన్న గుండు బాలకృష్ణ కందుల వెంకటరెడ్డి చామకూరి వెంకటేశ్వర్లు మోదాల లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**ఎంపీడీవో సరోజ**

**మీడియా టుడే గరిడేపల్లి మే 27:**

సంఘాల బలోపేతం ద్వారా మహిళలను ఆర్థికంగా స్వావలంబన దిశగా తీసుకెళ్లడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఎంపీడీవో ఆర్ సరోజ అన్నారు.మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన యాక్షన్ ప్రణాళికలపై మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వీర కుమారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీపీఎం బెనర్జీ మాట్లాడుతూ వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో సంఘాల వెలుపల ఉన్న మహిళలను గుర్తించి స్వయం సహాయక సంఘాల్లో చేర్పించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. అలాగే 15 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలతో ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వృద్ధులు, వికలాంగులను గుర్తించి వారిని కూడా సంఘాల్లో చేర్చి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ లింకేజీ, శ్రీనిధి రుణాలకు అర్హత కలిగిన సంఘాలను గుర్తించి రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తూ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని సూచించారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి బ్యాంకులు, శ్రీనిధి ద్వారా రుణ సదుపాయాలు కల్పించి స్వయం ఉపాధి అవకాశాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో ఏపీఎం అజయ్ నాయక్, సీసీలు సైదులు, సుజాత, మండల సమాఖ్య కోశాధికారి రజియా, కార్యదర్శి గంగమ్మ, ఐసీడీఎస్ సూపర్వైజర్లు రేవతి, ధరణి, మండల సమాఖ్య అకౌంటెంట్ దుర్గ, కంప్యూటర్ ఆపరేటర్ కవిత, 45 సంఘాల అధ్యక్షురాళ్లు, వివోఏలు పాల్గొన్నారు.

## కిశోర బాలికలు సైకిల్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**దున్నా శ్రీనివాస్.**

**నడిగూడెం, మే 27(మీడియా టుడే)-:**

తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కిషోర బాలికలకు నేర్పించే సైకిల్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు సైకిల్ నేర్పించే శిక్షణ కార్యక్రమంను ఎంపీడీవో మల్సూర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు నిర్వహించే మహిళ వారోత్సవాలను పురస్కరించుకొని 15 సంవత్సరాల వయస్సు నుండి 18 సంవత్సరాల వయస్సు వరకు గల కిషోర బాలికలకు సైకిల్ నేర్పించే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మండలానికి మంజూరైన 5 సైకిళ్లతో మండలంలోని కిశోర బాలికలు వేసవి శిక్షణ శిబిరంలో సైకిల్ నేర్చుకునేందుకు ఇచ్చే శిక్షణను మండల వ్యాప్తంగా కిషోర్ బాలికలు ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,ఏపీఎం దుర్గాప్రసాద్,వార్డు సభ్యులు గుండు మహేందర్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,పందిరి వెంకటరెడ్డి,కాసాని శివ కృష్ణ , ఏలుగూరి ఉపేందర్, అకౌంటెంట్ జ్యోతి,సి సి శ్రీనివాస్, మహిళా సమాఖ్య కోశాధికారి రేఖా లత,వివోలు లావణ్య, ఉమారాణి,వివికేలు లాల్ మహమ్మద్, శ్రీనివాస్, వెంకన్న, మహిళా సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# సెన్సెస్ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి డిప్యూటీ కమిషనర్ వసంత



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సర్కిల్ మే 27**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్ పరిధిలోని జవహర్ నగర్ కార్యాలయంలో సెన్సెస్ సర్వే పై డిప్యూటీ కమిషనర్ వసంత బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్వే నిర్వహిస్తున్న సూపర్వైజర్లు, కోఆర్డినేటర్లు, సూపర్వైజరీ ఆఫీసర్లతో ప్రస్తుతం జరుగుతున్న సర్వేపై ఆరా తీశారు. కొన్ని కాలనీలలో సమస్యలు ఉన్నాయని, వాటిని అధిగమిస్తూ వీలైనంత తొందరగా సర్వే పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు. సర్కిల్ పరిధిలోని ప్రజలు సెన్సెస్ ఎన్యూమరేటర్లలకు పూర్తిస్థాయిలో సహకరించి సర్వే విజయవంతంగా పూర్తి అయ్యేలా సహకరించాలని డిప్యూటీ కమిషనర్ కోరారు.

# జిల్లాస్థాయి బ్యాట్మింటన్ పోటీల్లో ఆరే ప్రణవ్ సింహా ఎంపిక

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 27**



నిజామాబాద్ జిల్లా బ్యాట్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26, 27 తేదీల్లో జిల్లా స్థాయి బ్యాట్మింటన్ ఎంపిక పోటీలు మోపాల్ ఫిట్నెస్ క్లబ్ లో నిర్వహించారు. భీంగల్ పట్టణ కేంద్రానికి చెందిన బ్యాట్మింటన్ క్రీడాకారుడు ఆరె ప్రణవ్ సింహా పాల్గొని ప్రతిభ చూపి అండర్-11, అండర్-13 బాలుర విభాగాల్లో పాల్గొని జిల్లా స్థాయిలో ఎంపికయ్యాడని ఆరె ప్రణవ్ సింహా తల్లిదండ్రులు ఆరె లక్షణ ప్రవీణ్ కుమార్ మెదక్ అడిషనల్ డి.ఆర్.డి.ఓ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విన్నర్ గా నిలిచిన ప్రణవ్ సింహాను నిజామాబాద్ జిల్లా బ్యాట్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి వాసు, వి.కిరణ్ కుమార్ అభినందించి రెండు జ్ఞాపికల్ని బహుకరించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మీడియాతో మాట్లాడుతూ మా కుమారుడు జిల్లా స్థాయిలో ఎంపిక కావడం ఆనందంగా ఉందని రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించే విధంగా సంపూర్ణ సహకారం అందించి మరింత ప్రోత్సహిస్తామని అన్నారు. అనంతరం విజయ దంకా మోగించిన ప్రణవ్ సింహాను ఆరె శ్రీధర్ దక్షిణ మధ్య రైల్వే సి.పి.ఆర్.ఓ, ఆరె మోహన్, రేగుల్ల దేవి ప్రసాద్, తీగల రఘు, భీంగల్ పట్టణవాసులు, బ్యాట్మింటన్ క్రీడాకారులు, బంధుమిత్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాట్మింటన్ అసోసియేషన్ కోశాధికారి ఎం. సాయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అర్హులైన ప్రతి పాత్రికేయుడికి అక్రిడిటేషన్ కార్డు మంజూరు చేయాలి

## - ఉప్పల్ ఎమ్ఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 27:**

ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలి అని కోరుతూ, సమాచార మరియు ప్రజాసంబంధాల శాఖ కమిషనర్ ముకుంద్ రెడ్డి ఐఏఎస్ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి నగర ప్రాంతాల వరకు పనిచేస్తున్న పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు అందించడం ద్వారా వారికి ప్రభుత్వ గుర్తింపు, భద్రత, సౌకర్యాలు కల్పించబడతాయని అన్నారు. అర్హులైన ప్రతి పాత్రికేయుడికి అక్రిడిటేషన్ కార్డు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ గారిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు దీ=వా పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , జర్నలిస్ట్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అండగా ఉంటుంది

**రాయికల్-మీడియా టుడే-మే 27:**



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ యువజన మార్కెట్ మక్కల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే పరిశీలించారు. మక్కల కొనుగోలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే మక్కల కొనుగోలు చేస్తుందని...ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని మొత్తం మక్కాలను కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల నాయకులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**భూమిపూజ...**

మండలంలోని రాజనగర్ లో 8లక్షలతో నిర్మిస్తున్న కల్వర్టుకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం అల్లీపూర్ గ్రామంలో బీరయ్య పట్నాలకు హాజరైనారు. ఇదే గ్రామానికి చెందిన ఇంద్రాల ఎలీషా లింగన్న నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యం.. భారీ వర్షానికి తడిసి ముద్దైన వరి ధాన్యం

## బీజేపీ ఆధ్వర్యంలో వెలగొండ ఐకెపి కేంద్రం వద్ద రైతుల ఆందోళన.రైతులకు అండగా ఎల్లేని సుధాకర్ రావు

## -మండల తహాశీల్దార్‌ను నిర్బంధించిన వెలుగొండ రైతులు



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి మే 27**

అకాల వర్షం రైతుల కష్టాన్ని వర్షపు నీటిలో కలిపేసింది. చిన్నంబావి మండలంలోని వెలగొండ గ్రామ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉంచిన వేలాది వరి బస్తాలు భారీ వర్షానికి తడిసి ముద్దవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలులో జాప్యం, లారీల కొరత, అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహించిన రైతులు బుధవారం కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళనకు దిగారు.మంగళవారం అర్థరాత్రి ఒక్కసారిగా మారిన వాతావరణ పరిస్థితులతో భారీ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. రైతులు వడ్లపై పరదాలు కప్పినప్పటికీ కల్లాల్లో నీరు నిల్వ కావడంతో ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. కొంత ధాన్యం మొలకలు కూడా ఎత్తిందని రైతులు వాపోయారు.ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో పాటు తూకం వేసిన బస్తాలను మిల్లులకు తరలించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని రైతులు మండిపడ్డారు. రాత్రి కురిసిన వర్షాలకు వేలాది బస్తాలు తడిసిపోవడంతో ఆగ్రహించిన రైతులు చిన్నంబావి తహాశీల్దార్ శ్రీనివాసులను ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్బంధించి నిరసన తెలిపారు.రైతుల వివరాల ప్రకారం, పంట కోసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు కేవలం 10 శాతం ధాన్యాన్ని మాత్రమే తరలించారని తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలో సుమారు 10 లారీల మేర ధాన్యం నిల్వ ఉండగా, ఇప్పటికే తూకం వేసిన 6 వేల బస్తాలు అక్కడే పేరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. లారీలు రాకపోవడంతో ధాన్యం రైస్ మిల్లులకు చేరక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు.తూకం వేసిన తర్వాత కూడా మిల్లర్లు "తరుగు" పేరుతో ఒక్కో బస్తాకు అదనంగా ఐదు కిలోల ధాన్యం ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నారని రైతులు ఆరోపించారు.ఈ సమస్యలపై బీజేపీ చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కుర్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా మాజీ అధ్యక్షుడు రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య. దారా సింగ్ ఎల్లేని సుధాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు అండగా నిలిచారు.ఈ సందర్భంగా ఎల్లేని సుధాకర్ రావు మాట్లాడుతూ.. "రైతుల గోస తీర్చడానికి దేవుడు దిగి రావాలా?" అంటూ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా విమర్శించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను కొనుగోలు చేయడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ ఏడాది వరి, మొక్కజొన్న పంటలు సమృద్ధిగా పండినా కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయకపోవడం, తూకాల్లో జాప్యం చేయడం వల్ల రైతులు భారీ నష్టాలు చవిచూస్తున్నారని అన్నారు.అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోతున్నా అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు తక్షణమే లారీలు పంపించాలని డిమాండ్ చేశారు."లారీలు ఐకెపి కేంద్రానికి వచ్చే వరకు ఇక్కడి నుంచి వెళ్లేది లేదు. తడిసిన 8 వేల బస్తాలను వెంటనే మిల్లులకు తరలించాలి. ఈరోజే లారీలు పంపకపోతే రేపు రైతులతో కలిసి రోడ్డుపై ధర్నా చేపడతాం" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు ధారాసింగ్, సంపత్ కుమార్, సాయి ప్రణీత్ గౌడ్, డీఎన్ రాము.కురుమయ్య బిజెపి నాయకులు తో పాటు వెలగొండ గ్రామానికి చెందిన సుమారు మూడు వందల మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

## రైతులు అధైర్య పడొద్దు.. పుకార్లు నమ్మొద్దు - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా మీడియా టుడే మే 27

అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులు పూకార్లను నమ్మి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ రైతులకు విజ్ఞప్తి చేశారు.బుధవారం నర్సాపూర్ మండలం తుల్జారంపేట్ గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డిఓ రామకృష్ణ తాసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు.అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశించారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. నిన్న పడిన అకాల వర్షాలకు జిల్లా వ్యాప్తంగా 400 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిందని రిపోర్ట్ ఉందని, వరి ధాన్యం కింది భాగం నడిపోయిందని దాని ఆరబెట్టి తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపించి రైతులకు న్యాయం చేస్తామన్నారు.మధ్యానం సివిల్ సప్లై అధికారులు ఇచ్చిన రిపోర్టు ప్రకారం 250 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లు కు తరలించామన్నారు. మిగతా తడిసిన ధాన్యాన్ని ఈరోజు సాయంత్రం కల్లా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తామన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం



తడిసిన రైతులు అధైర్య పడద్దని ప్రభుత్వ శాఖలన్నీ ధాన్యం కొనుగోలుపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉన్నాయి అన్నారు. రైతులు ఎవరు పుకార్లను నమ్మి మధ్యవర్తులను ఆశ్రయించద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

# నేరాల నియంత్రణ కోసం సమీక్ష సమావేశం

**బక్రీద్ పండుగ నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు**

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి**

**ప్రజలలో రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలి**

**పాత నేరస్థులపై నిఘా పటిష్టము చేయాలి**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై నిర్విరామముగా దాడులు నిర్వహణ , అవసరం అయితే పి.డి యాక్ట్ నమోదు**

**పోలీస్ కమిషనర్ సాయి చైతన్య,**

**నిజామాబాదు మే27 (మీడియా టుడే ప్రతినిధి)**

నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆర్మూర్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పై ఆర్మూర్ రూరల్ సర్కిల్ కార్యాలయంలో నిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సమగ్ర సమీక్ష సమావేశం చేపట్టారు. ఈ సమావేశంలో ఆర్మూర్ డివిజన్ ఏ.సీ.పీ , సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు , ఎస్ హెచ్ ఓ లు , ఎస్సైలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...సమావేశం ప్రారంభంలో రాష్ట్ర డిజిపి సార్ ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని , చెక్ పోస్ట్ ల తనిఖీలు 24/7 తనిఖీలు చేయాలని , వాహనాల తనిఖీలు మరియు చెక్ పోస్ట్ ల వద్ద సిబ్బంది అలసత్వం పనికిరాదని తెలిపారు.ఆర్మూర్ డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హత్య , హత్యాయత్నం , చోరీలు , మహిళలపై నేరాలు , సైబర్ మోసాలు , డ్రగ్స్ మరియు గంజాయి అక్రమ రవాణా , పేకాట , గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని , రౌడీషీటర్లు , పాత నేరస్తులు , బెయిల్‌పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి , అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు.మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని , షీ టీమ్స్ , ఈగల్ టీమ్స్ , చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు , బస్టాండ్లు , రైల్వే స్టేషన్లు , జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు.సైబర్ నేరాలపై ప్రజల్లో




అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని , ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు , రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.డ్రగ్స్ , గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని , అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. అలాగే పేకాట , గుట్కా , ఇసుక , ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని , ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రిసెప్షన్ నిర్వహణ , రికార్డుల నిర్వహణ , స్టేషన్ పరిశుభ్రత మరియు సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి , నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు.చివరిగా శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొని , రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి , సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటటువంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం , రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే , స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్లు నిర్వహించాలని , ఓవర్ స్పీడ్ , త్రిబుల్ డ్రైవింగ్ , మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు .ఈ సమావేశంలో ఆర్మూర్ ఏ.సి.పి వెంకటేశ్వర్ రెడ్డి, సి.సి.ఆర్బి ఇన్స్పెక్టర్ అంజయ్య , ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ సత్యనారాయణ , భీంగల్ సి.ఐ పొన్నం సత్యనారాయణ , ఆర్మూర్ రూరల్ సీ.ఐ జాన్ రెడ్డి , భీంగల్ ఎస్.ఐ తిరుపతి , ముప్కాల్ ఎస్.ఐ కిరణ్ పాల్, మెండోరా ఎస్.ఐ జె.సుహాసిని, ఏర్గట్ల ఎస్.ఐ రాజేశ్వర్ , బాల్కొండ ఎస్.ఐ శైలేందర్, కమ్మర్ పల్లి ఎస్.ఐ అనిల్ రెడ్డి , మోర్తాడ్ ఎస్.ఐ రాము , వేల్పూర్ ఎస్.ఐ సంజీవ్ , నందిపేట్ ఎస్.ఐ శ్యామ్ రాజ్ , ఆర్మూర్ ఎస్.ఐ-1 రజనీకాంత్ , ఆర్మూర్ ఎస్. ఐ -2 వినయ్ కుమార్ , ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీ ఎచ్ ఎమ్ సీ అంబర్పేట్ సర్కిల్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు

**అక్రమ నిర్మాణాలలో మీడియా ఒ పాత్రికేయుల జోక్యం ఎంత వరకు ??**

**డిప్యూటీ కమిషనర్ కార్యాలయం లో విజిలెన్స్ ఒ ఏసిబి అధికారులు తనిఖీలు**

**చేయాలి - ఏ సుదర్శన్ శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్**



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 27: #GHMC అంబర్పేట్ సర్కిల్ పరిధిలో మున్సిపల్ చట్టాల నిబంధనలను ఉల్లంగించి అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు అని అధికారుల దృష్టికి తీసుకొచ్చినా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.ముఖ్యంగా డీసీ(డిప్యూటీ కమిషనర్) మారుతి దివాకర్ అక్రమార్కులతో చేతులు కలిపి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని గండికొడుతూ అక్రమాలకు సహకరిస్తున్నాడు.ముఖ్యంగా పిటి న్యూస్ అనే మీడియా సంస్థ రిపోర్టర్ సద్దాం అధికారులతో చేతులు కలిపి జిహెచ్ఎంసి కి వచ్చే ఆదాయానికి అడ్డుపడుతున్నాడు.బురుజు గల్లి లో అక్రమ నిర్మాణం చేపడుతున్న ఇంటి ఓనర్ నాలుగు ఫ్లోర్ ఎటువంటి పర్మిషన్ లేదు ప్రభుత్వానికి కట్టాల్సిన ఆరు లక్షలు కట్టకుండా సైలెంట్ ఉన్నాడు.జంజం మజీద్ వద్ద అక్రమ నిర్మాణం చేపడుతున్న ఇంటి ఓనర్ రెండు ఫ్లోర్స్ పర్మిషన్ తీసుకొని ఐదుఒ ఫ్లోర్లు వేశారు.200 గజాలలో ఒక ఫ్లాట్ ధర 70 లక్షలకు అమ్ముకుంటున్నాడు.దీనిపై డిసి ఎటువంటి చర్యలు తీసుకోలేదు ఇంకోటి అక్రమ నిర్మాణాలు ఎవరైతే కడతారో వాళ్ళ దగ్గర రిపోర్టర్ సద్దాం వీడియో తీసి ఫోటోలు తీసి బెదిరిస్తాడు.నేను ఎప్పటినుంచో చెప్తున్నాను అక్రమ నిర్మాణం ఎవరు కట్టిన ఇంటి ఓనర్ పైన బిల్డర్ పైన మరియు మేస్త్రి పైన, అక్రమ నిర్మాణాలకు అక్రమంగా అనుమతులు ఇచ్చిన విద్యుత్ శాఖ ఒ వాటర్ వర్క్స్ అధికారుల మీద 'ఏ×=' ఎఫ్ ఐ ఆర్ బుక్ చేయాలి.ఈ రిపోర్టర్ సద్దాం ముఖ్యంగా హిందువులను టార్గెట్ చేస్తుండు హిందూ లీడర్లను హిందూ బిల్డింగ్లను హిందూ హోటల్స్ ను టార్గెట్ చేస్తున్నాడు అసలు ఇతను పాకిస్తాన్ నుండి వచ్చిండా? బంగ్లాదేశ్ కి వచ్చిండా?దీనిపై విచారణ జరిపించాలి. అంబర్పేట్ లో ముఖరం హోటల్ గల్లీలో ఐదు ఫ్లోర్ వేశారు ఎటువంటి పర్మిషన్ లేదు.ప్రభుత్వంకు వచ్చే ఆదాయాన్ని గండి కొడుతున్నారు.జంజం మజీద్ దగ్గర రెండు బిల్డింగ్ కట్టారు కూడా.అక్రమ నిర్మాణాలు నిర్మించిన వాళ్ల మీద ఇప్పటి వరకు న్యూస్ రాయలేదు అంటే నీ ఉద్దేశం ఏందీ ఓన్లీ హిందువులేనా నీకు టార్గెట్ ? పిటీ న్యూస్ ను నమ్మదు.రెండు.. మూడు వేలకోసం చిల్లరగా వ్యవహరిస్తూ టార్గెట్ చేస్తుంటాడు.ఇతను మరియు అవినీతి జిహెచ్ఎంసి అధికారులు కలిసి ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని రాకుండా అడ్డుకుంటున్నారు. అక్రమ నిర్మాణాల దాట్ల ప్రభుత్వానికి రావాల్సిన ప్రాపర్టీ టాక్స్ డబ్బులు ఎందుకు వసూలు చేస్తలేరు?. 250 గజాలలో ఐదు అంతస్తులు వేసే ఎన్వోసీలు ఎవరు ఇచ్చారు ?. మీరు ఏమన్నా చేయండి కానీ ప్రభుత్వానికి మాత్రం మీరు మోసం చేస్తే మాత్రం ఊరుకునేదిలేదు.సీఎం రేవంత్ రెడ్డి గారు ఇవాళ ఎంతో చక్కగా పనిచేస్తున్నారు.ఆయనను బద్నామ్ చేస్తున్న ఈ పిటి న్యూస్ కు ఎటువంటి పర్మిషన్ లేదు దీనిపై పూర్తిగా జరిపించాలి.కాచిగూడ మెయిన్ రోడ్ లో ప్రతిమ హాస్పిటల్ పై గత 12 సంవత్సరాల నుంచి నేను పోరాటం చేస్తున్నాను సుమారుగా అది 80 కోట్ల ప్రాపర్టీ పూర్తిగా ప్రభుత్వ భూమి దాని పై నేను పోరాటం చేస్తున్నాను. నేను డబ్బులు తీసుకొని ఉంటే ఆలెక్కన్న నేనప్పుడో కోటీశ్వరుని అవుతుండే.నేను ప్రజల సంక్షేమం గురించి పని చేస్తా. ప్రజల గురించి మంచి పనులకోసం ఏదైనా చేస్తా.నీవు అంబర్పేట్ మహాకాళి గుడి ముంగట బ్రిడ్జి కింద ఉన్న దర్గా గురించి ఎప్పుడైనా మాట్లాడినావా? నీ ముఖానికి నీ పిటీ న్యూస్ మీడియా లో ఈ దర్గా స్టోరీ వాస్తవాలతో ఎప్పుడైనా రాశావా?చెప్పావా?. రిపోర్టర్ సద్దాం మొత్తం వసూళ్ళ పర్వం. నా లెక్క ఎంతోమంది పొలిటికల్ లీడర్లను టార్గెట్ చేశాడు.అంబర్పేట్ లో ఈయన అవినీతి గురించి చెప్పడానికి ఇప్పుడిప్పుడే ఒక్కొక్కరుగా వస్తున్నారు.ఏ సుదర్శన్ శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

# ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు దరఖాస్తులు

**..మెదక్ మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడబ్ల్యుఓ స్వరూప గురువారం ఒక ప్రకటనలో తెలిపారు**

**మెదక్ జిల్లా మీడియా టుడే మే 26**

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులపై ఇన్చార్జి డిడబ్ల్యు ఓ స్వరూప బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డ్ లో కోసం అర్హులైన చిన్నారులకు 2026–2027 లో భాగంగా అందించనున్న బాలశక్తి పురస్కార్ అవార్డులకు 31.07.2026 వ తేదీలోగా ఆన్ లైనులో దరఖాస్తు చేసుకోవాలని. దీనికి 05 నుంచి 18 ఏళ్లలోగా(ం శీఅ 31ర జీబశ్రీఎ 2026) లోపు బాల బాలికలు వివిధ రంగాలలో అనగా ఆవిష్కరణ మరియు సృజనాత్మకత, మంచి అభ్యాస వాతావరణం, సాంస్కృతిక కళలు, సాహసం, క్రీడలు, సామాజిక సేవ, శాస్త్ర, సాంకేతిక మరియు ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాల బాలికలు తేదీ: 31.07.2026 లోపు ఫ్లైజుం://ంఇుశుకీం.ం.గ్రశీప.ఆఅ అనే వెబ్ సైట్ ద్వారా చివరి తేది: 31.07.2026 లోపు దరఖాస్తు చేసుకోవాలని వివరించారు.

# సారంగపెల్లి గ్రామపంచాయతీ మహిళా సంఘ భవనానికి ఎంపీడీవో భవనం పూజ



మందమర్రి / మీడియా టుడే, మే 27 2026: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలకు స్వంత భవనాలను కేటాయించడం జరిగింది.అందులో భాగంగానే ఈ రోజు రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ ఆదేశాల మేరకు మందమర్రి మండలం లోని సారంగపెల్లి గ్రామపంచాయతీ మహిళా సంఘాలకు కేటాయించిన భవనానికి మండల ఎంపీ డిఓ రాజేశ్వర్,గ్రామ సర్పంచ్ బచ్చలి రాములు చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జీవన్ గ్రామపంచాయతీ కార్యదర్శి సవ్య,గ్రామ ఉప సర్పంచ్ ఏబిడి సతీష్,వార్డు మెంబర్లు కాసర్ల సురేష్, మంద సువర్ణ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కమల మనోహర్ రావు, మోతీద్, లింగయ్య,రామగిరి కుమారస్వామి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే27( మీడియా టుడే ):** రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్నందున అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా ఎస్.పి. నితికా పంత్, అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, డి.ఎస్.పి. అశోక్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 1వ తేదీన కెరమెరి మండలం కొటారి గ్రామంలో ఇందిరమ్మ నివాస గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం, లబ్ధిదారులతో కలిసి భోజనం, ముఖాముఖి కార్యక్రమం ఉన్నందున హెలిపాడ్ వద్ద ప్రముఖులకు స్వాగతం, గ్రామస్తులతో మాట్లాడనున్నందున అవసరమైన ఏర్పాట్లు షామియానా, పైలాన్ ప్రారంభం, ప్రముఖుల పార్కింగ్, అధికారుల వాహనాల పార్కింగ్, గ్రామాలలో పారిశుద్ధ్య పనులు, త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా అధికారులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రహదారిపై గుంతలను పూడ్చాలని సూచించారు. సాయంత్రం కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ సమీపంలో బహిరంగ సభ ఉన్నందున సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు అందించాలని, సభా ప్రదేశంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, హెలిపాడ్ వద్ద భారీ కేడింగ్ ఏర్పాట్లు, వైద్య బృందాలు, అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సభకు వచ్చే ప్రముఖులు, అధికారులు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, కొఠారి గ్రామం నుండి కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన వస్తున్నందున అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. బహిరంగ సభలో ప్రముఖుల గ్యాలరీ, వీడియో గ్యాలరీ ఏర్పాటు చేయాలని, అధికారులు సమన్వయంతో వ్యవహరించి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు. అంతకుముందు ఈనెల 29న రెబ్బెన మండలం రౌట సంకెపల్లిలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటించను నందున సమీకృత కలెక్టరేట్ అధికారులతో కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం పథకాల సమీక్ష నిర్వహిస్తారని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గవర్నర్ హెలికాప్టర్ ద్వారా వస్తున్నందున హెలిప్యాడ్ ప్రదేశంలో అంబులెన్స్ కాన్వాయ్ ను సిద్ధంగా ఉంచాలని, కలెక్టరేట్ కు వస్తున్న తరుణంలో గవర్నర్ కు పోలీసు గౌరవ వందన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గవర్నర్ పర్యటనకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు.ఈ సమావేశంలో పోలీస్, రెవెన్యూ, విద్య, వైద్య, విద్యుత్, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 27, 2026:** ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు, మండల తహసీల్దార్ వనజ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎకరానికి 25 క్వింటాళ్ల ధాన్యం వచ్చేదని, ఈసారి 28 నుండి 32 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని తెలిపారు. జూన్ 6వ తేదీ వరకు ప్రతి సంవత్సరం కొనుగోలు లక్ష్యం పూర్తి అయ్యేదని, ఈ సంవత్సరం 4వ తేదీ వరకు 1 లక్ష 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమంలో భాగంగా పెద్దపల్లి లో 2 గోదాములు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, పశ్చిమ బెంగాల్ లో జరిగిన ఎన్నికల నేపథ్యంలో హమాలీల కొరత ఏర్పడినందున స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. లారీలు సమకూర్చడం కొరకు సింగరేణి సంస్థతో మాట్లాడగా లారీలను అందించేందుకు సంస్థ సిద్ధంగా ఉందని, 10 ఇసుక లారీలను సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొందరు ఉద్దేశపూర్వకంగా రైతులను ఆందోళన చేపట్టే దిశగా రెచ్చగొడుతున్నారని, పార్టీలకు అతీతంగా రైతుల సంక్షేమం కోసం కలిసి రావాలని తెలిపారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో పంట ఆలస్యంగా వస్తుందని, ఆయా ప్రాంతాల రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయల సన్న రకం వడ్ల బోనస్, గృహ జ్యోతి, ఇతర పథకాల ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు



అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 51 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 36 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, పెద్దపల్లి, కరీంనగర్ లలో హమాలీలతో కలిపి 2 గోదాములను ఇచ్చారని, అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలగకుండా ధాన్యం నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండలంలో గల సుముఖ గోదాములో 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేసే అవకాశం ఉందని, 50 మంది హమాలీలు పనిచేస్తున్నారని, రైస్ మిల్లులు, గోదాముల వద్ద ధాన్యం ప్రక్రియ వేగంగా జరిగేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 62 శాతం ట్యాబ్ ఎంట్రీ జరిగిందని, సంబంధిత రైతుల ఖాతాలలో 48 గంటలలో నగదు జమ చేయడం జరుగుతుందని, 3 రోజులలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మొక్కజొన్న పంట కొనుగోలు లక్ష్యం 8 వేల 700 మెట్రిక్ టన్నులు కాగా ఇంకా 3 వేల మెట్రిక్ టన్నుల పంట కొనుగోలు చేయవలసి ఉందని, 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రావలసి ఉందని తెలిపారు. గత సంవత్సరం జూన్ 6వ తేదీన ధాన్యం ప్రక్రియ పూర్తి కాగా ఈసారి మరింత ముందుగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, మండల తహసీల్దార్ తో కలిసి జైపూర్ మండలం టేకుమట్ల లోని కొనుగోలు కేంద్రం, బాలాజీ గోదాము, షెట్ పల్లి లోని ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందారం లోని వరలక్ష్మి రైస్ మిల్, సుముఖ గోదాములను సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బల్కా సుమన్‌పై పోలీసులకు ఫిర్యాదు



**మందమర్రి /మీడియా టుడే, మే 27 2026** మంచిర్యాల జిల్లా రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. "మన పిల్లలు మిలిటెంట్లు కావాలి" అంటూ ప్రజలను ప్రేరేపించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ఆయనపై టి పి సి సి జాయింట్ కన్వీనర్ రామిల్ల రాధిక కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా టి పి సి సి జాయింట్ కన్వీనర్ రామిల్ల రాధిక మాట్లాడుతూ , బల్కా సుమన్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రజా నిరసనలను అణచివేసి, నిరసన తెలిపిన వారిపై కేసులు నమోదు చేయించారని ఆరోపించారు. బెల్ట్ షాపుల వ్యతిరేకంగా పోరాడిన మహిళలను కూడా పోలీస్ కేసుల్లో ఇరికించి రిమాండ్‌కు పంపించారని విమర్శించారు.ఇలాంటి వ్యక్తి మళ్లీ ప్రజా ప్రతినిధిగా కొనసాగకూడదని, ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ఈ మేరకు ఉదయం సుమారు 9:10 గంటలకు కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో ఎస్ హెచ్ఓ కు ఫిర్యాదు అందజేశారు. బల్కా సుమన్‌పై కఠిన చర్యలు తీసుకుని, ప్రజా జీవితంలో కొనసాగకుండా అనర్హత వేటు వేయాలని ప్రభుత్వాన్ని, ఎన్నికల అధికారులను వారు డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించే ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను సహించరని పేర్కొంటూ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

# శిల్పారామం లో కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ మే 27** శిల్పారామం మాదాపూర్ లో రోజు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు మహబూబ్ నగర్ నుండి విచ్చేసిన నాట్య గురువులు శ్రీమతి శాంతి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంత గానో అలరించింది. గణేశ కౌతం, సూర్యాష్టకం, తాండవమాడెను శివుడు , అన్నమయ్య సంకీర్తనలు, గణేశా పంచరత్న, తారంగం, గోవిందా నామాలు, తరంగం, జయ జయ దుర్గే,దేవా దేవాంభజే, మంగళం అంశాలను కళాకారులు భవిష్య, మహాసేన, నిత్య, వైష్ణవి, లక్ష్య, లాస్యశ్రీ, తన్విక,శ్రీమాన్య, లలిత, మహతి. యశ్వి, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# చివరి గింజ వరకూ కొనుగోలు చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**మన మెదక్ జిల్లా మీడియా టుడే మే 27** ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు.బుధవారం మెదక్ మండలంలోని రాయలపూర్, కొడిపల్లి మండలం కుల్చారం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే బాయిల్ మిల్లులకు తరలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేహదానం చేసిన భారతి అందరికీ ఆదర్శనీయం

**రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి**



**మందమర్రి / మీడియా టుడే,మే 27 2026:**

మందమర్రి: మే 27 : రెండు కళ్ళను, పార్థివ దేహాన్ని ప్రభుత్వ వైద్య కళాశాలలకు దానం చేసి అమరజీవి చెర్లపల్లి భారతి ఎందరికో ఆదర్శంగా నిలిచారని రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. అనారోగ్యంతో ఈ నెల 21 న మందమర్రి అంగడిబజార్ ఏరియాలో మృతి చెందిన భారతి కుటుంబ సభ్యులను ఇంటికి వెళ్ళి మంత్రి బుధవారం పరామర్శించారు. భారతీ చిత్రపటానికి పువ్వులు వేసి నివాళులు అర్పించారు. మృతురాలు భారతి కోరిక మేరకు తన భౌతిక కాయాన్ని కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాలకు అప్పగించిన కుటుంబ సభ్యులను మంత్రి వివేక్ అభినందించారు. మంత్రి వివేక్ తో పాటు భారతి ఇంటికి వెళ్ళిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె రఘునాథ్; సౌత్కు సుదర్శన్ తదితరులున్నారు. భారతీ కుమారులు, కుమార్తెలు కుమార్, శ్రీధర్, విజయలక్ష్మి, అరుణ, మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## రైతు ధర్నా, రాస్తారోకో



మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలం చండూరు గ్రామ రైతులు చండూరు ఎక్స్ రోడ్ వద్ద ధర్నా నిర్వహించారు ,గత రాత్రి కురిసిన అకాల వర్షానికి వారి ధాన్యం తడిసి ముద్ద అవ్వడంతో కన్నీరు మున్నీరు అయ్యారు.ఐకేపీ సెంటర్ వారి నిర్లక్ష్యం వల్ల మరియు వల్ల ఇస్తారాజగ్గ రాజకీయంగా వివరిస్తున్నారని వాళ్లకు అనుగుణంగా ఉన్నవాళ్ళకు తూకం వేస్తున్నారని మా కన్నా వెనకనుంచి వచ్చిన వరి ధాన్యం ముందు పెట్టిస్తున్నారని, ప్రశ్నిస్తే మేము తూకం వేయం మీ లారి మీరు తెచ్చుకోవాలి ఐ కేపి సెంటర్ వారు హెచ్చరిస్తున్నరు , ఏ ఒక్క ప్రభుత్వ అధికారులు ఇక్కడ చూసిన పాపాలు లేవని అని రైతులు ఆవేదన వ్యక్తం తెలియజేశారు , ఎం ఆర్ ఓ హామీ ఇవ్వడంతో ధర్నా రైతులు ఉప సమరించుకున్నారు,

## అమృత్ పథకంలో దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి



**రాయికల్-మీడియా టుడే-మే 27:**

రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశము జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరైనారు. పలు వార్డులలో నీటి సమస్య, 1, 9, 10, 12 వార్డులలో అమృత్ 2.0 పనులు వల్ల దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలని...సిసి రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాల సమస్యలను కూడా పరిష్కరించాలని...సొంత ఇల్లు లేని వారు చనిపోతే వారికి దహన సంస్కారాల కొరకు ప్రత్యేకమైన షెడ్ నిర్మించాలని కౌన్సిలర్లు సభ దృష్టికి తీసుకెళ్లారు. నీటి సమస్య, అమృత్ పనుల వల్ల జరిగిన డ్యామేజీలను, వీధి దీపాల సమస్యలు పరిష్కరించాలని చైర్మన్... ఏఈని ఆదేశించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 15 కోట్ల నిధులతో పట్టణములోని సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. 13 అంశాలు ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం స్వయం సంఘాల మహిళలకు అందిస్తున్న చీరల పంపిణీ ప్రారంభించారు. ఈ సమావేశములో ఇన్చార్జి మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్పర్సన్ తురగ సౌజన్య, కౌన్సిలర్లు తోపారపు ప్రశాంతి, భుక్యా రాకేష్, కూనారపు మానస, పల్లికొండ గంగాధర్, బత్తిని మహేశ్వర మచ్చ గంగలక్ష్మి, పుర్రె శ్రీధర్, కల్లెడ చిన్న ధర్మపురి, విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రైతుకు నష్టపరిహారం అందించాలి



**రాయికల్-మీడియా టుడే-మే 27:**

రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామానికి చెందిన లావుద్య సురేష్ అనే రైతు మామిడి తోట ప్రమాదవశాత్తు ధగ్నం అయి పూర్తిగా కాలిపోగా బుధవారం మామిడి తోటను తొలి జెడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్ పరిశీలించారు. రైతును ఒదార్చి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే నష్ట పరిహారం అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ , మాజీ సర్పంచ్ లావుద్య నందు నాయక్, నాయకులు మారంపెల్లి సాయికుమార్, అంగోత్ తిరుపతి, వాసాల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లక్నాపూర్ ప్రాజెక్టును రాష్ట్ర స్థాయి టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తాం

**ఎమ్మెల్యే టీఆర్ఆర్ - పరిగి నియోజకవర్గాన్ని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం**





**పరిగి మీడియాట్ టుడే మే 27:-**

పరిగి మండల పరిధిలోని లక్నాపూర్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా పరిగి ఎమ్మెల్యే తమ్మన్నగారి రామ్ మోహన్ రెడ్డి టూరిజం శాఖ అధికారులతో కలిసి ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే, లక్నాపూర్ ప్రాజెక్టును రాష్ట్ర స్థాయి టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే అవకాశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి సహకారంతో లక్నాపూర్ ప్రాజెక్టు అభివృద్ధి కోసం రూ.4 కోట్ల నిధులు మంజూరు చేయించుకున్నామని తెలిపారు. టూరిజం శాఖ అధికారులు ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలించి, ఇక్కడ చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలపై అధ్యయనం చేశారని పేర్కొన్నారు .2014లో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయించామని గుర్తు చేసిన ఎమ్మెల్యే, పర్యాటకులను ఆకర్షించేలా ప్రాజెక్టు వద్ద మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తామని చెప్పారు. ఇప్పటికే రూ.1 కోట్ల వ్యయంతో ఆరు బోట్లను మంజూరు చేయించామని, త్వరలో మరో ఏడు బోట్లు కూడా అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు.పరిగి ప్రాంతాన్ని టూరిజం సెంటర్‌గా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపడుతోందని తెలిపారు. రూ.50 వేల కోట్ల వ్యయంతో రీజినల్ రింగ్ రోడ్, నేషనల్ హైవే, రైల్వే లైన్ వంటి భారీ ప్రాజెక్టులు ఈ ప్రాంతానికి రానున్నాయని పేర్కొన్నారు. జాఫర్‌పల్లి సమీపంలో 140 ఎకరాల్లో ఎకో అర్బన్ పార్క్ పనులు కొనసాగుతున్నాయని, అదేవిధంగా రూ.6 వేల కోట్లతో రేడియల్ రోడ్డు, రూ.3 వేల కోట్లతో నేవీ రాడార్ స్టేషన్ పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు.కొందుర్గు--పరిగి--లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూ సేకరణ కోసం రూ.587 కోట్లు మంజూరయ్యాయని, ఈ అభివృద్ధి పనులన్నింటితో పరిగి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.లక్నాపూర్ ప్రాజెక్టును ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే భారీ నిధులు మంజూరయ్యాయని, అదనంగా ఎమ్మెల్యే ఫండ్ నుంచి కూడా నిధులు కేటాయించి మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## ప్రొఫెసర్ కె. నాగేశ్వర్‌ను అరెస్టు చేస్తే తీవ్ర పరిణామాలు

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్**

**మోతే మే 27 (మీడియా టుడే)-:**

ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, జర్నలిస్టు మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె. నాగేశ్వర్‌పై అక్రమంగా కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయడానికి ఆంధ్రప్రదేశ్ పోలీసులు ప్రయత్నించడాన్ని సీపీఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు బుధవారం మోతే మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటనలో తీవ్రంగా ఖండించిరు. ఏపీ పోలీసులు చేస్తున్న ఈ అక్రమ అరెస్ట్ ప్రయత్నాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అడ్డుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర డీజీపీ వెంటనే జోక్యం చేసుకుని నాగేశ్వర్‌కు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.రాజకీయ విశ్లేషకులు సమాజంలో జరిగే పరిణామాలను, తమకు ఉన్న సమాచారాన్ని బట్టి విశ్లేషించడం, ప్రజా బాహుళ్యంలో చర్చలు చేయడం సహజమైన విషయం. కానీ, తమ ప్రభుత్వంపై విమర్శలు చేయకూడదని, భిన్నమైన. అభిప్రాయాలు



చెప్పకూడదనే అహంకారంతో మేధావుల నోరు నొక్కేందుకు ఆంధ్రప్రదేశ్ అధికార పక్ష నాయకులు, పోలీసులు ప్రయత్నించడం అప్రజాస్వామికం, మేధావులు, విశ్లేషకులు ప్రజా సమస్యలపై మాట్లాడితే, ప్రభుత్వాలు. మరియు ప్రతిపక్షాలు వాటిని అర్థం చేసుకుని, లోపాలను సరిదిద్దుకునే వైఖరితో వ్యవహరించాలని అన్నారు. అలా కాకుండా అక్రమంగా అరెస్టులకు దిగడం రాజ్యాంగ విరుద్ధం, తప్పుడు కేసులు పెట్టి, జైళ్లకు పంపిస్తామంటూ భయభ్రాంతులకు గురిచేసే ఇలాంటి నిరంకుశ వైఖరిని సీపీఎం ఎంతమాత్రం సహించబోదని అన్నారు.ప్రశ్నించే గొంతు నాగేశ్వర్‌ను అరెస్ట్ చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

## వరి, మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చెయ్యాలి

**ప్రభుత్వ విప్ విజయ రమణారావు**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మే 27(మీడియా టుడే )**

పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖల అధికారులతో మరియు రైస్ మిల్లర్లతో, లారీ అసోసి యేషన్ వారితో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ గురించి సమీక్షా సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు .. పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు 80 శాతం వరకు పూర్తయిందని మిగిలిన కొనుగోళ్లు పూర్తి స్థాయిలో త్వరితగతిన పూర్తి చేయాలని దానికి అనుగుణంగా చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందని అదేవిధంగా ధాన్యం దిగుమతి విషయంలో రైస్ మిల్లర్లు వేగం పెంచాలని రైస్ మిల్లర్లను కోరడం జరిగిందని అన్నారు. ధాన్యం వర్షాల ద్వారా తడిచిన, రంగు మారిన కొనుగోలు చేస్తామని రైతులు ఎవరూ అధైర్యపడవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి తూకం వేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు సరఫరా చేసే విషయంలో లారీ అసోసియేషన్ వారు సహకరించాలని రైతులను ఎవ్వరూ ఇబ్బందులకు గురిచేయవద్దని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎప్పటికప్పుడూ సమీక్షలు నిర్వహిస్తూ పారదర్శకంగా మరియు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నామని గుర్తు చేశారు. రైతులు ఎవ్వరూ ప్రతిపక్షాల కల్లబొల్లి అసత్యపు మాటలను నమ్మవద్దని రైతుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని గుర్తు చేశారు. ఈ సమీక్షా సమావేశంలో పౌరసరఫరాల శాఖ డి.ఎం శ్రీకాంత్ రెడ్డి,,శ్రీనాథ్ అధికారులు, , రైస్ మిల్లుల యజమానులు, లారీ అసోసియేషన్ వారు తదితరులు పాల్గొన్నారు.

## రామానంద చటర్జీ జయంతిని అధికారికంగా ప్రకటించాలి

**రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు**

భారతదేశ మొట్టమొదటి జర్నలిస్టు రామానంద చటర్జీ జయంతి, వర్ధంతిని అధికారికంగా ప్రకటించాలి. భారతీయ పాత్రికేయ పితామహుడిగా విస్తృతంగా గౌరవించబడ్డ ఆయన ఒక ప్రఖ్యాత పాత్రికేయుడు, సంపాదకుడు జాతీయవాద ఆలోచనపరుడు, ఆయన అత్యంత ప్రభావవంతమైన బెంగాలీ పత్రిక ప్రవాసి (1901) ఆంగ్ల దినపత్రిక ది మోడర్న్ రివ్యూ,(1907) అనే పత్రికలను స్థాపించారు. ఆయన ప్రచురణలు భారత స్వాతంత్ర ఉద్యమానికి సామాజిక సంస్కరణలకు సాంస్కృతిక చైతన్యానికి కీలకమైన మేధోపరమైన వేదికను అందించాయి. ఆయన ముఖ్య ముఖ్యంశాలు జాతీయవాద స్వరం ఆయన తన ప్రచురణల ద్వారా బ్రిటిష్ వలస పాలనను ధైర్యంగా విమర్శించి భారత స్వాతంత్రం కోసం వాదించారు. 1926లో ఆయన అంతర్జాతీయ స్థాయి ఎంతగా పెరిగిందంటే లీగ్ ఆఫ్ నేషన్స్ ( ఐక్యరాజ్యసమితికి పూర్వగామి ) భారతీయ డ్రుక్ పదాలకు ప్రాతినిధ్యం వహించడానికి ఆయనను జెనీవా కు ఆహ్వానించింది ప్రభాతవంతమైన రచయితలు ది మోడర్న్ రివ్యూ ద్వారా ఆయన రవీంద్రనాథ్ ఠాగూర్, మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, జవహర్లాల్ నెహ్రూ, వంటి భారతదేశపు గొప్ప మేధావుల



రచనలను ప్రచురించారు. సాంఘిక సంస్కర్త రాజకీయాలకు అతీతంగా చటర్జీ మహిళల హక్కులు కుల వ్యవస్థ నిర్మూలన భారతీయ కలలు మరియు సాహిత్యం యొక్క పురోగతి కోసం గట్టిగా వాదించారు. అతని జీవితం ఆధునిక భారతీయ జర్నలిజానికి ఆయన చేసిన అద్భుతమైన కృషిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలి. అలా గుర్తించి ఆయన జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా ప్రకటించినప్పుడే చటర్జీకి, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులకు అరుదైన గౌరవం దక్కుతుంది. రేపు ( మే 29, 2026 )శుక్రవారం రోజు మెదక్ జిల్లా కౌడిపల్లిలో రామానంద చటర్జీ పేరుతో ఏర్పాటుచేసిన ప్రెస్ క్లబ్‌లో ఆయన 161వ జయంతి వేడుకను నిర్వహించ బోతున్నాం. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు, జర్నలిస్టు నాయకులు, పెద్ద ఎత్తున వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు అని కోరుతూ మీ రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగరాజు తెలిపారు

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా పేదింటి ఇండ్ల నిర్మాణాలకు సిమెంట్ పంపిణీ

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 27**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్మిస్తున్న పూర్తి ఇండ్లు,అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా రాంపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన మీసాల శ్రీశైలం తండ్రి కృష్ణయ్య,దొరుబాయి అంజయ్య తండ్రి రామయ్య ల అసంపూర్తి ఇంటి నిర్మాణానికి బిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జడ్పిటిసి



ఉప్పల వెంకటేష్ తమ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంగళవారం గ్రామ బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సిమెంట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సహాయం పొందిన నిరుపేద కుటుంబా సభ్యులు ఉప్పల వెంకటేష్ కి కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్,ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు ,మాజీ ఉప సర్పంచ్ యెన్నం మోహన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి కటికెల భీమమ్మ-యాదయ్య మాజీ సర్పంచ్ మణెమ్మ,యాదయ్య బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మీసాల రాములు,మీసాల అంజయ్య,వార్డు సభ్యులు కాకి రామచంద్రయ్య, లాలమ్మ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో దగ్ధంమైన షాపును పరిశీలించి ప్రభుత్వపరంగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన

### మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్




**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 27**

కల్వకుర్తి పట్టణంలో సిల్వర్ జూబ్లీ క్లబ్ పక్కన అన్నపూర్ణ ఆగ్రో ఇండస్ట్రీస్ షాప్ నిన్న రాత్రి ఉరుములతో కూడిన వర్షం రావడంతో షార్ట్ సర్క్యూట్ అయ్యి షాపు దగ్ధం కావడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సంఘటన స్థలాని పరిశీలించి ఎలక్ట్రిసిటీ అధికారులతో మాట్లాడి ప్రభుత్వ పరంగా సహాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది, ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్ కౌన్సిలర్లు రామరాజు రమాకాంత్ రెడ్డి యువ నాయకులు దున్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు ఈద్గల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్




**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 27**

రేపు బక్రీద్ పండుగ పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని ప్రార్ధనలు చేసే ఈద్గాల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్, కౌన్సిలర్లు మబ్బు రామరాజు,షేక్ ఎజాస్, రమాకాంత్ రెడ్డి,మక్బూల్, నాయకులు సోఫీ,దున్న సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## సిరల చెరువు కాలువ గోడ కూలిపోయింది కొత్తగా నిర్మించండి

**భైంసా మే 27 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**



: సిరల గ్రామంలో ఉన్న చెరువు నీళ్లు ఇలేగాం దేగాం గ్రామ రైతులకు పంట పొలాలకు నీరు అందించడానికి అప్పుడున్న ప్రభుత్వం చెరువు కాలువ నిర్మించారు నిర్మించి దాదాపు15 సంవత్సరాలు అవుతుందాని దేగాం గ్రామానికి చెందిన రైతులు అంటున్నారు కాలువ ద్వారా చెరువు నీళ్లు 12 సంవత్సరాలు వరకు నీళ్లు వచ్చాయి అని రైతులు పంటలు పండించి అధిక దిగుబడిలు సాధించాము అని మరి ఇప్పుడు చెరువు కాలువ ద్వారా చుక్క నీళ్లు రాకపోవడంతో కాలువ అసంపూర్తిగా మారి ముళ్ళు పొదలు పిచ్చిమొక్కలతో నిండిపోయింది కాలువ గోడలు కిందికి పడి పోవడంతో వర్షం నీళ్లు గంగాదోర్ల పెద్ద పోతన్న తో పాటు మరి కొన్ని రైతులు యొక్క పంట పొలాలలో నీళ్లు చేరి పంట దెబ్బ దెబ్బతింటుందాని అన్నారు కొందరు రైతులు ఈ కాలువ నీళు ృ ద్వారా దాదాపు 500 ఎకరాలు పంటలు పండించే వాళ్ళం నీళ్లు లేకపోవడంతో పంటలు పండించలేకపోతున్నామని రైతులు అంటున్నారు ప్రభుత్వ అధికారులు స్పందించి కొత్త కాలువ నిర్మించాలని అధికారులకు వేడుకుంటున్నారు.

## పిడుగు పడి మృతిచెందిన తిప్పారపు నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి /రేగొండ మీడియా టుడే మే 27**

రేగొండ మండలం లింగాల గ్రామంలో మంగళవారం రోజు తిప్పారపు నాగరాజు అనే వ్యవసాయ కూలీ వ్యవసాయ పనుల నిమిత్తం పొలం దగ్గరకి వెళ్లి పని చేస్తుండగా పిడుగు పడి ప్రమాద వశాత్తు మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వారి ఇంటికి వెళ్లి నాగరాజు మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటువంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరం. నాగరాజు కుటుంబానికి ప్రభుత్వం నుండి సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 99 రోజుల మహిళ వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం




**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 27**

ఈరోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు మహిళా వారోత్సవాల సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం కల్వకుర్తి యందు మహిళా వారోత్సవాలు నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎంపీడీవో గాలి యాదయ్య పాల్గొని అంగన్వాడి టీచర్స్ ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్స్ ను సందర్శించి మహిళా చట్టాలను గురించి వివరించారు,ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయగలరని అన్నారు అంగన్వాడీ టీచర్లు గ్రామంలో ప్రతి ఒక్కరికి తొలి ఉపాధ్యాయులు అని వారి సేవలను కొనియాడారు అనంతరం సిడిపిఓ భాగ్యమ్మ మాట్లాడుతూ మహిళా వేధింపులపై చట్టం ఉన్నదని ఎవరికైనా ఏమైనా సమస్యలు ఉన్నాగాని పని చేసే చోట లైంగిక వేధింపులకు గురికాకుండా ఈ చట్టం ద్వారా మహిళలకు రక్షణ కల్పించడం జరుగుతుందని తెలిపారు ఫోక్సో చట్టం బాలబాలికల కొరకు ఉన్నదని ఎవరైనా బాలికలను వేధించిన గాని వీరిపై ఫోక్సో చట్టం ద్వారా రక్షణ కల్పించవచ్చని అలాగే పోష్ చట్టం ద్వారా మహిళలు లైంగిక వేధింపులకు గురికాకుండా ఈ చట్టం ద్వారా రక్షణ కలుగుతుందని వక్తలు మాట్లాడడం జరిగింది ప్రభుత్వ లేదా ప్రైవేట్ కార్యాలయాలలో ప్రభుత్వ ఆదేశానుసారం పనిచేసే చోట ఇంటర్నల్ కమిటీలు ఏర్పాటు చేయడం వల్ల పనిచేసే చోట అక్కడ పనిచేసే మహిళలు లైంగిక వేధింపులకు గురికాకుండా వారు ఆత్మవిశ్వాసంతో గౌరవంతో బ్రతక గలుగుతారని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు,గాలే యాదయ్య కల్వకుర్తి ఎంపీడీఓ శ్రీ భాగ్యమ్మ సీడీపీఓ కల్వకుర్తి వనజ అంగన్వాడి సూపర్వైజర్ మల్లేష్ జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ జంగిటి మధుబాబు జిల్లా బాలల పరిరక్షణ విభాగం మల్లీశ్వరి చైల్డ్ హెల్ప్ లైన్ మరియు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## ముప్కాల్ నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభం

**-నిర్మాణ పనులను పరిశీలించిన కమిషనర్ సాయి చైతన్య**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 27 :**

ముప్కాల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ భవన పనులను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య బుధవారం క్షుణ్ణంగా పరిశీలించారు. పనుల పురోగతి నాణ్యత అందుబాటులోకి రానున్న సౌకర్యాలపై అధికారులు ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి ఆయన సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా ఆధునిక సౌకర్యాలతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యత లోపించకుండా వేగంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.



అనంతరం సిబ్బంది కోసం కార్యాలయ గదులు రిసెప్షన్ సెంటర్ రికార్డు గదులతో పాటు మహిళా సిబ్బంది కోసం ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎసిపి. వెంకటేశ్వర రెడ్డి, రూరల్ సీఐ జాన్ రెడ్డి, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఆర్ అంజయ్య, ముప్కాల్ ఎస్సై కిరణ్ పాల్ పాల్గొన్నారు.

## బక్రీద్ సందర్భంగా మెదక్ పట్టణంలో భారీ ఫ్లాగ్ మార్చ్

**బక్రీద్ సందర్భంగా మెదక్ పట్టణంలో భారీ ఫ్లాగ్ మార్చ్**

**శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి : అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**



**మెదక్ జిల్లా మీడియా టుడే మే 29**

బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలను కట్టుదిట్టం చేసిన పోలీసులు బుధవారం సాయంత్రం మెదక్ పట్టణంలో భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మెదక్ అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజల్లో భద్రతా భావన కల్పించారు.మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన ఫ్లాగ్ మార్చ్ అంబేద్కర్ చౌరస్తా, రాందాస్ చౌరస్తా, పొట్టి శ్రీరాములు విగ్రహం, చామన్ ప్రాంతాల మీదుగా తిరిగి టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుంది. ఫ్లాగ్ మార్చ్ సందర్భంగా ప్రధాన కూడళ్లు, సున్నిత ప్రాంతాల్లో పోలీసులు పహారా నిర్వహిస్తూ పరిస్థితులను సమీక్షించారు. పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను ప్రజలు శాంతియుతంగా, సామరస్య వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. జిల్లాలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించిన వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు మహేష్, కృష్ణమూర్తి, శైలేందర్, రామకృష్ణ, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు వాతావరణంలో పండుగ జరుపుకోవాలి : అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలను కట్టుదిట్టం చేసిన పోలీసులు బుధవారం సాయంత్రం మెదక్ పట్టణంలో భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మెదక్ అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజల్లో భద్రతా భావన కల్పించారు.మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన ఫ్లాగ్ మార్చ్ అంబేద్కర్ చౌరస్తా, రాందాస్ చౌరస్తా, పొట్టి శ్రీరాములు విగ్రహం, చామన్ ప్రాంతాల మీదుగా తిరిగి టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుంది. ఫ్లాగ్ మార్చ్ సందర్భంగా ప్రధాన కూడళ్లు, సున్నిత ప్రాంతాల్లో పోలీసులు పహారా నిర్వహిస్తూ పరిస్థితులను సమీక్షించారు. పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను ప్రజలు శాంతియుతంగా, సామరస్య వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. జిల్లాలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించిన వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు మహేష్, కృష్ణమూర్తి, శైలేందర్, రామకృష్ణ, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## ముగిసిన మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

**రాయికల్-మీడియా టుడే-మే 27:**



రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ముగిశాయి. చివరి రోజు మల్లన్న నాగవెల్లి, అగ్ని గుండాల ప్రవేశం కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శివసత్తులు, భక్తులు అగ్ని గుండాల గుండా దాటి తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం నాగవెల్లి పట్నాలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, మాజీ సర్పంచ్ వాసరి రవి యాదవ్, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కుల మల్లారెడ్డి యాదవ్, వేల్పుల చిన్న నర్సయ్య, సభ్యులు గోనె విష్ణు, మగ్రి తిరుపతి, గంగారెడ్డి, బుచన్న, కమలాకర్, రాజు, వేణు, రాజం, లింగన్న, మల్లేశం, మహేష్, నరేందర్, సంఘ మోహన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 27**

తలకొండపల్లి మండల కేంద్రంలో అనుపటి వెంకటయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది, విషయం తెలుసుకున్న ఉప్పల చారీటబుల్ ట్రస్ట్ అధినేత మిషన్ భగీరథ మాజీ వైస్ ప్రెసిడెంట్ ఉప్పల వెంకటేష్ మృతుల కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేసి ఆ కుటుంబానికి 3000 రూపాయలు,మృతుల కుటుంబానికి అందజేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్,ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్,వార్డు సభ్యులు వెంకటేష్ యాదవ్,మాజీ వార్డు నెంబర్ విటల్,శీను, సల్మాన్,అమీర్,దీప్లా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ఒక "ఫెయిల్యూర్ ముఖ్యమంత్రి"

**ఈ ప్రభుత్వం దండగ అన్న భావన ప్రజల్లో వ్యక్తమవుతోంది.**

**ఎవరిని కదిలించిన కేసీఆర్ మళ్ళీ రావాలి అంటున్నారు .**

**100 రోజుల్లో అమలు చేస్తానన్న హామీలకు 900 రోజులైనా అతిగతి లేదు ?**

**సీఎం రేవంత్ రెడ్డిది మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదు.**

**కాంగ్రెస్ ప్రభుత్వం, మిల్లర్ల కుమ్మక్కు.. తరుగు పేరుతొ రైతుల సొమ్ము రూ. 2వేల కోట్ల దోపిడీ**

**కేసీఆర్ తెలంగాణకు నిజమైన దిక్సూచి - కాంగ్రెస్ -- బీజేపీలు తెలంగాణకు వ్యతిరేకంగా పని చేస్తున్నాయి**

**కేసీఆర్ ని బద్నాం చేయడమే కాంగ్రెస్, బీజేపీల ఏకైక ఎజెండా**

**కాంగ్రెస్, బీజేపీల 'రాక్షస-అవినీతి' పాలనకు చరమగీతం పాడాలి. బీఆర్ఎస్ శ్రేణులకు వేముల పిలుపు**

**ఆర్మూర్‌లో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు -- SIR అవగాహన కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి..**



**నిజామాబాదు మే27 (మీడియా టుడే ప్రతినిధి)**

నిజామాబాద్ ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, SIR (Special Intensive Revision) అవగాహన సదస్సు, అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్ల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పార్టీ శ్రేణులను ఉద్దేశించి విస్తృతంగా ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆర్మూర్ నియోజకవర్గంలో ఇంత క్రమశిక్షణతో, సిస్టమాటిక్‌గా సమావేశం జరుగుతుందని తాను ఊహించలేదని, కార్యకర్తలు చూపిన అంకితభావం, క్రమశిక్షణ తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. ఇంత గొప్పగా సమావేశం నిర్వహించడం చూస్తుంటే ఆర్మూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉంది అని ఎమ్మెల్యే అన్నారు.రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఒకసారి గెలుస్తాం.. మరోసారి ఓడిపోతామని పేర్కొన్న వేముల ప్రశాంత్ రెడ్డి , "కానీ ఇలాంటి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు ఉండటమే ఏ పార్టీకి అయినా అసలు బలం. మీలాంటి కార్యకర్తలు లేకపోతే పార్టీ లేదు.. నాయకుడికి కూడా మనుగడ లేదు" అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక, నియంతృత్వ విధానాలను ఎదుర్కొంటూ, ఇంత పెద్ద సంఖ్యలో కార్యకర్తలు సమావేశానికి రావడం రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి బలమైన సంకేతమని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే కాదు.. పార్టీ కష్టకాలంలో కూడా ప్రజల కోసం, పార్టీ కోసం పనిచేసేవారే నిజమైన కార్యకర్తలని కొనియాడారు.ప్రస్తుతం ప్రారంభమైన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గం జిల్లాలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆర్మూర్‌ను జిల్లాలో నెంబర్ వన్‌గా నిలపాలని కోరుకుంటున్నారని, కార్యకర్తల పోరాట స్ఫూర్తితో అది ఖచ్చితంగా సాధ్యమవుతుందని అన్నారు.తెలంగాణలో ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు "మళ్లీ కేసీఆర్ రావాలి.. కేసీఆర్ పాలనే బాగుండేది" అని చెబుతున్నారని ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల్లోనే ఉన్నారని, చేతల్లో ఏమీ లేదని తీవ్రంగా విమర్శించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ, యూత్, రైతు డిక్లరేషన్లన్నీ ఇవాళ ఉత్త మాటలుగానే మిగిలిపోయాయని మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి చాలా కాలం గడిచినా ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు.

రేవంత్ రెడ్డి ఒక "ఫెయిల్యూర్ ముఖ్యమంత్రి" అని, కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా దండగ ప్రభుత్వమని ఇవాళ సామాన్య ప్రజలే సోషల్ మీడియాలో బహిరంగంగా చెబుతున్నారని గుర్తుచేశారు. ప్రజల్లో వస్తున్న ఈ మార్పే రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి నాంది పలుకుతుందని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, రైస్ మిల్లర్లు కుమ్మక్కై తరుగు పేరిట క్వింటాలుకు 12 కిలోల తరుగు తీస్తూ రైతుల కష్టార్జితాన్ని దోచుకుంటున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. నిజామాబాద్ జిల్లాలోనే దాదాపు రూ.200 కోట్ల రైతుల సొమ్ము తరుగు పేరుతో మిల్లర్లు, కాంగ్రెస్ నాయకుల మధ్య పంచుకుంటున్నారని, రాష్ట్రవ్యాప్తంగా ఈ దోపిడి రూ.2,000 కోట్లకు చేరిందని అన్నారు.ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని ప్రస్తావిస్తూ, రైతులు పండించిన పంట 45 రోజులుగా కల్లాల్లోనే కుప్పలుగా పేరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. లారీలు రావు, వచ్చినా సంచులు ఉండవు, మిల్లులకు పంపినా అన్‌లోడ్ చేయరని మండిపడ్డారు.రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జీలు కల్లాల వైపు కూడా చూడటం లేదని విమర్శించారు.ఈ పరిస్థితుల్లో కూడా బీఆర్ఎస్ కార్యకర్తలే రైతుల తరపున కల్లాల వద్ద ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి పోరాడారని, ఆ ఒత్తిడి వల్లే ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయాల్సి వచ్చిందని గుర్తుచేశారు.అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించడం లేదని విమర్శించారు. గతంలో రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు కేసీఆర్, మోదీ కలిసి వ్యాట్ వేసి పెట్రోల్‌ను ?100కు అమ్ముతున్నారని విమర్శించారని గుర్తుచేశారు."ఇవాళ రాష్ట్రంలో నీ ప్రభుత్వమే ఉంది కదా రేవంత్ రెడ్డి.. మరి 35 శాతం వ్యాట్‌ఎందుకు తగ్గించడం లేదు? వెంటనే వ్యాట్ తగ్గించి ప్రజలకు ?65కే పెట్రోల్ అందించాలి" అని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ రెండు తోడు దొంగల పార్టీలని ఎద్దేవా చేశారు.పార్టీ బలోపేతానికి సోషల్ మీడియా ఎంతో కీలకమని పేర్కొంటూ, పార్టీ అధికారిక హ్యాండిల్స్ లేదా పార్టీ ఎమ్మెల్యేలు, నాయకుల పోస్టులను ప్రతి కార్యకర్త లైక్, షేర్, కామెంట్ చేయాలని సూచించారు."ఇంగ్లీష్ రాకపోయినా పరవాలేదు.. జై కేసీఆర్, జై తెలంగాణ అని కామెంట్ పెట్టాలి అని అన్నారు. ఇక్కడ ఉన్న వెయ్యి మంది కార్యకర్తలు షేర్ చేస్తే అది లక్షల మందికి చేరుతుంది" అని అన్నారు.అలాగే ప్రతి బూత్‌కు ఇద్దరు చొప్పున నియమించిన బూత్ ఏజెంట్లు ఇంటింటికీ వెళ్లి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు గుర్తుచేయాలని కోరారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ప్రభుత్వ అధికారులు ఇంటింటికీ సర్వే కోసం వచ్చినప్పుడు బీఆర్ఎస్‌కు చెందిన బూత్ ఏజెంట్లు, గ్రామ ముఖ్య నాయకులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని వేముల ప్రశాంత్ రెడ్డి సూచించారు.చనిపోయిన వారి ఓట్లు తొలగిస్తున్నారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలికొత్తగా ఓటు హక్కు పొందే వారితో ఫారమ్‌లు పూర్తి చేయించి ఓటర్ల జాబితాలో చేర్పించాలిఅధికారంలో ఉన్న పార్టీ మన సానుభూతి ఓట్లను అన్యాయంగా తొలగించే ప్రయత్నం చేసే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలిప్రతి బూత్ ఏజెంట్ ఓటర్ల జాబితాపై పూర్తి పర్యవేక్షణ వహించాలని పిలుపునిచ్చారు"మన ఓట్లను కాపాడుకోవడం, కొత్త ఓట్లను నమోదు చేయించడం ప్రస్తుతం అత్యంత కీలకమైన కార్యక్రమం" అని స్పష్టం చేశారు.కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండు తోడు దొంగల్లా మారి తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. బీజేపీ నేత బండి సంజయ్ కుమారుడికి సంబంధించిన వివాదాన్ని ప్రస్తావిస్తూ, కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అతన్ని కాపాడే ప్రయత్నం చేశాయని ఆరోపించారు.ఒకరు "లొంగిపోయాడు" అంటుంటే, మరొకరు "అరెస్ట్ చేశాం" అంటున్నారని, అసలు నిజం ఏంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే కాంగ్రెస్ -- బీజేపీ కుమ్మక్కుకు నిదర్శనమని అన్నారు.ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ -- బీజేపీలు కుమ్మక్కై పనిచేశాయని ఆరోపించారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఒంటరి పోరాటంతో 5 స్థానాలు గెలిపించారని, మరో కొన్ని స్థానాలు తక్కువ తేడాతో కోల్పోయామని పేర్కొన్నారు .తెలంగాణను సాధించి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టిన ఘనత కేసీఆర్ దేనని ప్రశాంత్ రెడ్డి కొనియాడారు. ప్రస్తుత ప్రభుత్వాలకు ప్రజల సంక్షేమం కన్నా కేసీఆర్ ని బద్నాం చేయడమే ముఖ్య ఎజెండాగా మారిందని విమర్శించారు.నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలహీనపడిందనే ప్రచారంలో నిజం లేదని, ఈ సమావేశానికి తరలివచ్చిన భారీ జనసందోహమే దానికి నిదర్శనమని అన్నారు. కొంతమంది స్వార్థ నాయకులు పార్టీని వీడినా.. నిజమైన కార్యకర్తలు, ప్రజలు ఎప్పుడూ కేసీఆర్ వెంటే ఉంటారని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్, బీజేపీల నియంతృత్వ, అవినీతి పాలనను అంతమొందించడానికి బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని, తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం ప్రతి కార్యకర్త సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఇంచార్జ్ జీవన్ రెడ్డి, సభ్యత్వ నమోదు జిల్లా బాధ్యులు విజి గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేష్ గుప్తా, హన్మంత్ షిండే, సోషల్ మీడియా ఇంచార్జ్ క్రిశాంక్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ విఠల్ రావు, రాజారామ్ యాదవ్, కార్యక్రమం నియోజకవర్గ ఇంచార్జ్ ఉదయ భారతి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కల్లాలలోని వడ్లను మొక్కజొన్నను కొనుగోలు చేయాలని డిమాండ్ చేసిన బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు దారమోని గణేష్



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 27**

ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి మండలం ఎలికట్ట గ్రామంలో నిన్న రాత్రి కురిసిన వర్షం కారణంగా గ్రామంలో రైతులు పెద్ద ఎత్తున ఎండిన ఒడ్లు కాలువలై కొట్టుకుపోవడంతో రైతు బాధను ఓదార్చడం కోసం వెళ్ళిన కల్వకుర్తి బీఆర్ఎస్ నాయకులు ఎల్లికట్ట గ్రామంలో రైతులు ఎండిన వడ్లు వర్షం కారణంగా నీటిని మునగటంతో గగ్గోలు పెడుతున్నారు,ఐన కూడా రాష్ట్ర ప్రభుత్వం రైతు పండించిన వరి ధాన్యాన్ని సమయానికి కొనకపోవడం వడ్లను నింపుకోవడానికి కనీసం గన్ని బ్యాగులు (సంచులను) కూడా సమయానికి సరఫరా చేయకపోవడం చేత కల్లాలలో ఎండిన వడ్ల వర్షానికి కొట్టుకుపోవడం జరిగింది,ఈ ఒక్క గ్రామంలోనే సుమారు నాలుగు ఐదు టన్నుల ఒడ్లు వర్షం దాటికి తడిసి కాలువల వెంట కొట్టుకుపోవడం జరిగింది. ఇలా నియోజకవర్గ వ్యాప్తంగా రైతుల దగ్గర కల్లాలలో వడ్లు కొనే పరిస్థితి లేకపోవడంతో రైతులు,లబోదిబోమంటున్నారు. ఇప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటు,నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ హయాంలో రైతుల వద్దకే వచ్చి ఎప్పటికప్పుడు వడ్లను కొనుగోలు చేసి అదే రోజు రైతుల అకౌంట్లో వరి ధాన్యం డబ్బులు వేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిది,ప్రతి సంవత్సరం పంటలు వేసుకునే ముందు రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలో వేసి రైతు పెట్టుబడి సహాయం అందించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిధి,రైతు వ్యవసాయనికి 24 గంటల విద్యుత్తు సరఫరా చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిధి కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రోజు రైతులు రోడ్ల పై కొచ్చి తన రైతులు పడుతున్న ఇబ్బందులను గురించి గగ్గోలు పెడుతున్న కనీసం రైతు గోడును వినే పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం లేకపోవడం సిగ్గుచేటు,రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వనికి రైతులను ఆదుకోవాలని చిత్తశుద్ధి కనీసం లేకపోవడం బాధను కలిగిస్తుందని ధారమోని గణేష్ ఎద్దేవా చేశారు,ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ యకల భీమయ్య, ఉపసర్పంచ్ కేశవులు,గ్రామ అధ్యక్షుడు కంఠం రవి, యాకూబ్ మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కె.నాగేశ్వర్‌ను అరెస్టు చేస్తే తీవ్ర పరిణామాలు

### సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి డిమాండ్

**నేలకొండపల్లి మే27 (మీడియా టుడే)**



ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, జర్నలిస్టు మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె. నాగేశ్వర్‌పై అక్రమంగా కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయడానికి ఆంధ్రప్రదేశ్ పోలీసులు ప్రయత్నించడాన్ని సీపీఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ జిల్లా నాయకుడుగుడవర్తి నాగేశ్వరరావ ).బుధవారం నేలకొండపల్లిలో ఆయన మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ.ఏపీ పోలీసులు చేస్తున్న ఈ అక్రమ అరెస్ట్ ప్రయత్నాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతక్షణమే అడ్డుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర డీజీపీ వెంటనే జోక్యం చేసుకుని నాగేశ్వర్‌కు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.రాజకీయ విశ్లేషకులు సమాజంలో జరిగే పరిణామాలను, తమకు ఉన్న సమాచారాన్ని బట్టి విశ్లేషించడం, ప్రజా బాహుళ్యంలో చర్చలు చేయడం సహజమైన విషయం మని.కానీతమ ప్రభుత్వంపై విమర్శలు చేయకూడదని, భిన్నమైన. అభిప్రాయాలు చెప్పకూడదనే అహంకారంతో మేధావుల నోరు నొక్కేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపోలీసులు ప్రయత్నించడంఅప్రజాస్వామిక మన్నారు.మేధావులు, విశ్లేషకులు ప్రజా సమస్యలపై మాట్లాడితే, ప్రభుత్వాలు. ప్రతిపక్షాలు వాటిని అర్థం చేసుకుని, లోపాలను సరిదిద్దుకునే వైఖరితో వ్యవహరించాలని నాగేశ్వరరావు అన్నారు.అలా కాకుండా అక్రమంగా అరెస్టులకు దిగడం రాజ్యాంగ విరుద్ధమన్నారు , తప్పుడు కేసులు పెట్టి, జైళ్లకు పంపిస్తామంటూ భయభ్రాంతులకు గురిచేసే ఇలాంటి నిరంకుశ వైఖరిని సీపీఎం ఎంతమాత్రం సహించబోదని అన్నారు.ప్రశ్నించే గొంతు నాగేశ్వర్‌ను అరెస్ట్ చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## పోలీస్ కట్టడి, ముట్టడి లో భాగంగా తనిఖీ

**- పటిష్టంగా వాహనాల తనిఖీలు.**

**- అక్రమ రవాణా నిరోధం కోసం పోలీసు చర్యలు.**

**- పోలీస్ అంటే ధైర్యం, ప్రజలకు అండగా సేవలు.**




**మీడియా టుడే గరిడేపల్లి మే 27:**

ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా భద్రత కల్పించడం లక్ష్యంగా, బక్రీద్ పండుగ సందర్భంగా గోవులు, పశువుల అక్రమ రవాణా నిరోధం లో భాగంగా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు గరిడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధి పొనుగోడు అడ్డ రోడ్డు వద్ద పోలీసు కట్టడి ముట్టడి, నాకాబంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మరియు సర్కిల్ పరిధిల మండలలో కూడా కట్టడి ముట్టడి నిర్వహించినట్లు హుజూర్ నగర్ సి ఐ తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీసు సేవలు అందిస్తున్నామని తెలిపారు. అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలు అనుమానిత వ్యక్తుల కదలికుల నిర్మూలన లక్ష్యంగా కట్టడి ముట్టడి కార్యక్రమం నిర్వహించి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశామని అన్నారు.ఈ తనిఖీల్లో భాగంగ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశాం, పశు వులు, గోవుల అక్రమ రవాణా పై నిఘా ఉంచాం, పేలుడు సామాగ్రి, మారణాయుధాలు తరలింపు ఏమైనా జరుగుతుందా అని పరిశీలించడం జరిగినది. తనిఖీలో భాగంగా ట్రిబల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, విత్ ఔట్ హెల్మెంట్, విత్ ఔట్ లైసెన్స్, సీట్ బెల్ట్ ధరించని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది, మరియు గంజాయి లాంటివి ఏమైనా తరలిస్తున్నారా అనేది పరిశీలిండం జరిగినది. గంజాయి రవాణా చేసిన వ్యక్తులు మళ్లీ సంచరిస్తున్నారా అనేది నిఘా పెట్టాం. గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించవద్దు అని సి ఐ వాహనదారులకు సుచించడం జరిగింది. ఇట్టి కట్టడి, ముట్టడి కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ ఐ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సురక్ష అవగాహన కార్యక్రమం

**- డీఐ, ఎస్ఐపీ వినయ్, బీసీ-3 ఆధ్వర్యంలో ప్రజలకు భద్రతా సూచనలు**




**ఉప్పల్, మే 27 (మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సురక్ష అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీఐ, ఎస్ఐపీ వినయ్, బీసీ–3 ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు ప్రజలకు భద్రతా అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ మోసాలు, రోడ్డు భద్రత, మహిళల భద్రత వంటి అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడటంలో ప్రజల సహకారం కీలకమని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# మజ్జిగ పంపిణీ



**రాయికల్-మీడియా టుడే-మే 27:** రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో బుధవారం వార్డు సభ్యులు జీవరత్నం రాజేశ్వరి వారి పెండ్లిరోజు సందర్భంగా ఉపాధి హామీ పథకం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ నర్సయ్య, మేటిలు లక్ష్మారెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలతో జరుపుకోవాలి

**ఎస్పై మధుసూదన్ రెడ్డి**

**జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి రూరల్ ఎస్పై**



**సంగారెడ్డి మీడియా టుడే మే 27 :-** పవిత్ర బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగ సందర్భంగా సంగారెడ్డి రూరల్ ఎస్పై మధుసూదన్ రెడ్డి సంగారెడ్డి ప్రజలకు అలాగే జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, సేవాభావానికి, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ సోదరభావంతో, పరస్పర గౌరవంతో పండుగను జరుపుకోవాలని కోరారు. సమాజంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొనేలా ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. పండుగ సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.అలాగే యువత మంచి మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. అన్ని మతాలు ప్రేమ, శాంతి, మానవత్వాన్నే బోధిస్తాయని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించిన ఎస్పై మధుసూదన్ రెడ్డి, మరోసారి ముస్లిం సోదర సోదరీమణులకు మరియు జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్.ఎమ్ కొత్తపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి / ఎస్ ఎం కొత్తపల్లి మీడియా టుడే మే 27** భూపాలపల్లి మండలంలోని ఎస్.ఎం కొత్తపల్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ తో కలిసి పరిశీలించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి లారీల కొరత లేకుండా చూడాలని త్వరితగతిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కటింగ్ లేకుండా చూడాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు మరియు సంబంధిత అధికారులకు సూచించారు. మిల్లు యజమానులు ధాన్యం కట్టింగ్ అక్రమంగా చేసినట్లయితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ డి.సి.ఓ మాలోతు వాళ్య నాయక్ రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకుసమన్యాయం

**నేలకొండపల్లి మండల కాంగ్రెస్**

**పార్టీఅధ్యక్షుడుకొడాలిగోవిందరావు**



**నేలకొండపల్లి మే 27 మీడియా టుడే,** తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా అన్ని వర్గాలకూ సమ న్యాయం చేస్తోందని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లిలో ఆయన మాట్లాడుతూ. జూన్ 2 నుంచి పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేస్తుందని. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు చేస్తుందని ఆయన చెప్పారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటు. పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా నియోజకవర్గంలో మృతి చెందిన వారి కుటుంబాలకు పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వచ్చిన వినతి పత్రాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని. వచ్చిన ప్రతి దరఖాస్తుకు న్యాయం జరిగేలా మంత్రి శ్రీనివాసరెడ్డి చూస్తున్నారని ఆయన చెప్పారు.

## 29న రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటన

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే27( మీడియా టుడే ):** 29న రాష్ట్ర గవర్నర్ జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29వ తేదీ ఉదయం 10.35 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ కు చేరుకుని 11 గంటలకు జిల్లా అధికారులతో సమీక్షిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు జిల్లాలోని రౌట సంకేపల్లి గ్రామానికి చేరుకుని జల్ జంగల్ జమీన్ స్ఫూర్తి గ్రామోత్సవం 2026 కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. రాష్ట్ర గవర్నర్ పర్యటన సందర్భంగా రక్షణ చర్యల కోసం కేటాయించిన అధికారులు, సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రవాణా శాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర గవర్నర్ పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.

# నకిలీ ఆన్‌లైన్ షాపింగ్ ప్రకటనలపై అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**



**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే, మే 27.** ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్, వాట్స్ ఆప్, టెలిగ్రాం వంటి సోషల్ మీడియా వేధికగా నకిలీ ఆన్లైన్ షాపింగ్ ప్రకటనల ద్వారా సైబర్ మోసాలు పెరుగుతున్నాయని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. సైబర్ నేరగాళ్లు బ్రాండెడ్ షూస్, ఎలక్ట్రానిక్స్, దుస్తులు, గ్యాడ్జెట్లు, లగ్జరీ వస్తువులను భారీ డిస్కౌంట్లతో అందిస్తున్నట్లు నకిలీ స్పాన్సర్ యాడ్స్ రూపొందించి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. బాధితులు ఆన్లైన్ చెల్లింపులు చేసిన తర్వాత వస్తువులు అందకపోవడం మాత్రమే కాకుండా, బాధితుల బ్యాంకింగ్, వ్యక్తిగత వివరాలు దుర్వినియోగానికి గురయ్యే ప్రమాదం కూడా ఉందన్నారు. ప్రజలు గుర్తుంచుకోవలసిన విషయాలు అసాధారణ డిస్కౌంట్లు మరియు ఫ్లాష్ సేల్, కాష్ ఆన్ డెలివరీ సౌకర్యం లేకపోవడం, కొత్తగా సృష్టించిన సోషల్ మీడియా పేజీలు, అనుమానాస్పద యు.ఆర్.ఎల్, నకిలీ వెబ్‌సైట్లు, తప్పుడు రివ్యూలు, ముందస్తుగా డబ్బు చెల్లించమని ఒత్తిడి చేయడం వంటివి సైబర్ నేరగాళ్ల పన్నిన మోసపూరిత కుట్ర అని గుర్తించాలన్నారు. సైబర్ మోసాల బారిన పడకుండా పాటించవలసిన సూచనలు:లి ఆన్లైన్ పేమెంట్ చేసే ముందు వెబ్‌సైట్, యు.ఆర్.ఎల్, లను జాగ్రత్తగా పరిశీలించాలి. పేజీ హిస్టరీ, ఫాలోవర్స్ మరియు రివ్యూ లను పరిశీలించాలి. తెలియని స్పాన్సర్ యాడ్స్ పై క్లిక్ చేయకూడదు. సురక్షిత పేమెంట్ పద్ధతిని మాత్రమే ఉపయోగించాలి లి ఓ.టి.పి లు, బ్యాంకింగ్ వివరాలు ఎవరికీ పంచుకోకూడదు. ఆన్‌లైన్ షాపింగ్ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, నకిలీ ప్రకటనలు మరియు మోసపూరిత వెబ్‌సైట్ల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసిగాని, నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ ఎఎవతీఎతీఅఎవ.శ్రీజ.అఅ లో గాని ఫిర్యాదు నమోదు చేయాలి.

# సమస్యల వలయంలో గ్రామం పట్టించుకోని పాలకవర్గం

**ఎన్నో ఏండ్లుగా దారి లేని వైకుంఠ ధామం - లక్షలు ఖర్చు పెట్టీ వేసిన నీటి పైపు లైన్ గాలికి వదిలేసిన కాంట్రాక్టర్**

**బీజేపీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్**

**చిగురు మామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 27** గత ప్రభుత్వం లో ఉన్న సమస్యలు నూతన ప్రభుత్వం రాగానే తీరుతాయనుకున్న గ్రామస్తులకు నిరాశే మిగిలింది ప్రభుత్వం మారిన పాలక వర్గం మారిన సమస్య మాత్రం అలాగే ఉంది అని బీ జే.పీ మండల కార్యదర్శి గ్రామ శక్తి కేంద్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ అన్నారు, ఎన్నో ఏండ్లుగా గ్రామం లో మరణించిన వారి దహన కార్యక్రమాల కొరకు అప్పుడున్న బీఆర్ ఏస్ , ప్రభుత్వము ప్రతీ గ్రామానికి వైకుంఠ ధామాలు గ్రామ గ్రామాన నిర్మించడం జరిగింది ఐతే చిగురుమామిడి మండలం నవాబుపేట్ గ్రామంలో ఉన్న వైకుంఠ ధామనికి మాత్రం ఎన్నో ఏండ్లు గా దారి లేదు, దారిలేకుండానే కేవలం కమిషన్ ల కోసమే వైకుంఠ ధామన్ని నిర్మించారని దానికి దారి లేదని అన్నారు, అయితే గ్రామంలో ఉన్న వాగులో గ్రామస్తులు ఎవరు మరణించిన దహన సంస్కారాలు వాగులో నే నిర్వహిస్తున్నాం అని కానీ వర్షా కాలం లో వాగులో నీరు ప్రవహించినప్పుడు దహన సంస్కారాలు జరిపించడం కొరకు చాల ఇబ్బందులు పడుతున్నారు , ఈ విషయాన్ని గత కొన్ని ఏండ్లుగా పాలక వర్గం దృష్టికి తీసుకుపోయిన సమస్య మాత్రం అలాగే ఉంది కనీసం నూతన పాలక వర్గం వచ్చినాక అయిన ఈ సమస్య పరిష్కరిస్తారు అనుకుంటే ఇప్పటికీ నాలుగు సమావేశాలు అయిన కూడాఎలాంటి తీర్మానాలు చేయలేదు, గ్రామ పంచాయితీలో నిధులు ఉన్నప్పటికీ వైకుంఠ దామనికి రోడ్డు ఏర్పాటు చేయకపోవడం పట్ల గ్రామంలో సర్వత్రా విమర్శలు ఎదురు అవుతున్నాయి, ఇది ఇలా ఉంటే మంత్రి పొన్నంప్రభాకర్ గ్రామంలో



నీటి సమస్య రాకుండా ఉండటం కొరకు వాగులో ఉన్న నీటి బావి నుండి గ్రామంలోకి నీరు వచ్చేందుకు గాను పైపు లైన్ కొరకు దాదాపు 25 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగింది కానీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ఏలా ఉంది అంటే కేవలం బిల్లుల కోసం తూతూ , మంత్రంగా పని చేసి వాగు నుండి వేసిన మంచి నీటీ పైపు లైన్ పూడ్చకుంట సిమెంటు దిమ్మెలు కట్టి చేతులు దులుపుకున్నారు , వర్షాకాలం లో ఒకవేళ భారీ వర్షాలు వచ్చి వాగు నిండింది అంటే ఆ నీటి పైపులు చిన్నాభిన్నం అయ్యే ప్రమాదం ఉంది దీని వలన లక్షల రూపాయల నిధులు నీళ్ల పాళ్లు అయ్యే ప్రమాదం ఉంది గనుక అందుకే ఇకనైనా నూతన పాలకవర్గం వైకుంఠ ధామనికి రోడ్డు నిర్మించి నీటి వసతులు కలిపించి అలాగే వాగు నుండి ఊర్లో కి వస్తున్న నీటి పైపు లైన్ గుంతను పూడ్చి ఈ సమస్యలు పరిష్కరిస్తారని ఆశిస్తున్నాం అని లేని యెడల ఈ సమస్యని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తాం అని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ శక్తి కేంద్రం ఇంచార్జి, మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ , గ్రామ సీనియర్ నాయకులు గుళ్ళ వెంకటేశం పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఏడుగురికి జరిమాన

**-ఒకరికి నాలుగు రోజుల సాధన జైలు శిక్ష**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 27 :** ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో ఆర్మూర్ టౌన్ లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 8 మందిని కోర్టులో హాజరు పరచగా ఏడుగురుకి ఒక్కొక్కరికి పదివేల చొప్పున మొత్తం 70000 వేల రూపాయల జరిమానా ఒక్కరికి 1 నాలుగు రోజుల సాధారణ జైలు శిక్ష, జె ఎఫ్ సి ఎం మేజిస్ట్రేట్ సరళ రాణి విధించారు. వాహనదారులు



మద్యం సేవించి వాహనాలు నడపరాదు. వాహనదారులకు మోటార్ వెహికల్ నూతన చట్ట ప్రకారం భారీగా జరిమానాలు పెంచారు. అదేవిధంగా జైలుశిక్షలు కూడా పెంచరు. వాహనదారులు తమ యొక్క ధ్రువపత్రాలు తమ దగ్గర ఉంచుకోవాలని తెలిపారు.

# రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ధాన్యం అన్ లోడింగ్‌ను వేగవంతం చేయాలని ఆదేశం**



**నిజామాబాదు మే27 (మీడియా టుడే ప్రతినిధి):** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని సాయి రాజలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ బాయిల్డ్ రైస్ మిల్లును కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల లోడ్ల ధాన్యం వచ్చింది, వాటిని దిగుమతి చేసుకున్నారా, ఎంత పరిమాణంలో మిల్లింగ్ జరిపారు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ఎలా భద్రపరుస్తున్నారు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. మిల్లు ఆవరణలో ధాన్యం లోడ్లతో కూడిన లారీలు నిలిచి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, ఎక్కువ సంఖ్యలో హమాలీలను సమకూర్చుకుని, అన్ లోడింగ్ ను వేగవంతం చేయాలని ఆదేశించారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యాన్ని వెంటదివెంట దిగుమతి చేసుకోవాలని మిల్లు నిర్వాహకులకు సూచించారు. లేనిపక్షంలో ఆరు బయట, కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో మిల్లింగ్ చేయాలని హితవు పలికారు. ధాన్యం నిల్వలు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. అన్ లోడింగ్ లో జాప్యానికి తావులేకుండా పర్యవేక్షణ జరపాలని, రోజువారీగా తనకు నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్, ఏఎస్ఓ అరవింద్ రెడ్డి, రైస్ మిల్లుల నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

# పర్యావరణహిత రవాణా వైపు మరో అడుగు

**కూకట్‌పల్లి డిపోలో 60 ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభం**

**ప్రజలకు ఆధునిక, సురక్షిత, పర్యావరణహిత రవాణా సేవలే లక్ష్యం**

**రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ - గ్రీన్ మొబిలిటీ కేంద్రంగా కూకట్‌పల్లి డిపో రూపాంతరం**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (మే, 27):** పర్యావరణ హితమైన, ప్రయాణికులకు అనుకూలమైన ప్రజా రవాణా సేవలను అందించాలనే సంకల్పంతో జిల్లాలోని కూకట్‌పల్లి డిపో నుంచి 60 ఎలక్ట్రిక్ బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఆధ్వర్యంలో జిల్లాలోని కూకట్‌పల్లి డిపోలో 60 అత్యాధునిక ఎలక్ట్రిక్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,.. 60 ఎలక్ట్రిక్ బస్సుల చేరికతో కూకట్‌పల్లి డిపో సమగ్ర గ్రీన్ మొబిలిటీ కేంద్రంగా రూపుదిద్దుకుంటోందన్నారు. పర్యావరణ హితమైన, ప్రయాణికులకు అనుకూలమైన ప్రజా రవాణా సేవలను అందించాలనే టీజీఎస్ఆర్టీసీ సంకల్పానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారుతెలంగాణ ప్రజలకు సురక్షితమైన, సమర్థవంతమైన, ఆర్థికంగా అందుబాటులో ఉండే రవాణా సేవలను అందించాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోందన్నారు. ఎలక్ట్రిక్ బస్సుల వినియోగంతో కార్బన్ ఉద్గారాలు తగ్గడంతో పాటు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు, పరిశుభ్రమైన పట్టణ రవాణా వ్యవస్థ అందుబాటులోకి రానుందని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి నెల రెండవ మంగళవారాన్ని ప్రత్యేకంగా కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో బస్సులను లీజుకు ఇచ్చి వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడే చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడతామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రావు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కమ్మ సంఘం అధ్యక్షులు బండి రమేష్, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, హకీంపేట్ డిపో మేనేజర్ సరితదేవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు చట్టపరమైన రక్షణపై అవగాహన అవసరం

**మేడ్చల్ కలెక్టరేట్‌లో "పోష్ చట్టం" పై అవగాహన కార్యక్రమం నిర్వహణ**

**ఉద్యోగ ప్రదేశాల్లో మహిళలకు సురక్షిత, గౌరవప్రద వాతావరణం కల్పించాలి: మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (మే 27):**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న "మహిళా భద్రత రక్షణ వారోత్సవాలు" సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశపు మందిరంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "పోష్ చట్టం"పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మహిళల భద్రత ప్రతి సంస్థ ప్రధాన బాధ్యత:ఈ సందర్భంగా అనితా రామచంద్రన్ మాట్లాడుతూ,.. ఉద్యోగ ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులను నివారించడం ప్రతి సంస్థ ప్రధాన బాధ్యత అని తెలిపారు. మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన మరియు సమానత్వంతో కూడిన పని వాతావరణం కల్పించేందుకు "ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హరాస్మెంట్ ఎట్ వర్క్‌ప్లేస్ యాక్ట్--2013 (పూాం చాష్)" కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదు కమిటీ (ఐసీసీ ) ఏర్పాటు చేయడం తప్పనిసరి అని వివరించారు. మహిళలు ఎదుర్కొనే సమస్యలపై నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళల ఫిర్యాదులను గోప్యంగా పరిష్కరించే విధంగా కమిటీ పనిచేస్తుందని, చట్టం మహిళలకు పూర్తి రక్షణ కల్పిస్తుందని తెలిపారు.పరస్పర గౌరవంతో ఆరోగ్యకరమైన పని వాతావరణం: ఉద్యోగ ప్రదేశాల్లో ఉద్యోగులు పరస్పర గౌరవం, క్రమశిక్షణ, సమానత్వం పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన పని వాతావరణం ఏర్పడుతుందని ఆమె పేర్కొన్నారు. మహిళల భద్రత, హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిపిసిఆర్ కమిషన్ సభ్యులు చందన, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి శారద, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ తిరుమల దేవి, కుత్బులాపూర్ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సీడీపీఓ రేణుక, ఆల్వాల్ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సీడీపీఓ స్వాతి, జిల్లా అధికారులు, డీసీపీయూ టీమ్ సభ్యులు, సఖి టీమ్ సభ్యులు, సూపర్వైజర్లు, మహిళా ఉద్యోగులు, రిసోర్స్ పర్సన్స్ గోపీకృష్ణ, స్వాతి మహంతి, కృష్ణ మరియు ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక

**బి ఆర్ ఎస్ పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు ఉన్నం**

**నేలకొండపల్లి మే 27 మీడియా టుడే**



త్యాగం,సేవా భావానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని బీఆర్ఎస్ పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పేర్కొన్నారు. ఈ పవిత్ర పండుగ సమాజంలో సోదరభావం,ప్రేమ,శాంతి సామరస్యాలను మరింత పెంపొందించాలనితెలిపారు .ప్రతికుటుంబంలోసుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని ఆయన చెప్పారు. పేద ముస్లిం యువతుల వివాహాలకు షాదీ ముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించ డంతో పాటు, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా నాణ్యమైనవిద్యను అందించిందన్నారు. విదేశీ విద్య పథకం ద్వారా ఉన్నత చదువులకు అవకాశాలు కల్పించడంతో పాటు మసీదులు, ఖబర్‌స్థాన్‌ల అభివృద్ధికినిధులు కేటాయించిందని పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సమానత్వంతో జీవించేలా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసిందని బ్రహ్మయ్య చెప్పారు.మత సామరస్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

# సర్వసభ్య సమావేశం

**రాయికల్-మీడియా టుడే-మే 27:**



రాయికల్ మండల కేంద్రంలోని సెర్ప్ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో బాగంగా బుధవారం ప్రత్యేక ధనలక్ష్మి మండల సమైక్య సర్వసభ్య సమావేశం జరిగింది. ఇందులో గ్రామ సంఘ భవన నిర్మాణాలు, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమములు, ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ, ఉచిత బస్సు ప్రయాణం, మండల సమైక్యకు ఆర్టీసీ బస్సు కేటాయింపు, బ్యాంకు లింకేజీ రుణాలు, వడ్డీ లేని రుణాలు, స్త్రీనిధి రుణాలు, ఆదాయ అభివృద్ధి కార్యక్రమములు, ఎంటర్ ప్రైజెస్, రికవరీ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, స్నేహ సంఘాలు, వృద్ధ మహిళా సంఘాలు, విభిన్న ప్రతిభావంతుల సంఘాలు, కొత్త మహిళా సంఘాలు ఏర్పాటుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, తహశీల్దార్ నాగార్జున, ఏపియం నరహరి, సీసీలు లావణ్య, గంగారం, మండల సమైక్య అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి మండల సమైక్యకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన అధ్యక్షురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం ఎక్స్ రే మిషన్ ప్రారంభం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 27, 2026:**



జిల్లా ప్రజల సౌకర్యార్థం 2వ ఎక్స్ రే మిషన్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥ అనిత తో కలిసి ఎక్స్ రే మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్షయవ్యాధి నియంత్రణలో భాగంగా వైద్య-ఆరోగ్యశాఖ ద్వారా 23 లక్షల రూపాయల విలువ గల 2వ డిజిటల్ ఎక్స్ రే మిషన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ మిషన్ ద్వారా క్షయవ్యాధి నిర్ధారణ చేయడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల నగర పాలక సంస్థ పరిధిలోని మారుమూల ప్రాంతాలలో క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు ఈ మిషన్ ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా॥ సుధాకర్ నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, టి.బి. సమన్వయకర్త సురేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని

# మహిళలు ఆర్థికంగా వ్యాపారవేత్తలుగా ఎదగాలి

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే 27**

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని మహిళలుఆర్థికంగా వ్యాపార వేత్తలుగా ఎదగాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు.బుధవారంఐడిఓసికార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొయ్యకాలు మక్కల వ్యర్థాలు కాల్చకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళల ఆర్థిక ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, మహిళా స్వయం సహాయ సంఘాలకు రుణాలు బ్యాంకు లింకేజీలు అందిస్తున్నా మన్నారు. అలాగే మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆదాయం పెరిగి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు గోదాములు, బియ్యం మిల్లులు నిర్మాణానికి ముందుకొస్తే రుణాలు అందిస్తామని తెలిపారు. గాంధీ పురం లో 55 కోట్లతో మోడరన్ మార్కెట్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మండలాల్లో మహిళా సంఘాల భవనాలు నిర్మాణానికి 10 లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పాడిపరిశ్రమ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. ఎన్నో ఏండ్లుగా భూమి సాగు చేస్తున్నప్పటికి భూ హక్కు పత్రాలు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సాగు అర్హులైన రైతుల కళ్ళలో వెలుగులు నింపేందుకు రైతులకు భూ హక్కు పట్టాలు అందిస్తామని తెలిపారు. ఎన్నికలపుడే రాజకీయాలని తదుపరి అభివృద్ధే తన ఏ జెండా అని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద రెండు కోట్ల రూపాయలనిధులు చెల్లించాల్సిందని తక్షణమే చెల్లింపు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరి, మక్కల వ్యర్థాలు పొలాల్లో కాల్చడం వల్ల భూసారం తగ్గిపోయి, భూమి నిస్సారం అవుతుందని తెలిపారు.ఇటీవల వ్యర్థాలు కాల్చుతుండగా ప్రమాద వశాత్తు భార్యాభర్తలు మరణించారని అలాంటి సంఘటన చాలా బాధాకరమని తెలిపారు. రైతులు పంట మార్పిడికి మొగ్గు చూపాలని సూచించారు. రైతుకు మేలు చేయాలని ప్రభుత్వం పర్యవేక్షణ చేస్తుందని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు ఇండ్లపై నుండి వెళ్తున్న విద్యుత్ లైన్లు తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో మక్కలు కొనుగోలు 95 శాతం పూర్తి కావడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ను, ఇతర యంత్రంగాన్ని ఎమ్మెల్యే అభినందించారు. రైతులను ఆదుకోవాలని వర్షాలు వస్తే ఇబ్బందులు వస్తాయని కాబట్టి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. ఎవరి బాధ్యతలు వాళ్ళు నిర్వహిస్తే అన్ని సమస్యలు తొలగిపోతాయని ఆయన సూచించారు. సమయం వృధా చేయకుండా యంత్రాంగం ప్రజాప్రతినిధులు అందరం కలిసికట్టుగా పని చేయాలని ఆయన తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 99 రోజుల ప్రగతి ప్రణాళిక ప్రజా పాలన కార్యక్రమాలు జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్నారనిఅభినందించారు.ప్రభుత్వం నిర్దేశించిన అన్ని థీమ్స్ ను బాగా అమలు చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొంటున్నారని ఇదే స్ఫూర్తితో జూన్ 12వ తేదీ వరకు జరుగునున్న అన్ని కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. జూన్ 2వ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి,డిఆర్ఓ వసంతకుమారి,సిపిఓ జవహర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య గౌడ్ అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, కౌన్సిలర్లు,సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ పీఠంపై కాంగ్రెస్ గురి

**బూత్ స్థాయి నుంచే బలోపేతంపై ప్రత్యేక దృష్టి**

**అంతాయిపల్లిలో ఘనంగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం**

**ఐక్యమత్యంతో ముందుకు సాగితే కార్పొరేషన్ విజయం ఖాయం: మందాడి అనిల్ కుమార్**

**. నూతన కమిటీలతో పార్టీకి మరింత బలం.. కార్యకర్తలే వెన్నెముక: తోటకూర వజ్రేష్ యాదవ్**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే (మే 27):**

రానున్న మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా అంతాయిపల్లిలోని ఎస్ఎన్ఆర్ గ్రాండ్ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు, పార్టీ ఇన్‌చార్జ్ మందాడి అనిల్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోందని నాయకులు పేర్కొన్నారు. పార్టీని బూత్ స్థాయి నుంచే మరింత బలోపేతం చేయాలని, ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.ఐక్యతతో పనిచేస్తే గెలుపు ఖాయం: మందాడి అనిల్ కుమార్ ఈ సందర్భంగా మందాడి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, రానున్న మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోందని తెలిపారు. బూత్ స్థాయి నుంచే పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఐక్యతతో పనిచేస్తే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని, పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.నూతన కమిటీలతో పార్టీకి కొత్త ఉత్సాహం: తోటకూర వజ్రేష్ యాదవ్ ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, పార్టీని గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. త్వరలో ఏర్పాటు కానున్న నూతన కమిటీలు పార్టీకి కొత్త ఉత్సాహాన్ని తీసుకువస్తాయని అన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, అందరూ సమన్వయంతో పనిచేస్తూ ప్రజల్లోకి వెళ్లి పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అలాగే నియోజకవర్గ పరిధిలో బీఎల్ఏల నియామకం, ఎస్ఐఆర్ కార్యక్రమంపై అవగాహన కల్పించడం, త్వరలో ఏర్పాటు చేయనున్న నూతన పార్టీ కమిటీల నియామకంపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు సమీర్, మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబుద్దిన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మైపాల్ రెడ్డి, ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, ఏ-బీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మేయర్లు, మాజీ డిప్యూటీ మేయర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నక్కవాగు తీరంలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

**రాజకీయ నాయకుల అండదండలతో మూడు పువ్వులు ఆరు కాయలుగా అక్రమ వ్యాపారం**

**వాల్టా చట్టానికి తూట్లు.. కోట్ల రూపాయలు కొల్లగొడుతున్న కేటుగాళ్లు**







**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో, మే 27..**

హత్నూర మండల పరిధిలోని గుండ్లమాచునూర్ గ్రామ శివారులో నక్కవాగు సమీపంలో జరుగుతున్న అక్రమ ఇసుక, మట్టి తవ్వకాలు రోజురోజుకు పెరుగుతూ స్థానికంగా తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయి.ఇస్మాయిల్ ఖాన్ పేట్, గుండ్ల మచునూర్ పరిధిలో కొందరు వ్యక్తులు రాజకీయ నాయకుల అండదండలతో యథేచ్ఛగా తవ్వకాలు నిర్వహిస్తూ కోట్ల రూపాయల అక్రమ వ్యాపారానికి తెరలేపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా భారీ ఎక్స్‌కవేటర్లు, టిప్పర్ల సహాయంతో నక్కవాగు పరిసర ప్రాంతాల్లో మట్టి, ఇసుకను తవ్వి ఇస్మాయిల్ ఖాన్ పేట్ శివారు ప్రాంతంలో తరలిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. వాల్టా చట్టాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తూ జరుగుతున్న ఈ తవ్వకాలపై అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తు న్నారని ప్రజలు మండిపడుతున్నారు.కొంతమంది రాజకీయ నాయకుల ప్రోత్సాహంతోనే ఈ ఇసుక మాఫియా మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం సాగిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. భారీ తవ్వకాలతో నక్కవాగు పరిసరాల్లో లోతైన గుంతలు ఏర్పడి భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో వాగు ప్రవాహం మారిపోయి సమీప పంట భూములు దెబ్బతినే పరిస్థితి నెలకొంటుందని చెబుతున్నారు.ఈ వ్యవహారంపై పలుమార్లు రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. వెంటనే అక్రమ తవ్వకాలను నిలిపివేసి ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే గ్రామస్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103